ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 16.07.2025 | సంపుటి : 11 సంచిక : 358 | పేజీలు : 12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370






తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




## గవర్నర్ చెంతకు బీసీ ఆర్డినెన్స్

**ఆమోదం కోసం పంపిన తెలంగాణ రాష్ట్ర సర్కారు**

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా సర్కారు నిర్ణయంతో రాజ్‌భవన్‌కు చేరింది. పంచాయతీ రాజ్ చట్టం–2018లో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 285 క్లాజ్–ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే 285 క్లాజ్–ఎ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి

మిగతా 2లో..

# బనకచర్ల ముచ్చటొద్దు



## కృష్ణా జలాల పెండింగ్ ప్రాజెక్టులపైనే మాట్లాడుకుందాం




- గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితం
- ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుంది
- కేంద్రానికి లేఖ రాసిన తెలంగాణ సర్కారు
- పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని,తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండా అంశాలుగా పంపిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్(జనంసాక్షి): గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే రేపటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కానున్నారు. ఈ మేరకు జలశక్తి శాఖ ఇరు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తిభవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు రాష్ట్రాల తరపున మాట్లాడాల్సిన

మిగతా 2లో..

## బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి

- తెలంగాణకు అన్యాయం జరగదు
- కేంద్రానికి రెండు రాష్ట్రాలూ సమానమే..
- కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్(జనంసాక్షి): తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. ఆంధ్రా,తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ


మిగతా 2లో..

## భూమికి తిరిగొచ్చిన శుభాంశు

**యాక్సియం-4 మిషన్ విజయవంతం**

**ఈ యాత్ర కోట్లాది మందికి స్ఫూర్తి: ప్రధాని మోదీ**

**వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించిన స్పేస్‌ఎక్స్ అధికారులు**



సముద్రజలాల్లో దిగిన అనంతరం మాడ్యుల్ నుంచి బయటకు వస్తున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా

వాషింగ్టన్(జనంసాక్షి): అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా నింగి నుంచి సగర్వంగా నేలకు తిరిగొచ్చాడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు.. మరో ముగ్గురు సహచర వ్యోమగాములతో కలిసి సురక్షితంగా భూపైకి చేరుకున్నారు యాక్సియం–4 మిషన్ లో భాగంగా... అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు భూమిపైకి చేరుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 2.50 నిమిషాలకు కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాల్లో ల్యాండింగ్ అయ్యారు. డ్రాగన్ స్పేస్ క్యాప్స్‌లో

మిగతా 2లో..

## గగన్‌యాన్ మిషన్‌కు శుభాంశు యాత్ర ఎంతో కీలకం: ఇస్రో

2లో

# పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహకాలు

**బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ : సీఎం రేవంత్**

**కోవిడ్ సంక్షోభంలో ప్రపంచానికి వ్యాక్సిన్లు అందజేశాం • 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి**

**జీనోమ్‌వ్యాలీలో ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ మూనిట్‌కు ఏర్పాటుకు సీఎం శంకుస్థాపన**



జీనోమ్‌వ్యాలీలో ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ మూనిట్‌కు శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.చిత్రంలో మంత్రులు వివేక్, శ్రీధర్‌బాబు తదితరులు

హైదరాబాద్(జనంసాక్షి): ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్, బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తల దని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు.

మిగతా 2లో..



## సీపీఐ నేత కాల్చివేత

**హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో ఘటన..**

**శాలివాహననగర్‌లోని పార్క్‌వద్ద మార్నింగ్ వాక్ చేస్తున్న చందునాయక్‌పై కాల్పులు**

**అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయిన నేత**

**పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



మృతుడు చందునాయక్

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందునాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు– చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను

మిగతా 2లో..




## ఫ్యూచర్‌సిటీ.. ఓ గేమ్‌ఛేంజర్

**మూసీ పునరుజ్జీవం, ఆర్‌ఆర్‌ఆర్ పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకందదు**

**ఇది ప్రజల ప్రభుత్వం .. పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం ,మంత్రులను సంప్రదించొచ్చు**

**పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది**

**సంపద సృష్టించడం ఒక సాధన మాత్రమే : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్(జనంసాక్షి): ఫోర్త్ సిటీగా పిలుచుకుంటున్న ఫ్యూచర్ సిటీ ఈ రాష్ట్రానికి ఒక గేమ్ చేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాదులోని ఎఫ్‌టీసీసీఐ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం ప్రసంగించారు. మూసి పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పనులు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఎవరి ఊహకు అందదని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కు ఔటర్ రింగ్ రోడ్డు కు మధ్య ఐటీ, ఫార్మా, హౌసింగ్ వంటి అనేక క్లస్టర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రచిస్తున్నామని, వాటిని అభ్యుదయ పారిశ్రామికవేత్తలకు కేటాయించి ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిపారు. మాది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తల కోసం మా ద్వారాలు తెరిచే ఉంటాయి అన్నారు.

మిగతా 12లో..

## మాజీ ఈఎన్‌సీ మురళీధర్‌రావు అరెస్టు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ నీటిపారుదలశాఖ మాజీ ఈఎన్‌సీ (ఇంజినీర్–ఇన్–చీఫ్) మురళీధర్‌రావును ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు

మిగతా 2లో..



**నేను ఆపకుంటే..**

## భారత్,పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది



**నా మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య ఘర్షణను నివారించాను.. • ట్రంప్ మళ్లీ పాతపాట**

వాషింగ్టన్ (జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు భారత్– పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం వహించానని వాదించారు. తన చొరవతో రెండు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు సాగిన ఘర్షణను ఆపానని పేర్కొన్నారు. 'యుద్ధాలను పరిష్కరించడంలో మేము విజయవంతం అయ్యాం. ఈ జాబితాలో భారత్– పాకిస్తాన్ ఉన్నాయి. ఇవి నాడు మరో వారంలోనే అణు యుద్ధనికి దిగేవి, అది చాలా ఘోరంగా జరిగివుండేది. దానిని మేము ఆపాం' అని ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్యాన్ని పరంతిగా ఉపయోగించుకుని, తన వ్యూహాన్ని అమలు చేశానని.. సంఘర్షణను పరిష్కరించే వరకు మీతో వాణిజ్యం గురించి మాట్లాడబోమని చెప్పడంతో భారత్– పాక్ మధ్య యుద్ధం ముగిసిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇదేవిధంగా ట్రంప్ గత జూన్‌లో విలేకరులతో మాట్లాడుతూ భారత్– పాకిస్తాన్ మధ్య తలెత్తబోయే అణు యుద్ధాన్ని పరిష్కరించానని పేర్కొన్నారు. తాను పాకిస్తాన్, భారత్‌లతో మాట్లాడానని, అక్కడి నేతలు అణ్వాయుధాలతో దాడి చేసుకోగలిగే సమర్థత కలిగినవారని ట్రంప్ పేర్కొన్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు చేసిన వాదనలను భారతదేశం ఇంతకుముందే తోసిపుచ్చింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైనప్పటి నుండి కాల్పుల విరమణ, సైనిక చర్యపై అవగాహన కుదిరే వరకు భారత్– అమెరికా నేతల మధ్య సంభాషణలు జరిగాయని, దేనిలోనూ ఇటువంటి

మిగతా 2లో..

## భట్టికి భాజపా చీఫ్ లీగల్ నోటీసులు

**రోహిత్ వేముల ఆత్మహత్య అంశంపై ఆయన వ్యాఖ్యలు సరికాదు**

**మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్**

వార్త 2లో

## నిమిష ప్రియకు భారీ ఊరట

**మరణశిక్ష తాత్కాలిక వాయిదా**

**భారత్‌కు చెందిన మత పెద్దల చర్చల నేపథ్యంతో యెమెన్ ప్రభుత్వం నిర్ణయం**




## ఇక భారత రోడ్లపై టెస్లా పరుగులు



**ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం**

ముంబై(జనంసాక్షి): టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను

మిగతా 2లో..

## జిన్‌పింగ్‌తో జైశంకర్ భేటీ

**పలు కీలక అంశాలపై చర్చ**

బీజింగ్(జనంసాక్షి): భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బీజింగ్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకుని, భారత్–చైనాల మధ్య సంబంధాలపై చర్చించారు. 2020లో భారత్– చైనా

మిగతా 9 లో..



జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
16.07.2025

## గవర్నర్ చెంతకు బీసీ ఆర్డినెన్స్

మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ చట్టాన్ని సవరించాలని నిర్ణయించారు.పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు (సెప్టెంబర్ 30) సమీపిస్తున్నందున ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ అమలు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, ముఖ్యమంత్రి ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ఆర్డినెన్స్ ముసాయిదాగా పంపించింది.ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందితే చట్ట సవరణ వెంటనే అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా బీసీ డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి, స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన సంగతి తెలిసిందే.

## సీపీఐ నేత కాల్చివేత

అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు.

# బనకచర్ల ముచ్చటొద్దు




ఇతర ఎజెండా పాయింట్లు ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలిసింది. ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించుకొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి–బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది.

## బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిగిలేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేందప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.



## పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహకాలు

తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ– పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

## ఇక భారత రోడ్లపై టెస్లా పరుగులు

మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను –టె–స్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి–పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్‌ఈడీ లైట్లు–, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, –టె–స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500–600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0–96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు–ంది.

## భారత్ పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది

మధ్యవర్తిత్వ ప్రస్తావన లేదని భారత్ స్పష్టం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ మే 7న పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది.

## మాజీ ఈఎన్‌సీ మురళీధర్‌రావు అరెస్టు

చేశారు. మురళీధర్‌రావు ఆస్తులకు సంబంధించి మంగళవారం 11 చోట్ల ఏసీబీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## భట్టికి భాజపా చీఫ్ లీగల్ నోటీసులు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు లీగల్ నోటీసులు పంపారు. రోహిత్ వేముల ఆత్మహత్య అంశంపై భట్టి చేసిన వ్యాఖ్యల విషయంలో తన న్యాయవాది విజయకాంత్‌తో నోటీసులు పంపించారు.మూడు రోజుల్లో భట్టి బేషరతుగా క్షమాపణ చెప్పాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. లేదంటే రూ.25 కోట్ల పరువునష్టం దావా వేస్తామని.. క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని నోటీసుల్లో పేర్కొన్నారు.

# భూమికి తిరిగొచ్చిన శుభాంశు

భూమి మీదకు చేరుకున్నారు. వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నా రు.ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆ సందర్భంగా పరస్పర కౌగిలింతలు, కరచాలనాలు ముగిసిన అనంతరం వాతావరణం ఉద్వేగపూరితంగా మారింది. 18 రోజుల పాటు కలిసి గడిపిన క్షణాలను అందరూ ఆనందంగా నెమరేసుకున్నారు. ముఖ్యంగా శుభాంశు రుచి చూపిన క్యారెట్, పెసరపప్పు హల్వాను ఎన్నటికీ మర్చిపోలేమని సహచరులు చెప్పుకొచ్చారు.శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర జూన్ 25, 2025న ప్రారంభమైంది. అమెరికాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్–9 రాకెట్ ద్వారా శుక్లా బృందం అంతరిక్షంలోకి వెళ్లింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. అక్కడ పైలట్ శుక్లా నేతృత్వంలోని గ్రూప్ మొత్తం 60 రకాల శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించింది. ఇందులో శుక్లా ఒక్కరే స్వయంగా 7 ప్రయోగాలు నిర్వహించారు.యాక్సియం–4 మిషన్ విజయవంతం యాక్సియం–4 మిషన్ ప్రయోగం విజయవంతమైంది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం సురక్షితంగా భూమికి చేరుకుంది. రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన ఈ బృందం.. మంగళవారం మధ్యాహ్నం 3.01కి కాలిఫోర్నియా సముద్ర తీరంలో దిగింది. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం–4 కమాండర్ పెగ్గీ విట్సన్ పేర్కొన్నారు.

**కోట్లాది మందికి స్ఫూర్తి: మోదీ**

శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం–4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ–విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.

**నవభారత శకమిది శుభాంశు భావోద్వేగం**

భూమికి తిరుగు ప్రయాణమయ్యే ముందు శుభాంశు ఐఎస్ఎస్‌లో వీడ్కోలు ప్రసంగం చేశారు. 41 ఏళ్ల ముందు రాకేశ్ శర్మ రూపంలో తొలి భారతీయుడు అంతరిక్షంలో కాలు పెట్టిన క్షణాలను, అక్కడినుంచి భారత్ కనిపించిన తీరును వర్ణించిన వైనాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. "మా తిరుగు ప్రయాణం సందర్భంగా ఈ రోజు ఆకాశం నుంచి భారత్ ఎలా కనిపిస్తుందో చూడాలని మా బృందమంతా ఉత్సాహపడుతోంది. నేటి భారత్ ఘనమైన ఆకాంక్షల భారత్. నిర్భయ భారత్. సగర్వంగా తలెత్తుకుని సాగుతున్న భారత్. అందుకే నేడు కూడా నా దేశం మిగతా ప్రపంచమంతటి కంటే మిన్నగా (సారే జహా



సే అచ్ఛా) కనిపిస్తోందని చెప్పగలను" అంటూ నాడు రాకేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలను శుభాంశు పునరుద్ఘాటించారు.

**గగన్‌యాన్ మిషన్‌కు శుభాంశు యాత్ర ఎంతో కీలకం: ఇస్రో**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**యాక్సియం–4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లొచ్చారు.దీనిపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ స్పందించింది. "ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో శుక్లా సొంతం చేసుకున్న అనుభవం గగన్‌యాన్ మిషన్‌కు ఎంతో కీలకం కానుంది" అని ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ ఎం దేశాయ్ అభిప్రాయపడ్డారు.కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. "ఈ యాత్ర విజయంతో రోదసిరంగంలో భారత్ శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకుంది. ఇది యావత్ ప్రపంచానికి గర్వకారణం. ఈ క్షణం భారత్‌కు మాత్రం అత్యంత ప్రత్యేకమైనది" అని హర్షం వ్యక్తంచేశారు. రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించింది

## సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు పరిధిదాటుతున్నారు

**సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులపై సుప్రీం ఆగ్రహం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని మండిపడింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కార్టూనిస్టు హేమంత్ మాలవీయ వేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరిస్తూ.. కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు అరెస్టు నుంచి సుప్రీం కోర్టు రక్షణ కల్పించింది. అయితే ఇదే విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను షేర్ చేస్తే..చట్టంప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది.ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై న్యాయవాది, ఆర్ఎస్ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్‌లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ.. హేమంత్ మాలవీయ మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానం దానిని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.

## నిమిష ప్రియకు భారీ ఊరట

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియాకు భారీ ఊరట లభించింది. ఆమె మరణ శిక్షను వాయిదా వేస్తున్నట్లు యెమెన్ ప్రభుత్వం ప్రకటించింది.భారత కాలమానం ప్రకారం.. యెమెన్ సనా జైలులో బుధవారం మధ్యాహ్నం నిమిషకు శిక్ష అమలు కావాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో బాధిత కుటుంబంతో భారత్‌కు చెందిన మత పెద్దల చర్చల నేపథ్యంతో శిక్ష వాయిదా పడినట్లు సమాచారం. నిమిష శిక్ష వాయిదా పడ్డ విషయాన్ని యెమెన్‌లో "సేవ్ నిమిషా ప్రియా ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్" సభ్యుడు శ్యామూల్ జోరెమ్ భాస్కరన్ ధృవీకరించారు. అయితే.. బాధిత కుటుంబం బ్లడ్‌మనీ(పరిహారం సొమ్ము)కుగానీ, శిక్షరద్దుకుగానీ అంగకరించలేదని ఆయన తెలిపారు. చర్చల్లో ఇంకా పురోగతి రావాల్సి ఉందని అంటున్నారాయన.కేరళకు చెందిన ఇండియా గ్రాండ్ ముఫ్తీ కాంతాపురం ఏపీ అబుబాకర్ ముస్లియార్, షేక్ హబీబ్ ఉమ్మర్ వంటి మత గురువులు తమ ప్రతినిధులతో క్షమాభిక్ష కోసం రాయబారం జరుపుతున్నారు. తలాల్ అబ్దో మహ్దీ కుటుంబంతో మతపెద్దలు ఉత్తర యెమెన్‌లో అత్యవసర భేటీ అయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శిక్ష వాయిదా పడడం గమనార్హం.మరోవైపు.. నిమిషా ప్రియ విషయంలో భారత విదేశాంగశాఖ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎంఈఏ అక్కడి జైలు అధికారులతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. హౌతీ నియంత్రణలోని యెమెన్‌తో భారతకు అంతగా దౌత్యపరమైన సత్సంబంధాలు లేవు. ఈ తరుణంలో తాము చేయగలిగినదంతా చేశామని, ఇంతకు మించి చేయలేమని కేంద్రం సోమవారం సుప్రీం కోర్టుకు స్పష్టం చేసింది. అయితే.. నిమిష కేసును బాధాకరంగా పేర్కొన్న సర్వోన్నత న్యాయస్థానం.. అనధికారిక మార్గాలను పరిశీలించాలని కేంద్రానికి సూచించింది.2008లో కుటుంబ ఆర్థిక అవసరాల కోసం యెమెన్ వెళ్లిందామె. 2011లో భారత్‌కు వచ్చి వివాహం చేసుకుంది. ఈ జంటకు ఓ పాప పుట్టింది. ఆ తర్వాత ఆమె మళ్లీ యెమెన? వెళ్లింది. అక్కడి చట్టాల ప్రకారం.. తలాబ్ అబ్దో మహ్దీ అనే వ్యక్తితో కలిసి క్లినిక్ తెరిచింది. అయితే తలాబ్ తనను వేధించాడంటూ ఆమె 2016లో పోలీసులను ఆశ్రయించింది. అయినా ప్రయోజనం లేకపోవడంతో తలాబ్ వద్ద చిక్కుకున్న తన పాస్‌పోర్టును దొంగలించేందుకు అతనికి మత్తుమందిచ్చింది. ఓవర్‌డోస్? కావడంతో అతను మరణించాడు. శవాన్ని ఓ వాటర్ ట్యాంకర్‌లో పడేసి పారిపోయే క్రమంలో పోలీసులకు చిక్కింది. అయితే తన వ్యాపార భాగస్వామి తలాల్ అబ్దో మహ్దీని హత్య చేసిన నేరంలో నిమిషా ప్రియాకు మరణశిక్ష పడింది. 2020లో ట్రయల్ కోర్టు, 2023లో సుప్రీం జుడీషియల్ కౌన్సిల్ శిక్షను ఖరారు చేశాయి. ఆమె శిక్షను రద్దు చేయించేందుకు కుటుంబం చేస్తున్న ప్రయత్నాలన్నీ విఫలమవుతూ వచ్చాయి. కేరళ ప్రభుత్వం సైతం కేంద్రానికి ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరుతూ వచ్చినా.. కేంద్రం యెమెన్ న్యాయవిభాగానికి విజ్ఞప్తులు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇంకోవైపు క్షమాభిక్షపైగానీ, బ్లడ్‌మనీపైగానీ చర్చించేందుకు సైతం తలాల్ కుటుంబం ఇంతకాలం ముందుకు రాలేదు. అయితే తాజా భేటీలో ఆయన సోదరుడు, ఇతర కుటుంబ సభ్యులు మొదటిసారి పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ పురోగతితో నిమిష శిక్ష రద్దయ్యే అవకాశాలపై ఆశలు చిగురిస్తున్నాయి.


**తెలంగాణ ప్రభుత్వము**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)**
**నాగర్‌కర్నూల్ జిల్లా**

**నెం.జి2/935/2025** **తేది: 03-07-2025**
**గెజిట్ నెం.112/2025**

**భూసేకరణ, పునరావాస, పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము**

**ఫారం - 6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా **బిజినపల్లి** మండలంలోని **మమ్మాయిపల్లి** గ్రామము వద్ద **ప్యాకేజి నెం. 29 మార్కేండేయ లిఫ్ట్ యొక్క సాయినిపల్లి కెనాల్ సబ్ మైనర్ 2 ఆర్** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.1.16** గుంటలు/ సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **మార్కేండేయ లిఫ్ట్ యొక్క సాయినిపల్లి కెనాల్ సబ్ మైనర్ 2 ఆర్** నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని **ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ)** యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ॥లు 1.16 భూమి మార్కేండేయ లిఫ్ట్ యొక్క సాయినిపల్లి కెనాల్ సబ్ మైనర్ 2 ఆర్** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడ మైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము:మమ్మాయిపల్లి మండలం:బిజినపల్లి జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 163 | పట్టా | మెట్ట | 0.06 | వల్లపు చెన్నయ్య తండ్రి చిన్న గట్టయ్య (0.04) వల్లపు మార్కొండయ్య తండ్రి పెద్ద గట్టయ్య వల్లపు బాబు తండ్రి రాజయ్య (0.02) వల్లపు రేణుక భర్త శ్రీను (0.003/4) వి. వెంకటేష్ తండ్రి రాములు వి.సుభాష్ చంద్ర గౌతం తండ్రి నర్సింహులు వి.భారతమ్మ భర్త చెన్నయ్య రాంచంద్రం తండ్రి చిన్నయ్య వి.యాదయ్య తండ్రి శ్రీను నర్సింహ్మ తండ్రి కొండయ్య వి.శివ తండ్రి రాములు వి.శేఖర్ తండ్రి నర్సింహ్మ వి.ఎల్లమ్మ భర్త లక్ష్మయ్య వి. నరసింహ్మ తండ్రి చిన్న గట్టయ్య వి.జయ భర్త నరసింహ్మ వి.నర్సింహ్మ తండ్రి లక్ష్మయ్య వి. లక్ష్మమ్మ భర్త కొములయ్య రాజన్న తండ్రి వెంకటయ్య వి.శిరీశ భర్త శేఖర్ వి.శ్రీను తండ్రి నర్సింహ్మ వి.మధు తండ్రి చింతలయ్య సి.అంజమ్మ భర్త ఐక్కయ్య వి.సూర్యబాబు తండ్రి రాజన్న వి.విష్ణు తండ్రి కొండయ్య వి.కృష్ణయ్య తండ్రి కమ్మగిరి వి.శ్రీశైలం తండ్రి రాములు పి.యాదమ్మ భర్త కృష్ణారెడ్డి | 163/3 | 159/3 | 164 | 163/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 159 | లావుణి పట్టా | మెట్ట | 0.03 | వల్లపు యాదయ్య తండ్రి (0.03) పసుల బుచ్చన్న తండ్రి బుచ్చమ్మ భర్త బాలయ్య జి.నాగయ్య తండ్రి బాలయ్య బి.శరవంద తండ్రి రాములు బి.బుచ్చన్న తండ్రి సాయన్న టి.లోకనాథం తండ్రి పగులు చంద్రమ్మ భర్త బాలయ్య పి.యాదమ్మ భర్త కృష్ణారెడ్డి కె.నాగయ్య తండ్రి సాయన్న బి.కొండయ్య తండ్రి రాములు టి.లక్ష్మయ్య తండ్రి బాలయ్య జె.వెంకటయ్య తండ్రి రాములు జె.రాములు తండ్రి బాలయ్య హరిజన్ సాయన్న తండ్రి కె. నాగయ్య నాగేష్ తండ్రి బాలయ్య ఉ.కొండయ్య తండ్రి పెంటయ్య జె.చెన్నయ్య తండ్రి బాలయ్య ఉ.వెంకటయ్య తండ్రి పెంటయ్య | 231 | [illegible] | 227/1 | 228 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 162 | పట్టా | మెట్ట | 0.01 | వల్లపు మార్కొండయ్య తండ్రి పెద్ద గట్టయ్య (0.01) రాజన్న తండ్రి వెంకటయ్య వి.మానస భర్త యాదయ్య వి.శేఖర్ తండ్రి నర్సింహ్మ వి.నారాయణ తండ్రి పెద్ద గట్టు వి.రాములు తండ్రి వెంకటయ్య వి.శ్రీను తండ్రి నర్సింహ్మ వి.యాదయ్య తండ్రి రాములు వి.మునేందర్ తండ్రి జగన్నాథం పి.యాదమ్మ భర్త కృష్ణారెడ్డి వి.రాజు తండ్రి జగన్నాథం వి.రామకృష్ణ తండ్రి ఈశ్వరయ్య వి.చెన్నయ్య తండ్రి చిన్న గట్టయ్య వి.రేణుక భర్త శ్రీను వి.పద్మ భర్త చిన్న నారాయణ వి.లక్ష్మమ్మ భర్త కొములయ్య వి.యాదగిరి తండ్రి చిన్న నారాయణ వి.శేఖర్ తండ్రి నర్సింహ్మ వి.శేఖర్ తండ్రి కొములయ్య ఎస్.అంజలి భర్త యాదగిరి యం.మధు తండ్రి చింతలయ్య వి.కొండస్వామి తండ్రి కొమ్ములయ్య వి.మల్లయ్య తండ్రి కొమ్ములయ్య వి.నర్సింహ్మ తండ్రి లక్ష్మయ్య | 159/3 | 97 | 167/1 | 159/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 165 | పట్టా | మెట్ట | 0.22 | దిడ్డి కుర్మయ్య తండ్రి ఎల్లప్ప (0.031/4) చవుట వెంకటస్వామి మరియు ఇతరులు (0.183/4) బి.అంజయ్య తండ్రి సాయన్న సి.కుర్మయ్య తండ్రి గంగన్న జి.మహేశ్వరి భర్త స్వామి బి.వెంకటేష్ తండ్రి చెన్నయ్య ఎస్.వెంకటస్వామి తండ్రి రాములు బి.లక్ష్మయ్య తండ్రి సాయన్న వి.తిరుపతయ్య తండ్రి రాములు సి.కొండయ్య తండ్రి చిన్న నాగయ్య ఎస్.రమేష్ తండ్రి వెంకటయ్య వి.రమేష్ తండ్రి రాములు వి.మానస భర్త యాదయ్య సి.సుధాకర్ తండ్రి వెంకటయ్య వి.శ్రీశైలం తండ్రి రాములు వి.మార్కొండయ్య తండ్రి పెద్దగట్టు రాములు తండ్రి కర్రెన్న వి.నారాయణ తండ్రి పెద్ద గట్టు మైబూస్ తండ్రి కర్రెన్న శిరీశ భర్త శేఖర్ | 164 | 165/1 | 166 | 162/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 167 | పట్టా | మెట్ట | 0.07 | పత్తిరెడ్డి వెంకట్రాంరెడ్డి తండ్రి పత్తిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి (0.07) పి.విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి పి.వెంకట్రాంరెడ్డి తండ్రి నారాయణరెడ్డి పి.గౌతంరెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి | 165/3 | 168/1 | 167/3 | 167/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 168 | పట్టా | మెట్ట | 0.09 | చవుట వెంకటరాంస్వామి తండ్రి రాములు (0.09) యం.బాలకృష్ణ తండ్రి భద్రయ్య కె.విజయశ్రీ భర్త విష్ణువర్ధన్‌రెడ్డి జి.చిన్న పర్వతాలు తండ్రి రాములు కె.రాములు తండ్రి కొమ్ములయ్య వి.నాగరాజు తండ్రి రాములు కె.రాములు తండ్రి కొమ్ములయ్య వి.సూర్యబాబు తండ్రి రాజన్న రేణుక భర్త వెంకటయ్య బి.సరోజ భర్త రాములు నక్క మైబూస్ తండ్రి చిన్న లక్ష్మయ్య వి.కృష్ణయ్య తండ్రి కొండయ్య జె.కృష్ణయ్య తండ్రి కర్రెన్న వి.సూర్యబాబు తండ్రి రాములు | 167/1 | 96/1 | 168/3 | 97 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 96 | పట్టా | మెట్ట | 0.06 | నక్క సాయన్న తండ్రి లక్ష్మయ్య (0.06) జి.శ్రీధర్ తండ్రి చంద్రయ్య నక్క రాములు తండ్రి చిన్న లక్ష్మయ్య జి.గోపాల్ తండ్రి బుచ్చన్న జి.నక్క సాయమ్మ భర్త లక్ష్మయ్య వి.పరమేశ్వర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి జి.చిన్న పర్వతాలు తండ్రి రాములు జి.భగవంత్ తండ్రి రాములు | 168/1 | 95 | 96/3 | 99 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 93 | పట్టా | మెట్ట | 0.02 | బాదుల అమరేందర్ తండ్రి నాగయ్య (0.02) కె.లక్ష్మీనారాయణ తండ్రి కర్రెన్న కె.రాజేష్ తండ్రి ఆంజనేయులు కె.చంద్రమ్మ భర్త ఆంజనేయులు కె.రాములు తండ్రి ఆంజనేయులు జి.లావణ్య భర్త జయపాల్ బి.నారమ్మ భర్త నాగయ్య బి.తిరుపతయ్య తండ్రి నాగయ్య బి.మహేష్ తండ్రి చిన్నయ్య బి.రాములు తండ్రి చిన్నయ్య | 96/3 | 94 | 92 | 96 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | | 1.16 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ. యస్.పి., నాగర్‌కర్నూల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినముల లోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్** గారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఒ.ఎం.ఎస్.నెం.51, తేది: 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము–II మరియు అధ్యాయము–III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్–I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.363/LA/PP/Advt/Pub/2025-26

# సయ్యద్ నశీర్ అహమ్మద్‌కు డాక్టర్ దాశరథి రంగాచార్య జీవన సాఫల్య పురస్కారం




**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ నశీర్ అహమ్మద్ కు హిందూపురం చెందిన అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిపూ సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ "డాక్టర్ దాశరథి రంగాచార్య జీవన సాఫల్య పురస్కారం" ప్రకటించింది. సోమవారం ఫ్రంట్ ప్రధాన కార్యనిర్వాహకులు, రచయిత కల్లూరి ఉమర్ ఫరూఖ్ ఖాన్ నుండి నశీర్ అహమ్మద్ ఈమేరకు వర్తమానం అందుకున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం జనసముదాయాలు నిర్వహించిన సాహసోపేత త్యాగమయ పాత్రను వివరిస్తూ, గత మూడు దశాబ్దాలుగా రచనావ్యాసంగం సాగిస్తున్న నశీర్ అహమ్మద్ తెలుగులో 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి, వెలువరించారు. ఆయన వెలువరించిన పలు గ్రంథాలు ఆంగ్లం, ఉర్దూ, హిందీ, తమిళం, కన్నడం, గుజరాతి భాషలలో కూడా అనువదించబడి వెలువడ్డాయి. చరిత్ర గ్రంథ రచన వరకు మాత్రమే నశీర్ అహమ్మద్ సరిపెట్టుకోకుండా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగమయ, సాహసోపేత పాత్రను ప్రజలకు, ముఖ్యంగా యువత, విద్యార్థులకు తెలియపర్చుతూ పలు వినూత్న ప్రచార కార్యక్రమాలను ఆయన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. చరిత్ర గ్రంథాల రచన, ప్రచురణను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృష్టితో నిర్వహిస్తున్న నశీర్ అహమ్మద్ తన కుటుంబం, వదాన్యులైన తన మిత్రుల ఆర్థిక సహకారంతో తాను ప్రచురించిన గ్రంథాలను ఎంపిక చేసిన వందలాది గ్రంథాలయాలకు, చరిత్రకారులకు, జర్నలిస్టులకు తన వదాన్యుల చిరుగానుకగా అందిస్తున్నారు. ఈ గ్రంథాల పీడీఎఫ్ ఫైళ్ళను ప్రత్యేకంగా తయారుచేయించి ఆసక్తి చూపిన లక్షలాది పాఠకులకు అంతర్జాలం ద్వారా ఉచితంగా అందజేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాఠకుల సౌకర్యార్థం తన గ్రంథాలన్నిటిని అంతర్జాల మాధ్యమాల ద్వారా అందుబాటులో ఉంచారు. చరిత్ర రంగాన మూడు దశాబ్దాలుగా సయ్యద్ నశీర్ అహమ్మద్ అవిశ్రాంతంగా సాగిస్తున్న అవిరళ కృషికి గుర్తింపుగా ప్రస్తుతం ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందజేయనున్నామని ఫరూఖ్ ఖాన్ వెల్లడించారు. ఈ నెల 20న హిందూపురంలో జరగనున్న " భారత ముస్లిం లెజెండ్స్ " పుస్తకావిష్కరణ సందర్భంగా ఏర్పాటు కానున్న భారీ బహిరంగ సభలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని సయ్యద్ నశీర్ అహమ్మద్ కు అందజేయనున్నామని కల్లూరి ఉమర్ ఫరూఖ్ వెల్లడించారని సయ్యద్ నశీర్ అహమ్మద్ తనను కలసిన విలేకరులకు వివరించారు.

# స్థానిక ఎన్నికలకు అధికారులు సిద్ధం

### ఖారరైన ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాలు

### రిజర్వేషన్ల ప్రకటనతో రానున్న కదలిక



**హైదరాబాద్, జూలై15 (జనంసాక్షి) :** ఉమ్మడి జిల్లాలు కనుమరుగు కావడంతో కొత్త జిల్లాల ఆధారంగా జడ్‌పి ఎన్నికలు జరుగనున్నాయి. పరిషత్ ఎన్నికలే ముందు వస్తాయని అంటున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ స్థానం తగ్గిపోయింది. మేడ్చల్‍-మల్కాజ్‌గిరి జిల్లాలోని గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల ప్రక్రియ నుంచి ఈ జిల్లా లేనట్లుగానే అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్‌లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పంచాయితీరాజ్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు- చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్‌ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానాలపై పడింది. పంచాయతీ రాజ్‌శాఖ డీనోటిఫైడ్ చేసిన తర్వాత ఎంపిటీ-సీ స్థానాలు తగ్గినట్లు- అధికారులు పేర్కొన్నారు. కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండింటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీటీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటు-చేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ డీలిమిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి. ఈ పంచాయతీలకు మున్సిపాలిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీ రాజ్ శాఖ వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గింది. అయితే, ఇటీ-వల నల్గొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచాయతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచాయతీ రాజ్‌శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీ-లలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది.

# బోధన్ మాజీ ఎమ్మెల్యేకు చుక్కెదురు



**హైదరాబాద్, జూలై15 (జనంసాక్షి) :** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని షకీల్ వేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. షకీల్‌పై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని ఆయన తరఫున న్యాయవాది అన్నారు. అయితే, ఈ కేసులో అభియోగపత్రం దాఖలు చేయాల్సి ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు.. షకీల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రజాభవన్ ఎదురుగా ఉన్న బారికేడ్లను ఢీకొట్టిన ఘటనలో షకీల్ కుమారుడు సాహిల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా.. సాహిల్‌ను కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించారని షకీల్‌పై కూడా కేసు నమోదైంది.

# మంత్రి జూపల్లిని కలిసిన నిథమ్ డైరెక్టర్

**హైదరాబాద్, జూలై15 (జనంసాక్షి) :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ- మేనేజ్‌మెంట్ నిథమ్ డైరెక్టర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వెంకట రమణ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట రమణకు మంత్రి జూపల్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# ఎంబీబీఎస్, బీడీఎస్ కన్వీనర్ కోటా కౌన్సిలింగ్‌కు నోటిఫికేషన్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఎంబీబీఎస్, బీడీఎస్ కన్వీనర్ కోటా కౌన్సిలింగ్‌కు కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. కన్వీనర్ కోటా కౌన్సిలింగ్‌లో పాల్గొనదల్చుకున్న విద్యార్థులు, ఈ నెల 16వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 25వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ వర్సిటీ వెబ్‌సైట్‌లో (https://tsmedadm.tsche.in) తమ వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని సూచించింది. రిజిస్ట్రేషన్ సమయంలో కులం, స్థానికతకు సంబంధించిన సర్టిఫికెట్లను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని పేర్కొంది. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం రాష్ట్ర విద్యార్థుల జాబితాతో మెరిట్ లిస్ట్ విడుదల చేసి, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభిస్తామని

# ధూంధాంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు

### రూ. 20.56 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కు అందచేత

### ఇందిరా మహిళా శక్తిని చాటే విధంగా దేవతా వేషధారణలో మహిళలు

### పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**కామారెడ్డి ప్రతినిధి, జూలై 15 (జనంసాక్షి) :** ఆడబిడ్డల ఆనందమే తెలంగాణ సౌభాగ్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో తెలంగాణ మహిళలు గణనీయమైన విజయాలను సాధిస్తు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. కామారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కార్ లతో కలసి పాల్గొన్నారు. వేల సంఖ్యలో మహిళలు మంత్రి సీతక్కకు జనహరతి పట్టారు. ఇందిరా మహిళా శక్తిని చాటే విధంగా దేవతా వేషధారణలో మహిళలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చే బూని ప్రత్యేక ఆకర్శణగా నిలిచారు. జిల్లా మహిళా సమాఖ్యకు రూ.20.56 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...మహిళా స్వయం సహాయక బృందాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కామారెడ్డి కలెక్టరేట్లో మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ద్వారా ప్రతి నెల రూ. లక్ష ఆదాయాన్ని మహిళా సంఘాలు పొందుతూ ఇందిరా మహిళా శక్తి విజయానికి చక్కటి ఉదహరణగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధితోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందన్న డా. బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని తమ ప్రభుత్వం ఆచరిస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు. ప్రభుత్వ చేయుతతో మహిళా సంఘాలు ఎన్నో వ్యాపారాల్లో రాణిస్తూ కోటీశ్వరులుగా ఎదుగుతూ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్నారని అభినందించారు. ఒకప్పుడు మహిళలకు బ్యాంకులు వేయి రూపాయలు అప్పు ఇవ్వాలంటేనే బయపడే పరిస్థితి ఉండేదని..కాని ఇప్పుడు అవే బ్యాంకుల ద్వారా ఏడాదికి కనీసం రూ.25 వేల కోట్లకు తగ్గకుండా రుణాలు సమకూర్చుతున్నామని వెల్లడించారు. మహిళ సంఘాలకు వడ్డీల భారం లేకుండా ప్రభుత్వమే వడ్డీలు చెల్లిస్తుందని చెప్పారు. స్థానిక వనరులు, అవసరాల ప్రాతిపదికన మహిళా సంఘాలు వ్యాపారాలు స్థాపించాలని పిలుపునిచ్చారు. త్వరలో కామారెడ్డిలో పసుపు ఆదారిత పరిశ్రమను మహిళా సంఘాల చే నెలకొల్పుతామన్నారు. స్వయం ఉపాధి నుంచి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళా సంఘాలు ఎదిగామని మంత్రి సీతక్క కితాబిచ్చారు. మహిళా సంఘాలు ఆర్టీసి అద్దె బస్సులు, ఐకేపీ కొనుగోలు కేంద్రాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తమ వంతు బాధ్యతగా పేదలకు లోన్లను ఇస్తున్నాయని వెల్లడించారు. మహిళా సంఘాలంటే కేవలం వ్యాపారాల నిర్వహణ ఒక్కటే కాదని, మహిళా సంఘాల ద్వారా ఆడబిడ్డలకు సామాజిక భద్రత లభిస్తుందన్నారు. మహిళలు స్వతంత్రంగా ఎదగాలి..కోటీశ్వరులుగా నిలవాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# సీఎం ప్రజావాణిలో 296 దరఖాస్తులు

### దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 296 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 60, రెవెన్యూ శాఖకు సంబంధించి 63, విద్యుత్ శాఖకు 22, పౌర సరఫరా శాఖకు 07, ఇందిరమ్మ ఇండ్ల కోసం 57 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 144 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.


# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

### 23న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు

**హైదరాబాద్, జూలై15 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్ ను హిమాయత్ నగర్ లోని ఎఐఎస్‌ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి అనిల్, జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఎఐడిఎస్‌ఓ నేత నితీష్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అశోక్ ,కిరణ్ పిడిఎస్‌యు నాయకులు హరీశ్ నవీన్,శ్రీను,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రైవేటు-,కార్పొరేటు- విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఖాళీగా ఉన్న టీ-చర్, ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చెయ్యాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని, విద్యార్థులకు ఆర్‌టిసిలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, ఎన్‌ఈపి 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని సమావేశం డిమాండ్ చేసింది.

# బీసీల్లో ముస్లింలకు చోటు తగదు

### దీనిపై బిజెపి త్వరలోనే ఉద్యమిస్తుంది: బండి




**కరీంనగర్, జూలై15 (జనంసాక్షి) :** తెలంగాణలో అమలు చేయనున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అదే జరిగితే అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బీసీ జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తామని చెప్పారు. ముస్లింలకు బిసిల్లో చోటు కల్పించడం కేవలం ఓటుబ్యాంక్ రాజకీయలు తప్ప మరోటి కాదన్నారు. తెలంగాణలో12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా.. 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటని ప్రశ్నించారు. అలాగైతే బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమేనని అన్నారు. అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామని తెలిపారు. బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సీఎం రేవంత్ కు బండి సంజయ్ సూచించారు. బనకచర్ల విషయలో రాజకీయాలకు అతీతంగా సీఎంకు అండగా ఉంటామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు- చెప్పారు.

# మరో భర్త హంతకురాలు పట్టివేత

### ప్రియుడితో కలిసి భర్త హత్య

**యాదాద్రి భువనగిరి, జూలై15 (జనంసాక్షి) :** సినీ ఫక్కీలో తన భర్తను హత్య చేయించిన భార్య చివరకు పోలీసులకు చిక్కారు. ప్రయియుడితో కలసి భర్తను హత్యచేయించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారు. కానీ పోలీసుల కళ్లుగప్పలేక పోవడంతో ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె ప్రియుడితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి విచారిస్తున్నారు. మరో నిందితుడు రామలింగస్వామి పరారీలో ఉండగా.. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన కేసు వివరాలను డీసీపీ అక్షాంశ్ యాదవ్ వెల్లడించారు. ఇటీవల ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన స్వామి (38) హత్యకు గురయ్యాడు. భార్య స్వాతి తన ప్రియుడు సాయికుమార్, సోదరుడు మహేశ్‌తో కలిసి భర్తను చంపించింది. బైక్‌పై వెళ్తున్న స్వామిని కారుతో ఢీకొట్టించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించింది. స్వాతిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా హత్య విషయం బయటపడింది. స్వాతి, సాయికుమార్, మహేశ్‌పై పోలీసులు హత్యానేరం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితుల నుంచి 3 ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# ఎన్నికల కోసం కదులుతున్న పార్టీలు



**హైదరాబాద్, జూలై15 (జనంసాక్షి) :** స్థానిక ఎన్నికల సమరంపై కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. బిసి రిజర్వేషన్లు తమను గట్టెక్కిస్తాయని చాలామంది భావిస్తున్నారు. గ్రామస్థాయిలో బిసి నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ జెండా పట్టుకుని ఊరేగుతున్నారు. గ్రామాల్లో ఇంకా బిఆర్‌ఎస్ పార్టీ కేడర్ బలంగా ఉండగా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఊపుతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేడర్‌ను బలోపేతం చేసుకోవడం వంటి పరిణామాలతో స్థానిక ఎన్నికల పోరాటం హోరాహోరీగా ఉండనుంది. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చామనే అంశంతో కాంగ్రెస్ ముందుకు వెళ్లనుంది. రిజర్వేషన్లతో పాటు రైతులకు రుణమాఫీ, రైతుభరోసా వంటి కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ ఇప్పటికే ప్రచారం చేసుకుంటోంది. కేడర్ కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. గ్రామాల్లో ఇప్పటికే ఎవరు దేనికి పోటీ చేస్తున్నారో ఖరారు చేసేసుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలకు మాత్రం పోటీ విపరీతంగా పెరిగింది. అలాగే బీఆర్‌ఎస్ తమకున్న కేడర్, గతంలో చేసిన పనులు, ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందని అభిప్రాయపడుతోంది. ఇప్పటికే ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తరచూ పార్టీ సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశర చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లు అమలయ్యే పక్షంలో తమ వ్యూహాలను మార్చుకునే అవకాశం ఉంది. ఇక గతంలో ఎన్నడూ లేనంతగా బీజేపీ కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టింది. ప్రత్యామ్నాయ పార్టీగా ఎదగడానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఉపకరిస్తాయని ఆ పార్టీ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓటు బ్యాంకును సద్వినియోగం చేసుకుని.. సరైన అభ్యర్థులను నిలిపితే ఫలితం ఉంటుందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. అయితే పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుపై కాకుండా నిర్వహిస్తారు. పరిషత్ ఎన్నికల్లో మాత్రం పార్టీ గుర్తులు ఉంటాయి. కాబట్టి కాంగ్రెస్ పార్టీ ముందుగా పరిషత్ ఎన్నికలను నిర్వహించి, ప్రభుత్వ పనితీరుకు గెలుపు అని చెప్పాలని భావిస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని భావిస్తుండగా.. గతంలో రిజర్వేషన్లు తక్కువగా ఉన్న సమయంలోనూ బీసీలు జనరల్ స్థానాల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్నారు. ఒకవేళ బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు ఇవ్వలేని పక్షంలో పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ గతంలో భావించింది. దానిపై కొంత విమర్శలు రావడంతో ఎలాగైనా చట్టబద్ధత కల్పించాలని భావిస్తోంది. ఈ విషయమై ఇప్పటికే కేబినెట్ తీర్మానం చేసింది. దాంతో ఆశావహులు పల్లెల్లో ముమ్మరంగా తిరుగుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఇటీవలి కాలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎక్కువ సంఖ్యలో నిర్మించడం, సన్న బియ్యం పథకం వంటి అంశాలు తమకు కలిసి వస్తాయని ఆ పార్టీ భావిస్తోంది.

# రాజ్యాంగంపై బిజెపికి నమ్మకం లేదు

రాజ్యాంగం భారత దేశం యొక్క ఆత్మగా పరిగణించబడుతుంది. ఇది దేశ పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం మరియు భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడే బలమైన ఆధారం. అయితే, ఇటీవల కాలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పై రాజ్యాంగం పట్ల నమ్మకం లేదనే ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు కేవలం రాజకీయ విమర్శలుగా మాత్రమే పరిగణించే అవకాశం లేదు, ఎందుకంటే దీనికి కొన్ని నిర్దిష్ట సందర్భాలు, పరిణామాలు ఆధారంగా ఉన్నాయి. ఈ సందర్భంలో రాజ్యాంగం యొక్క పవిత్రతను కాపాడేందుకు, దానిని బలోపేతం చేసేందుకు అవసరమైన చర్చను ప్రారంభించాల్సిన అవసరం ఉంది.

రాజ్యాంగం భారత దేశానికి 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది. ఇది బాబా సాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో రచించబడిన ఒక ఆలోచనాత్మక పత్రం, ఇందులో పౌర హక్కులు, పాలనా విధానాలు, మరియు దేశ ఐక్యతను కాపాడే సూత్రాలు సమన్వయంగా ఉన్నాయి. అయితే, గత రెండు దశాబ్దాలుగా బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగంపై కొన్ని వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ నిర్ణయాలు రాజ్యాంగ ఆశయాలను ప్రశ్నిస్తున్నట్లుగా కనిపిస్తున్నాయి. ఉదాహరణకు, 2019లో జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్ఆర్సీ), పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) పరిచయం రాజ్యాంగంలోని సమానత్వ ఆధారాన్ని ప్రశ్నిస్తున్నట్లు చాలా మంది విమర్శకులు భావిస్తున్నారు. ఈ చట్టాలు నిర్దిష్ట సమూహాలను...చేసేలా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి, ఇది రాజ్యాంగ ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుని ఉల్లంఘిస్తుందని రాజకీయ విశ్లేషకులు వాదిస్తున్నారు.

ఇంకొక సందర్భంలో, రాజ్యాంగంలోని 'సెక్యులర్' మరియు 'సోషలిస్ట్' అనే పదాలను తొలగించాలని కొంతమంది బీజేపీ నేతలు సూచించిన వ్యాఖ్యలు గుండెల్లో చలనం రేపాయి. రాజ్యాంగం 1976లో 42వ సవరణ ద్వారా ఈ పదాలను చేర్చబడినప్పటికీ, బీజేపీ దీనిని ప్రశ్నిస్తూ వచ్చింది. ఈ వ్యాఖ్యలు రాజ్యాంగ ఆశయాలను మార్చే ప్రయత్నంగా చూపబడుతున్నాయి, ఇది దేశంలోని మత, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉంది. రాజ్యాంగం ఒక ఐక్య భారతాన్ని నిర్మించేందుకు రూపొందించబడిందని గుర్తుంచుకోవాలి. దీనిని మార్చే ప్రయత్నాలు దేశ ఐక్యతను బలహీనపరచే అవకాశం ఉందని భావిస్తున్నారు.

బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటి నుండి రాజ్యాంగ సంస్థలపై కూడా ప్రభావం చూపే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల కమిషన్, జడ్జిల నియామకాలు, మరియు మీడియా స్వేచ్ఛపై కూడా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడం గురించి చర్చ జరుగుతోంది. రాజ్యాంగం పౌరులకు సంరక్షణ హక్కుని అందిస్తుంది, కానీ ఈ సంస్థలపై ప్రభావం చూపడం ద్వారా ఆ హక్కులను క్షీణింపజేయడం జరుగుతోందని విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు, గతంలో కొన్ని పత్రికా సంస్థలపై చర్యలు తీసుకోవడం, విమర్శకులపై కేసులు నమోదు చేయడం రాజ్యాంగ హక్కులను పరిమితం చేసే ప్రయత్నాలుగా చూపబడుతున్నాయి.

రాజ్యాంగం పై బీజేపీకి నమ్మకం లేదనే ఆరోపణలు దేశంలోని పలు రాజకీయ పక్షాల నుండి వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ కోసం ఆందోళనలు చేపట్టారు. ఇటీవల జరిగిన కొన్ని సమావేశాలలో రాజ్యాంగం బలహీనపడే ప్రమాదం గురించి ఆయన హెచ్చరికలు జారీ చేశారు.




ఈ ఆందోళనలు దేశ ప్రజల్లో ఒక భయాందోళనను సృష్టించాయి. రాజ్యాంగం ఒక రాజకీయ పత్రం కాదు, ఇది ప్రజల జీవన విధానానికి ఆధారం. దీనిని బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. అయితే, బీజేపీ ప్రభుత్వం ఈ బాధ్యతను తీసుకోవడంలో ఆసక్తి చూపడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రాజ్యాంగ రక్షణ కోసం ప్రజల్లో అవగాహన పెంపొందించే అవసరం ఉంది. దేశంలోని విద్యార్థులు, యువత, మరియు సామాజిక సంస్థలు రాజ్యాంగ ఆశయాలను అర్థం చేసుకోవాలి. రాజ్యాంగం ఒక జీవన శైలిని సూచిస్తుంది, ఇది ప్రజాస్వామ్య విలువలపై ఆధారపడి ఉంది. బీజేపీ యొక్క కొన్ని చర్యలు ఈ విలువలను ప్రమాదంలోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీనిని అర్థం చేసుకుని, ప్రజలు రాజ్యాంగ రక్షణ కోసం ముందుకు రావాలి. రాజకీయ పక్షాల మధ్య వివాదాలకు మించి, రాజ్యాంగం ఒక ఐక్య బంధం. దీనిని కాపాడే బాధ్యత ప్రతి భారతీయుడిదే.

రాజ్యాంగం పై బీజేపీకి నమ్మకం లేదనే ఆరోపణలు ఒక్కోసారి రాజకీయ ప్రతిద్వంద్వంగా కూడా చూపబడుతున్నాయి. అయితే, ఈ ఆరోపణలు కేవలం రాజకీయ ప్రచారంగా మాత్రమే పరిగణించ కూడదు. రాజ్యాంగం ఒక జీవన ఆధారం, దీనిని బలహీనపరచే చర్యలు దేశ భవిష్యత్తును ప్రమాదంలోకి తీసుకెళ్లవు. బీజేపీ ప్రభుత్వం తన చర్యలను పునర్విచారించి, రాజ్యాంగ ఆశయాలకు అనుగుణంగా పాలన చేయాలని ఆకాంక్షిస్తున్నాము. రాజ్యాంగం ఒక సంస్కృతి, ఇది ప్రతి భారతీయుని గౌరవానికి ప్రతీక. దీనిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పోరాడాలి.

రాజ్యాంగం ఒక రాజకీయ పత్రం కాదు, ఇది భారత జాతి యొక్క ఆత్మ. దీనిని బలోపేతం చేయడం ద్వారా మనం ఒక మరింత ఐక్యమైన, సమృద్ధి చేనద భారత దేశాన్ని నిర్మించగలము. బీజేపీ యొక్క కొన్ని చర్యలు ఈ ఆలోచనను ప్రశ్నిస్తున్నాయని భావిస్తున్నప్పటికీ, దేశ ప్రజలు రాజ్యాంగ రక్షణ కోసం ఆందోళన తీసుకురావాలి. రాజ్యాంగం ఒక జీవన శైలి, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత. దీనిని కాపాడేందుకు మనం కలిసి ముందుకు వెళ్ళాలి. రాజ్యాంగం పై నమ్మకం లేని ఏ పక్షం లేదా వ్యక్తి దేశ భవిష్యత్తును నిర్ణయించే అర్హత లేదు. భారత జాతి రాజ్యాంగ ఆశయాలను కాపాడే బలంగా నిలబడాలి.

రాజ్యాంగం ఒక ఐక్య బంధం, ఇది ప్రతి భారతీయుని గౌరవానికి ప్రతీక. దీనిని బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. బీజేపీ ప్రభుత్వం తన చర్యలను పునర్విచారించి, రాజ్యాంగ ఆశయాలకు అనుగుణంగా పాలన చేయాలని ఆకాంక్షిస్తున్నాము. రాజ్యాంగం ఒక సంస్కృతి, ఇది ప్రతి భారతీయుని జీవన విధానానికి ఆధారం. దీనిని కాపాడేందుకు ప్రజలు, రాజకీయ నాయకులు, మరియు సమాజం కలిసి పోరాడాలి. రాజ్యాంగం పై నమ్మకం లేని ఏ పక్షం లేదా వ్యక్తి దేశ భవిష్యత్తును నిర్ణయించే అర్హత లేదు. భారత జాతి రాజ్యాంగ ఆశయాలను కాపాడే బలంగా నిలబడాలి.

రాజ్యాంగం ఒక జీవన శైలి, ఇది ప్రజాస్వామ్య విలువలపై ఆధారపడి ఉంది. బీజేపీ యొక్క కొన్ని చర్యలు ఈ విలువలను ప్రమాదంలోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీనిని అర్థం చేసుకుని, ప్రజలు రాజ్యాంగ రక్షణ కోసం ముందుకు రావాలి. రాజకీయ పక్షాల మధ్య వివాదాలకు మించి, రాజ్యాంగం ఒక ఐక్య బంధం. దీనిని కాపాడే బాధ్యత ప్రతి భారతీయుడిదే. రాజ్యాంగం పై నమ్మకం లేని ఏ పక్షం లేదా వ్యక్తి దేశ భవిష్యత్తును నిర్ణయించే అర్హత లేదు. భారత జాతి రాజ్యాంగ ఆశయాలను కాపాడే బలంగా నిలబడాలి.

రాజ్యాంగం ఒక జీవన ఆధారం, దీనిని బలహీనపరచే చర్యలు దేశ భవిష్యత్తును ప్రమాదంలోకి తీసుకెళ్లవు. బీజేపీ ప్రభుత్వం తన చర్యలను పునర్విచారించి, రాజ్యాంగ ఆశయాలకు అనుగుణంగా పాలన చేయాలని ఆకాంక్షిస్తున్నాము. రాజ్యాంగం ఒక సంస్కృతి, ఇది ప్రతి భారతీయుని గౌరవానికి ప్రతీక. దీనిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కలిసి పోరాడాలి. రాజ్యాంగం పై నమ్మకం లేని ఏ పక్షం లేదా వ్యక్తి దేశ భవిష్యత్తును నిర్ణయించే అర్హత లేదు. భారత జాతి రాజ్యాంగ ఆశయాలను కాపాడే బలంగా నిలబడాలి.

రాజ్యాంగం ఒక ఐక్య బంధం, ఇది ప్రతి భారతీయుని జీవన విధానానికి ఆధారం. దీనిని బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. బీజేపీ ప్రభుత్వం తన చర్యలను పునర్విచారించి, రాజ్యాంగ ఆశయాలకు అనుగుణంగా పాలన చేయాలని ఆకాంక్షిస్తున్నాము. రాజ్యాంగం ఒక సంస్కృతి, ఇది ప్రతి భారతీయుని గౌరవానికి ప్రతీక. దీనిని కాపాడేందుకు ప్రజలు, రాజకీయ నాయకులు, మరియు సమాజం కలిసి పోరాడాలి. రాజ్యాంగం పై నమ్మకం లేని ఏ పక్షం లేదా వ్యక్తి దేశ భవిష్యత్తును నిర్ణయించే అర్హత లేదు. భారత జాతి రాజ్యాంగ ఆశయాలను కాపాడే బలంగా నిలబడాలి.

రాజ్యాంగం ఒక జీవన శైలి, ఇది ప్రజాస్వామ్య విలువలపై ఆధారపడి ఉంది. బీజేపీ యొక్క కొన్ని చర్యలు ఈ విలువలను ప్రమాదంలోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీనిని అర్థం చేసుకుని, ప్రజలు రాజ్యాంగ రక్షణ కోసం ముందుకు రావాలి. రాజకీయ పక్షాల మధ్య వివాదాలకు మించి, రాజ్యాంగం ఒక ఐక్య బంధం. దీనిని కాపాడే బాధ్యత ప్రతి భారతీయుడిదే. రాజ్యాంగం పై నమ్మకం లేని ఏ పక్షం లేదా వ్యక్తి దేశ భవిష్యత్తును నిర్ణయించే అర్హత లేదు. భారత జాతి రాజ్యాంగ ఆశయాలను కాపాడే బలంగా నిలబడాలి.

రాజ్యాంగం ఒక జీవన ఆధారం, దీనిని బలహీనపరచే చర్యలు దేశ భవిష్యత్తును ప్రమాదంలోకి తీసుకెళ్లవు. బీజేపీ ప్రభుత్వం తన చర్యలను పునర్విచారించి, రాజ్యాంగ ఆశయాలకు అనుగుణంగా పాలన చేయాలని ఆకాంక్షిస్తున్నాము. రాజ్యాంగం ఒక సంస్కృతి, ఇది ప్రతి భారతీయుని గౌరవానికి ప్రతీక. దీనిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కలిసి పోరాడాలి. రాజ్యాంగం పై నమ్మకం లేని ఏ పక్షం లేదా వ్యక్తి దేశ భవిష్యత్తును నిర్ణయించే అర్హత లేదు. భారత జాతి రాజ్యాంగ ఆశయాలను కాపాడే బలంగా నిలబడాలి.

**కె.లక్ష్మణరావు**
వ్యాసకర్త

# కాంట్రాక్టు కూలి... క్యాబినెట్ మంత్రి

## ఒక ప్రస్థానం




కలలు కనడం... లక్ష్యం పైన గురి... చేసే పనిలో నిబద్ధత ఉన్నవారే విజయాన్ని సాధిస్తారు అనడానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జీవితమే నిదర్శనం.

పూరి గుడిసెలో పుట్టి విధేయత,అంకితభావం, సమయ స్ఫూర్తితో అంబేద్కర్ చూపిన లక్ష్యసాధనలో ముందుకు సాగిన తీరు, విప్లవోద్యమ నాయకుడిగా సాహసోపేతంగా చేసిన పనితనం "ఒక ప్రస్థానం" పుస్తకం ద్వారా రచయిత నూతి మల్లయ్య పాఠకులకు పరిచయం చేశాడు.

గంపెడు సంతానంతో విరాజిల్లే తన కుటుంబాన్ని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించడానికి కొప్పుల ఈశ్వర్ కాంట్రాక్టు కూలిగా అవతారం ఎత్తాడు. 9వ తరగతి లోనే చదువుకు స్వస్తి పలికి దినసరి కూలీగా రామగుండం ఎఫ్ సి ఐ సింగరేణి ప్రాంతంలో పనిచేశాడు. ఆయనకు తల్లి సేవాగుణం, తాత ధైర్యం వంశపారంపర్యంగా వచ్చింది. 1976లో సింగరేణిలో అతి కష్టమైన బొగ్గును తలపై మోసే బదిలీ పిల్లర్ ఉద్యోగిగాఎంపికయ్యాడు.

అంచలంచెలుగా ఎదిగి క్లర్క్ హోదా కలిగిన ట్రిప్‌మెన్‌గా ఎదిగారు. ఇదే సమయంలో తన మిత్రులు, ఉద్యోగ సహచరులతో కలిసి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్న రౌడీ జాఫర్‌ను నియంత్రించిన ధైర్యశాలి ఈశ్వర్.

సిపిఐ ఎంఎల్ అనుబంధ ఐఎఫ్‌టియు వ్యవస్థాపక నాయకుడిగా అనేక పోరాటాలు చేశారు. సింగరేణిలో క్రమశిక్షణ చర్యల పేరిట కార్మికుల అక్రమ డిస్మిస్ లకు వ్యతిరేకంగా, గోదావరిఖని 9వ గని సమీపంలోని సింగరేణి పేలుడు పదార్థాల గోడౌన్ లో జరిగిన ప్రమాదంలో 11 మంది కార్మికుల మృతికి నిరసనగా హైదరాబాద్,కొత్తగూడెంలో చేపట్టిన పోరాటాలు నేటికీ మార్గదర్శకం. ఒకరోజు సమ్మె చేస్తే 8 మస్టర్ల కోత చట్టానికి వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక సమ్మె పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నందున ఏఐటియుసి నాయకుడి కేసులో ఇరికించబడి, జైలు జీవితం గడిపాడు. కోర్టులో నిర్దోషిగా బయటకు వచ్చాడు. రాజకీయ ప్రత్యర్థులు కూడా ఆయన ఎదుగుదలను అడ్డుకోవడానికి తప్పుడు కేసుల్లో ఇరికించిన చట్టబద్ధంగా పోరాడి విజయం సాధించాడు.

1984లో టిడిపిలో చేరి, 1994లో ఎమ్మెల్యేగా టిడిపి టికెట్ పై మేడారం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అయినా ధైర్యంగా పార్టీ శ్రేణులతో కలసి పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001వ సంవత్సరంలో కెసిఆర్ ఆహ్వానం మేరకు టిఆర్ఎస్ లో చేరారు. తెలంగాణ ఉద్యమంలో ఈశ్వర్ పనితీరు గమనించి 2004 సంవత్సరంలో మేడారం అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కెసిఆర్ ఇచ్చారు. మేడారంలో ప్రారంభమైన విజయ యాత్ర ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ 2018 ఎన్నికల వరకు అప్రతిహతంగా కొనసాగింది.

2014 తొలి తెలంగాణ ప్రభుత్వంలో ప్రభుత్వ చీఫ్ విప్ గాను, 2018లో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిగా తన సేవలను అందించారు. ఎల్ ఎం కొప్పుల ట్రస్ట్ పేరిట నిర్వహించిన సేవా కార్యక్రమాలు, వేల కోట్లతో చేసిన అభివృద్ధి, ప్రజలకు, ప్రభుత్వం ద్వారా ఇప్పించిన ఆర్థిక సహాయం తదితర అంశాలను ఇందులో పొందుపరిచారు. జనం కోసం చేపట్టిన కార్యక్రమాలు, మెడలో గులాబీ కండువాతో ప్రజల కోసం చేసిన పనులు, పంచిన భూములు, ఎదుర్కొన్న కేసులు, గడిపిన జైలు జీవితం, చేసిన పోరాటాలు వివరించారు.


సహనం.. ఓర్పు.. నిరాడంబరత కెరటమే ఆదర్శంగా వ్యక్తి ఎదుగుదలకు ఎలా దోహదపడుతుందో ఈశ్వర్ జీవితమే ఒక నిదర్శనం. రచయిత టీచర్ కావడం వలన పుస్తకం ఒక పాఠంలాగా కొనసాగింది.

**మాదాసి రామమూర్తి**
సీనియర్ జర్నలిస్ట్, సామాజిక విశ్లేషకులు

# మూర్ఖత్వం

అనేది తెలివితక్కువతనం, అవివేకం లేదా సరైన ఆలోచన లేకపోవడం వంటి అర్థాలను సూచిస్తుంది. ఇది సాధారణంగా వ్యక్తి యొక్క అజ్ఞానం, సమాచారం లేకపోవడం లేదా తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వల్ల కనిపిస్తుంది. ఈ లక్షణం వ్యక్తిగత జీవితంలోనో, సామాజిక సందర్భంలోనో, లేదా రాజకీయ రంగంలోనో గణనీయమైన ప్రభావం చూపుతుంది. ఇటీవల కాలంలో భారత దేశంలో ఈ మూర్ఖత్వం రాజకీయ నిర్ణయాలు, సామాజిక ప్రవర్తనలు, మరియు వ్యక్తిగత జీవన శైలిలో కూడా కనిపిస్తోంది. ఈ విషయాన్ని ఆలోచించడం ద్వారా మనం సమాజంలోని సమస్యలను అర్థం చేసుకోవచ్చు మరియు దానిని అరికట్టే మార్గాలను కనుగొనవచ్చు.

రాజకీయ సందర్భంలో మూర్ఖత్వం కొన్ని నిర్ణయాల రూపంలో కనిపిస్తుంది. ప్రస్తుత కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే కొన్ని చర్యలు ప్రజల ఆలోచనలను పక్కనపెట్టి, వ్యక్తిగత లేదా పార్టీ ఆసక్తుల కోసం తీసుకునే చర్యలుగా మారాయి. ఉదాహరణకు, కొన్ని చట్టాలను త్వరిత గతిన పార్లమెంటులో ఆమోదించడం, పరిశీలన లేకుండా అమలు చేయడం ఒక రకమైన అవివేకం గా చూపబడుతోంది. ఇవి ప్రజాస్వామ్య విలువలను బలహీనపరుస్తాయి మరియు రాజ్యాంగ ఆశయాలను ప్రమాదంలోకి తీసుకెళ్లే అవకాశం ఉంది. రాజకీయ నాయకులు తమ నిర్ణయాలను ప్రజల మేలు కోసం తీసుకోవాలి, కానీ ఇది జరుగడం లేదు. ఈ మూర్ఖత్వం దేశంలో విభజనలకు కారణమవుతోంది.




సామాజిక సందర్భంలో, మూర్ఖత్వం విద్య లేకపోవడం మరియు అవగాహన లోపం వల్ల కనిపిస్తుంది. కొంతమంది వ్యక్తులు ఆధునిక వైద్య విజ్ఞానాన్ని విస్మరించి, అజ్ఞానంతో పురాతన మార్గాలను అనుసరిస్తున్నారు. ఉదాహరణకు, రుద్దిడి చికిత్సలు లేదా అవిశ్వాసంతో టీకాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం ఆరోగ్య సమస్యలను పెంచే అవకాశం ఉంది. ఇది సమాజంలో అవగాహన లోపం ద్వారా వచ్చే ఫలితం. విద్యను విస్తరించడం ద్వారా ఈ మూర్ఖత్వాన్ని తగ్గించవచ్చు. సమాజంలో ప్రజలు తమ చుట్టూ జరుగుతున్న విషయాలను అర్థం చేసుకోవాలి మరియు సైంటిఫిక్ ఆలోచనను ప్రోత్సహించాలి.

వ్యక్తిగత జీవితంలో మూర్ఖత్వం తప్పుడు నిర్ణయాల రూపంలో కనిపిస్తుంది. ఆర్థికంగా తెలియని పెట్టు బడుల్లో పెట్టుబడి పెట్టడం, లేదా ఆరోగ్యకరమైన ఆహారాలను విస్మరించి అనారోగ్యకరమైన జీవన శైలిని అనుసరించడం దీని ఉదాహరణలు. ఈ చర్యలు వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాదు, కుటుంబాన్ని కూడా ప్రమాదంలోకి తీసుకెళ్లవు. వ్యక్తులు తమ నిర్ణయాలను తీసుకునే ముందు సమాచారం సేకరించడం మరియు నిపుణుల సలహాలను పరిగణనలోకి తీసుకోవడం అవసరం.

మూర్ఖత్వాన్ని అరికట్టడానికి విద్య, అవగాహన మరియు సమాజంలోని బాధ్యత ఆవశ్యకం. ప్రజలు తమ చుట్టూ జరుగుతున్న విషయాలను అర్థం చేసుకోవాలి మరియు రాజకీయ నాయకులు ప్రజల మేలు కోసం నిర్ణయాలు తీసుకోవాలి. రాజకీయ, సామాజిక మరియు వ్యక్తిగత స్థాయిలలో మూర్ఖత్వం తగ్గడం ద్వారా ఐక్యత, సమృద్ధి మరియు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. భారత దేశంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను తెలుసుకుని, మూర్ఖత్వాన్ని దూరం చేసేందుకు కృషి చేయాలి. ఇది మన జాతి భవిష్యత్తును నిర్ణయిస్తుంది మరియు ఒక మెరుగైన భారత దేశాన్ని ఆవిష్కరిస్తుంది.

**గంజి భాగ్యలక్ష్మీ**
ప్రొఫెసర్, కాకతీయ యూనివర్సిటీ
వరంగల్

# విలువల శిల



మంచిని చంపే వంచన మృగాలు
సంచరించే నవ జన శవారణ్యంలో
మంచిని పలికితే వింత జంతువే ఇల
వేటకు వారికి ముందు నువ్వేలే
అయినా విడువక సాయం మరువక
విలువల శిలవై జనజీవ చరితను
నిలువగ




**నేపా. సంతోష్ అచ్యుత్ కుమార్**
అసిస్టెంట్ ప్రొఫెసర్,
కాళోజి ప్రతిభ పురస్కార గ్రహీత
8639442397.

# చరిత్ర పరిశోధనలో హిస్టోరియోగ్రఫీ ప్రాముఖ్యత

చరిత్ర పరిశోధనలో హిస్టోరియోగ్రఫీ ఒక కీలకమైన అంశం. ఇది చరిత్రను కేవలం సంఘటనల శ్రేణిగా మాత్రమే చూడదు. ఆ సంఘటనలను ఎలా రాస్తారు?, ఎలా విశ్లేషిస్తారు?, ఎలా అర్థం చేసుకుంటారు ?అనే దృక్కోణంతో అధ్యయనం చేసే శాస్త్రం. హిస్టోరియోగ్రఫీ అనేది చరిత్ర రచన యొక్క కళ, శాస్త్రం, మరియు దాని వెనుక ఉన్న ఆలోచనా విధానాలను పరిశీలించే పద్ధతి. ఇది చరిత్రకారులు గత సంఘటనలను ఎలా వివరిస్తారు?, ఏ సందర్భంలో వాటిని ఎలా అర్థం చేసుకుంటారు?, ఆ అర్థం ఎలా సమాజంలోని సాంస్కృతిక, రాజకీయ, సామాజిక శక్తులచే ప్రభావితమవుతుంది ? అనే విషయాలను అన్వేషిస్తుంది. చరిత్ర పరిశోధనలో హిస్టోరియో గ్రఫీ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం అంటే చరిత్రను ఒక జీవన శాస్త్రంగా గుర్తించడం, అది స్థిరంగా ఉండదు, బదులుగా నిరంతరం మార్పుచెందుతూ, పరిణామం చెందుతూ ఉంటుంది.

చరిత్ర రచన అనేది కేవలం గత సంఘటనలను రికార్డ్ చేయడం మాత్రమే కాదు. ఇది ఒక సృజనాత్మక, విమర్శనాత్మక ప్రక్రియ, ఇందులో చరిత్రకారుడు తన సమకాలీన సమాజం, ఆలోచనలు, విలువల ద్వారా గతాన్ని చూస్తాడు. హిస్టోరియోగ్రఫీ ఈ ప్రక్రియను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. ఉదాహరణకు, ఒకే సంఘటనను రెండు వేర్వేరు చరిత్రకారులు రెండు వేర్వేరు సందర్భాల్లో , విభిన్న రీతుల్లో చిత్రీకరించవచ్చు. ఒకరు ఒక యుద్ధాన్ని స్వాతంత్ర్య పోరాటంగా చూడవచ్చు, మరొకరు దానిని సామ్రాజ్యవాద విస్తరణగా చూడవచ్చు. ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడానికి హిస్టోరియోగ్రఫీ ఒక గొప్ప పరిశోధనా సాధనంగా పనిచేస్తుంది. ఇది చరిత్రకారుల దృక్కోణాలను, వారి పక్షపాతాలను, వారు ఉపయోగించే మూలాధారాలను విశ్లేషించడం ద్వారా గతాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది.

హిస్టోరియోగ్రఫీ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి, మొదట చరిత్ర రచన యొక్క పరిణామాన్ని పరిశీలించాలి. పురాతన కాలంలో, చరిత్ర రచన అనేది తరచూ రాజులు, యుద్ధాలు, కేవలం గొప్ప వ్యక్తుల గాథలను మాత్మమే రికార్డ్ చేయడంపై దృష్టి సారించింది. గ్రీకు చరిత్రకారుడు హీరోడోటస్, ఉదాహరణకు, తన రచనలలో సంఘటనలను కథల రూపంలో చెప్పాడు. ఇందులో కొన్ని వాస్తవాలతో పాటు మరి కొన్ని ఊహా కల్పనలతో కథనాలు కలిసి ఉండేవి. అయితే, ఆధునిక కాలంలో, చరిత్ర రచన మరింత విజ్ఞానశాస్త్రపరమైన విధానాన్ని స్వీకరించింది. 19వ శతాబ్దంలో జర్మన్ చరిత్రకారుడు లియోపోల్డ్ వాన్ రాంకె, చరిత్రను "ఎలా జరిగిందో అలాగే యధాతథంగా" చెప్పాలని నొక్కి చెప్పాడు. ఇది ఆధారాలపై ఆధారపడిన, వస్తునిష్ఠమైన చరిత్ర రచనకు దారితీసింది. అయినప్పటి కీ కూడా ఇతర సామాజిక శాస్త్రా ల పరిశోధనలో ఉన్నట్లుగానే పరిశోధకుని వ్యక్తి గత అభిరుచులు, పాక్షిక దృష్టి కోణం అక్కడక్కడా కన్పిం చకపోవు. హిస్టోరియోగ్రఫీ ద్వారా చరిత్ర రచన వంద శాతం సాధ్యం కాదు. పూర్తి వస్తునిష్ఠత (ఆబ్జెక్టివిటీ) అనేది అసాధ్యమని, ఎందుకంటే చరిత్రకారుడు తన సామాజిక, సాంస్కృతిక నేపథ్యం నుండి పూర్తిగా వేరు చేయబడలేడు కనుక. అంటే చరిత్ర రచనలో కొంతమేరకు అయినా తనకు నచ్చిన విషయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ... తనకు నచ్చని విషయాలకు తక్కువ ప్రాముఖ్యత ఇస్తారు. కొన్ని సార్లు నచ్చని విషయా లను నిశబ్దంగా విస్మరిస్తారు.




చరిత్ర పరిశోధనలో హిస్టోరియో గ్రఫీ యొక్క ప్రాముఖ్యత దాని విమర్శనాత్మక విశ్లేషణ సామర్థ్యంలో దాగి ఉంది. ఇది చరిత్రకారులు ఉపయోగించే మూలాధారాలను, వాటి విశ్వసనీయతను బట్టి ఆధారపడి ఉంటుంది. వాటి పరిమితులను పరిశీలించడానికి అనుమతిస్తుంది. ఉదాహరణకు, ఒక చారిత్రక దస్తావేజు ఒక నిర్దిష్ట రాజకీయ లేదా సామాజిక ఉద్దేశ్యంతో రాయబడి ఉండవచ్చు. హిస్టోరియోగ్రఫీ ఈ సందర్భాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది, దీనివల్ల చరిత్రకారుడు ఆ దస్తావేజును మరింత జాగ్రత్తగా విశ్లేషించగలడు. అదే విధంగా, హిస్టోరియోగ్రఫీ చరిత్ర రచనలోని పక్షపాతాలను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చరిత్రకారులు తమ సొంత సామాజిక, రాజకీయ, లేదా సాంస్కృతిక నేపథ్యం ద్వారా ప్రభావితమవుతారు. అలాగే ఈ ప్రభావం వారి రచనలలో ప్రతిఫలిస్తుంది. ఉదాహరణకు, సామ్రాజ్యవాద కాలంలో రాసిన చరిత్ర గ్రంథా లు తరచూ యూరోపియన్ దృక్కోణాన్ని ఆధిపత్యం చేసాయి. ఇతర సంస్కృతులను తక్కువగా చిత్రీకరించాయి. హిస్టోరియో గ్రఫీ ఈ పక్షపాతాలను గుర్తించి, మరింత సమతుల్యమైన అర్థాన్ని అందించడానికి సహాయపడుతుంది.

హిస్టోరియోగ్రఫీ యొక్క మరొక ముఖ్యమైన అంశం దాని బహుముఖ దృక్కోణాలను అందించే సామర్థ్యం. గతంలో, చరిత్ర రచనలు తరచూ రాజులు, యుద్ధాలు, మరియు రాజకీయ సంఘట నలపై మాత్రమే ఎక్కువగా దృష్టి సారించాయి. కానీ 20వ శతాబ్దంలో, సామాజిక చరిత్ర, ఆర్థిక చరిత్ర, సాంస్కృతిక చరిత్ర, మరియు స్త్రీవాద చరిత్ర వంటి కొత్త హిస్టోరియోగ్రాఫికల్ విధానాలు ఉద్భవించాయి. ఈ విధానాలు సామాన్య ప్రజల జీవితాలను, వారి సంస్కృతిని, మరియు వారి పోరాటాలను కూడా చరిత్ర రచనలో చేర్చా యి. ఉదాహరణకు, స్త్రీవాద హిస్టోరియోగ్రఫీ స్త్రీల చరిత్రను, వారి సామాజిక పాత్రలను, అలాగే వారి సహకారాలను హైలైట్ చేసింది. ఇది సమగ్ర దృష్టి కోణం గతంలో తరచూ ఉపేక్షించబడింది. అదే విధంగా, సబాల్టర్న్ చరిత్ర రచన అనేది అణగారిన వర్గాల దృక్కోణాన్ని గుర్తించడా నికి ప్రయత్నించింది. ఈ బహుముఖ దృక్కోణాలు చరిత్రను మరింత సమగ్రంగా, సమతుల్యంగా అర్థం చేసుకోవడానికి హిస్టోరియోగ్రఫీ సహాయపడుతుంది.

చరిత్ర పరిశోధనలో హిస్టోరియోగ్రఫీ యొక్క ప్రాముఖ్యత దాని సమకాలీన సందర్భంలో కూడా స్పష్టమవుతుంది. ఈ రోజు, డిజిటల్ యుగంలో, చరిత్ర రచన కొత్త రూపాలను స్వీకరిస్తోంది. ఆన్‌లైన్ ఆర్కైవ్‌లు, డిజిటల్ డేటాబేస్‌లు, మరియు సోషల్ మీడియా వంటి వేదికలు చరిత్రకారులకు కొత్త మూలాధారాలను అందిస్తున్నాయి. అయితే, ఈ కొత్త మూలాధారాలు కూడా విశ్లేషణాత్మకంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. హిస్టోరియోగ్రఫీ ఈ కొత్త రూపాలను అర్థం చేసుకోవడానికి, వాటిని విమర్శనాత్మకంగా విశ్లేషించడానికి సహాయపడుతుంది. ఉదాహరణకు, సోషల్ మీడియాలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు ఒక నిర్దిష్ట సమయంలో సమాజ ధోరణులను ప్రతిబింబిస్తాయి, కానీ అవి ఎంతవరకు నమ్మదగినవి, ఎంతవరకు పక్షపాతంతో కూడుకున్నవి అనే ప్రశ్నలను హిస్టోరియోగ్రఫీ లేవనెత్తుతుంది. హిస్టోరియోగ్రఫీ చరిత్రను ఒక జీవన ప్రక్రియగా చూడమని మనలను ప్రోత్సహిస్తుంది. చరిత్ర అనేది స్థిరమైన సత్యం కాదు. ఇది నిరంతరం పునర్విమర్శనకు, పునర్విశ్లేషణకు లోనవుతుంది. కొత్త ఆధారాలు, కొత్త దృక్కోణాలు, కొత్త అవశేష ఆధారాలు, కొత్త పరిశోధన పద్ధతులు చరిత్ర రచనను నిరంతరం రూపొందిస్తాయి. హిస్టోరియోగ్రఫీ ఒక డైనమిక్ స్వభావాన్ని గుర్తించడానికి, చరిత్ర రచనలో భౌతిక ఆధారాలను మరింత లోతుగా, సమగ్రంగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. ఇది చరిత్ర పరిశోధన పై ఒక గైడ్‌లైట్‌లా పనిచేస్తుంది, గతాన్ని అర్థం చేసుకోవ డంలో, వర్తమానాన్ని విశ్లేషించడ ంలో, మరియు భవిష్యత్తును ఊహించి నిర్మించడంలో మనకు దిశానిర్దేశం చేస్తుంది.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
9849328496.



## తెలుసుకోండి!

ఒరే! తమ్ముళ్ళూ!
సన్నాసుల్లారా!
తమ్ముళ్లు కాబట్టి
తిడుతున్నాను!

వాళ్ళిద్దరిదీ
ప్రేమ వివాహం!
ప్రోత్సహించాలి కాని
కాడెద్దుల్నిచేస్తారా?

కర్రలతో కొట్టి
కాళ్ళతో తన్ని
చెంపలుపై కొడతారా?
ఏం మనుషుల్రా మీరు!

ఇంత మూర్ఖులు కాబట్టే
ఆ 'బ్రహ్మరాత'గాళ్ళు
మన బతుకులకు
పాడె కట్టేస్తున్నారు!

మూర్ఖత్వం వదలి
ప్రేమికులను కలపండి!
దగ్గరుండి మీరే
ఘనంగా పెళ్లిచెయ్యండి!

ప్రేమలేని
కులవివాహాలకన్నా
ప్రేమనిండిన
కులాంతరాలుగొప్పవి!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

జనంసాక్షి

## ఐజ శ్రీకృష్ణవేణి ప్రైవేట్ స్కూలు బస్సులను తక్షణమే సీజ్ చేయాలి

- బిఆర్ఎస్వి గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య




**గద్వాల నడిగడ్డ, జూలై 15 (జనం సాక్షి) :** ప్రైవేటు స్కూల్ యజమాన్యం బస్సులలో పరిమితికి మించి గొర్లమందల్లాగా ఎక్కించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఐజ శ్రీకృష్ణవేణి ప్రైవేటు స్కూలు బస్సులను వెంటనే సీజ్ చేయాలని గద్వాల టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. ఎన్నిసార్లు చెప్పినా కూడా నన్ను ఎవరేం చేయలేరని అహంకారపూరితంగా విర్రవీగుతున్న ప్రైవేటు స్కూలు శ్రీ కృష్ణవేణి యజమాన్యం పై తక్షణమే అతనిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మొత్తం ప్రైవేట్ స్కూల్ బస్సులలో పరిమితికి మించి ఎక్కించుకొని వస్తున్నటువంటి బస్సులను సీజ్ చేసి యజమానుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని పల్లయ్య డిమాండ్ చేశారు.

### ఆర్టీవో వివరణ

ఈ విషయంపై జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టీవో వెంకటేశ్వరరావును జనం సాక్షి వివరణ కోరగా వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే ఎంతటి వారైనా వారిపై కఠిన చర్య తీసుకుంటామని ఆయన అన్నారు.

## చెన్నారెడ్డిగూడ గ్రామానికి బస్సుల సంఖ్యను పెంచాలి

- సీపీఐ(ఎం), ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో



**ఇబ్రహీంపట్నం, జూలై 15 (జనం సాక్షి) :** మంచాల మండలం చెన్నారెడ్డిగూడ గ్రామానికి ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఐ(ఎం), ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామానికి ఉదయం పూట బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో చాలా బస్సులు ఉండేవని, కరోనా తర్వాత మళ్ళీ బస్సుల సంఖ్యను తగ్గించారని తెలిపారు. బస్సులు సమయానికి లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి వెళ్ళలేకపోతున్నారని వాపోయారు. దాంతో విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారన్నారు. కావున ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామానికి సరిపడ బస్సులు నడపాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు స్వామి, శాఖ కార్యదర్శులు చంద్రయ్య, పాండు, డీవైఎఫ్ఐ నాయకులు ప్రహలాద్, కృష్ణ, ప్రవీణ్, యాదయ్య, జంగయ్య, సుధాకర్, జగదీష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దిన్
- మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్



**మోమిన్‌పేట, జూలై 15 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల సిరాజుద్దీన్ మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మోమిన్ పేట మండల కేంద్రంలో ఉన్న కొత్త బస్టాండ్ కాలనీలో సంగమేశ్వర ఆలయం వద్ద ప్రజలకు నీటి ఇబ్బందులను దూరం చేయడానికి నూతన బోర్లను వేయడం జరిగిందన్నారు. అతి త్వరలోనే చంద్రాయన్ పల్లి గ్రామాల్లో కూడా బోరు వేసి మోటర్ బిగించి ఇస్తామని ఒగ్గు మల్లయ్య యాదవ్ తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ పటేల్, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఇంచార్జ్ సోమారపు రవి, మండల ఉపాధ్యక్షుడు హాజీ, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, మోసిన్, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి
- అశేషంగా తరలివచ్చిన మహిళలు

**వనపర్తి బ్యూరో, జూలై 15 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలోనీ అర్జీ గార్డెన్ లో మంగళవారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కనివిని ఎరుగని రీతిలో జరిగాయి.జిల్లా నలుమూలల నుంచి మహిళలు అశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్ద పీఠ వేయడం జరుగుతుందన్నారు. ఒకప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పావల వడ్డీ రుణాలు అందించిందని, గత బిఅరెస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మహిళలకు పావులా వడ్డీ రుణాలు అందించలేకపోయిందన్నారు.తిరిగి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటి సంతకం చేశారన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా బస్సులకు యజమానులను చేసేందుకు రాష్ట్రంలో మహిళా సంఘాలకు 1000 బస్సులను ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా వనపర్తి జిల్లాకు ఆరు బస్సులు వచ్చాయని ఇప్పుడు ఒక్కో బస్సు ద్వారా నెలకు



రూ.69 వేలు అద్దె రూపంలో మహిళా సంఘాలకు ఆదాయయం సమకూరుతుందన్నారు.ప్రతి జిల్లాలో జిల్లా మహిళా సమాఖ్య భవనాలు ఉండాలనే ఉద్దేశంతో ప్రతి జిల్లాకు ఐదు కోట్ల రూపాయల వ్యయంతో మహిళా సమాఖ్య భవనం మంజూరు చేసింది అన్నారు.వనపర్తి జిల్లాలో సైతం మహిళా సమాఖ్య భవనం నిర్మాణంలో ఉందని త్వరలోనే పూర్తి చేసి మహిళలకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఇంకా ఎవరికైనా రానివారికి నెల రోజుల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపించి అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా 5 లక్షల రూపాయల ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు.రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలో 2 మెగా వాట్ ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఇవ్వడం జరిగిందన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు తమకిష్టమైన రంగాల్లో వ్యాపారం చేసుకోడానికి ముందుకు వస్తె ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇప్పించి ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి.డి.డీఆర్డిఒ ఉమా దేవి వనపర్తి జిల్లాలో మహిళా సాధికారితకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రతి మండల సమాఖ్య నుంచి 5 మంది ఉత్తమ మహిళా సంఘాల సభ్యులకు సన్మానం చేశారు. 2025- 26 సంవత్సరానికి వడ్డీ లేని బ్యాంకు రుణాలు రూ.29.28 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు ఇచ్చారు. మహిళా సంఘాలకు ప్రమాద బీమా, లోన్ భీమా చెక్కు రూ. 16,10,000 చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యులు శంకర ప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత,మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షులు సంధ్యారాణి, నిర్మల, స్వప్న, ఇందిరా, మహేశ్వరి, శాంతమ్మ, శ్రీలత రెడ్డి, ధనలక్ష్మి కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు త్వరలో పదోన్నతులు

**సిద్దిపేట, జూలై 15 (జనం సాక్షి) :** త్వరలో ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పీఆర్టియూ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షుడు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలో సిద్దిపేట అర్బన్ మండల శాఖ అధ్యక్షుడు వంగ వెంకట్ రాం రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు త్వరలో క్లియర్ చేస్తారని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జీ వో నెంబర్ 11,12 సవరించి ఎస్జీటీ ఉపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు, ఉపాధ్యాయులకు సత్వరమే పీఆర్సీ ప్రకటించి పెండింగ్ డీఏలను కూడా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సభ్యత్వ నమోదులో భాగంగా పొన్నాల, తడకపల్లి, ఎన్సాన్ పల్లి, బక్రి చెప్యాల, వెల్కటూర్, మిట్టపల్లి , రంగధాంపల్లి, సిద్దిపేటలో



అన్ని పాఠశాలలను సందర్శించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై.మల్లారెడ్డి , కె.ప్రభు, ఎ.రజనీకర్ రెడ్డి, గాజుల రామచంద్రం, సి.హెచ్.అనిల్ కుమార్, పి.సుజాత, పి.రమాదేవి, పి.జయదేవి, నర్ర మహేందర్ రెడ్డి , ఎ.దశరథం, వెంకటేశ్వర్లు, సయ్యద్ సంధాని , వి. ప్రభాకర్ రెడ్డి , సువర్ణ లత, యు.రాజు, మండల శాఖ బాధ్యులు బి.రవిందర్ రెడ్డి, నవీన్ కుమార్, రజిని, స్వప్న పాల్గొన్నారు.

## ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు సీజ్

- జనం సాక్షి ఎఫెక్ట్
- ఆర్టీవో వెంకటేశ్వరరావు





జనంసాక్షి
www.janamsakshi.org
ప్రైవేటు స్కూల్
SCHOOL BUS
బస్సుల జోరు..
పట్టించుకునే వారే లేరు

**గద్వాల నడిగడ్డ, జూలై 15 (జనం సాక్షి) :** ప్రైవేటు స్కూల్ బస్సుల జోరు,పట్టించుకునే వారే లేరు అనే జనం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టీవో వెంకటేశ్వరరావు జిల్లా పరిధిలోని ఐజ, శాంతినగర్ ప్రాంతాలకు చెందిన ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించిన 6 బస్సులను సీజ్ చేసినట్లు ఆర్టీవో వెంకటేశ్వరరావు జనం సాక్షి కి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 6 బస్సులను మంగళవారం సిబ్బందితో కలిసి గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన బస్సులు పూర్తిగా ఫిట్నెస్ కలిగి ఉండాలన్నారు. అనుభవజ్ఞులైన డ్రైవర్లును బస్సులు నడిపేందుకు ప్రవేట్ బస్సు యజమానులు నియమించుకోవాలని, విద్యాసంస్థల అధినేతలను హెచ్చరించారు. ప్రైవేటు స్కూల్ బస్సులకు నడిపే డ్రైవర్లు హెవీ లైసెన్స్ కలిగిన అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే స్కూల్ యాజమాన్యం ఉంచుకోవాలని, బస్సులకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్ తప్పక ఉండాలని, డ్రైవర్లు ర్యాష్ గా డ్రైవింగ్ చేస్తే, మద్యపానం సేవించి డ్రైవింగ్ చేస్తే డ్రైవర్ తో పాటు సంబంధిత ఓనర్లను కూడా కేసు నమోదు చేసి బస్సులను చీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలను నిరంతరముగా కొనసాగిస్తామని ఆయన జనం సాక్షితో అన్నారు.

## సొంత నిధులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు

- మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



**బోడుప్పల్, జూలై 15 (జనంసాక్షి) :** ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ వెస్ట్ క్రాంతి కాలనీ పోచమ్మ దేవాలయ కమ్యూనిటీ హాల్ లో 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ని మంగళవారం కాలనీవాసులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షకార్యదర్శులు భక్తిశ్వర్, కళ్యాణ్, క్రిష్ణయ్య, నర్సింహులు, శివరాజు, మల్లారెడ్డి, విజయ్ నాయక్, తిరుమలేష్, శ్రీనివాస్, యాదగిరి,క్రిష్ణ స్వామి, పాండు, శ్రీనివాస్, క్రాంతి కాలనీ ప్రతినిధులు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీహాల్‌ను కాపాడాలని వినతి



**నాచారం, జూలై 15 (జనంసాక్షి) :** మీర్పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ మెయిన్ రోడ్ పై ఉన్న కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయుటకు నిర్ణయం తీసుకొని ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, ఈ కమ్యూనిటీ హాల్ ని కాపాడవలసిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి లు కలవగా, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్ బీ కాలనీ ఫేజ్-1, ఫేజ్-2 కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులతో కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి సమస్యను వివరించి, వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యపై స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తో అధికారులను, మంత్రులను కలిసి సమస్య పరిష్కరించే విధంగా సహకారం అందిస్తానని, ఈ వేలం ప్రక్రియను నిలుపుదలకు కృషి చేస్తానని తెలిపారు.

# దాతల చేయూత అభినందనీయం

**శంకర్‌పల్లి, జూలై 15 (జనం సాక్షి) :** శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని సరస్వతి శిశు మందిర్ పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ ఎల్.జయ ప్రకాష్ పేర్కొన్నారు.శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్టిక్ట్ మొయినాబాద్ మరియు పాలిటెక్ ఫౌండేషన్ సంయుక్తంగా బ్యాగులు, కిట్లు పంపిణీ చేశారు. నూతనంగా నిర్మించిన తరగతి గదులను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ జయప్రకాష్ మాట్లాడుతూ..సరస్వతీ విద్యాపీఠం పర్యవేక్షణలో ఆయా జిల్లా కేంద్రాలలో మండల కేంద్రాలలో మునిసిపల్ కేంద్రాలలో శిశు మందిర్ పాఠశాలల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు చదువుతోపాటు శారీరక బౌద్ధిక కళాత్మక రంగాలలో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి చేయూత అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ మోయినాబాద్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు క్లబ్ ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.పాఠశాలకు కావలసిన కనీస వసతులు సౌకర్యాలు కల్పించేందుకు కూడా క్లబ్ సభ్యులు అందరం కలిసి కృషి చేస్తామని పేర్కొన్నారు.పాఠశాల కార్యదర్శి నామాల గోపాల్ మాట్లాడుతూ.. 165 మంది చిన్నారులకు క్లబ్ సభ్యులు బ్యాగులు కిట్లు పంపిణీ చేయటం



ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు బచ్చు రామ్మోహన్, కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి కోశాధికారి విశ్వనాథం సహకార దర్శి రాఘవేందర్, పాఠశాల కమిటీ సహకార దర్శి సందీప్ మోకిలా మాజీ విఆర్ఓ నరసింహారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష, రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్ ఓడెల,కార్యదర్శి శివాని టిబ్రీ వాలా, పాల్ టెక్ ఫౌండేషన్ సభ్యులు శాంతి, శ్యామ్ పాల్ రెడ్డి, రవీందర్ అగర్వాల్, యశ్వంత్ జబక్, మరియు పురం గోపి,పురం రాము పాఠశాల ప్రబంధకారిని సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురుకులాల సమయాన్ని శాస్త్రీయంగా మార్చాలి

**హైదరాబాద్, జూలై 15 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల సమస్యలను పరిష్కారం చేసి విద్యార్థుల సంక్షేమానికి నిధులు ఇవ్వాలని,సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలని, గురుకులాల విద్యాసంస్థల సమయాన్ని శాస్త్రీయంగా మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ సక్రునాయక్, మహాత్మా జ్యోతిభాపూలే గురుకులాల డిప్యూటీ సెక్రటరీ చక్రవర్తి, ట్రైబల్ గురుకులాల కార్యదర్శి సీతా లక్ష్మీ, ఐఎఎస్ గారికి వినతిపత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం నుండి అద్దె భవనాల్లో నడుస్తున్న విద్యాసంస్థలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని టాయిలెట్స్ సరిపడ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదని అన్నారు. అధికారులు నిధులు లేవనే పేరుతో నాణ్యమైన భోజనం కూడా అందించే చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అశాస్త్రీయమైన సమయపాలన వల్లన విద్యార్థులు ఉదయం 8:00 గంటలకే తయారు కావడం, కాలకృత్యాలు తీర్చుకుని ,విద్యాసంస్థలకు హాజరు కావడం అనేది వీలుకాకుండా ఉంది. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలలో 700పైగా



విద్యార్థులు ఉంటున్న దగ్గర అనేక ఇబ్బందులు ఏదురవుతున్నాయని టీచర్లు క్వార్టర్స్ ఒక్క దగ్గర, విద్య సంస్థలు మరొక దగ్గర ఉన్నాయని అందుకే గురుకులాల సమయపాలన విద్యార్థులకు శాస్త్రీయమైన పద్దతిలో మార్పు చేయాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కారం చేస్తామని అధికారులు ఎస్ఎఫ్ఐ బృందానికి తెలిపారు. వారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాక్షులు అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.రమేష్ ,లెనిన్ గువేరా, జిల్లా నాయకులు కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
16 జూలై 2025

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, జూలై 15 (జనం సాక్షి) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆదేశించారు. మంగళవారం ధరూర్ మండలంలోని ఉప్పేరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బంది హాజరు రిజిస్టర్,ప్రసవాల రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్,తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రతి రిజిస్టరులో సక్రమంగా పూర్తి వివరాలతో నమోదు చేయాలని సూచించారు.ఆసుపత్రికి ప్రతి రోజు రోగులు ఎంతమంది వస్తున్నారనీ, ఇన్ పేషంట్స్ వివరాలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని,విధుల్లో సమయపాలన కచ్చితంగా పాటించాల్సిందిగా ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించి, గర్భిణుల నార్మల్ ప్రసవాలు నిర్వహించి, ,ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఆదేశించారు.ప్రతి గర్భిణి ప్రసవ తేదీకి అనుగుణంగా డెలివరీ క్యాలెండర్‌ను ఖచ్చితంగా రూపొందించి, అవసరమైన వైద్య సదుపాయాలు సమయానికి అందించాలని అన్నారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఈ ప్రాంతానికి ఒక ఆంబులెన్స్‌ను త్వరితగతిన కేటాయిస్తామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఫార్మసిస్టు మందుల నిల్వలను జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు.టీకాలు ఖచ్చితంగా షెడ్యూల్ ప్రకారం సమయానికి వేయాలని సూచించారు.ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడం కోసం ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, డాక్టర్లు రాజు, కృష్ణవేణి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ బీసీల మహాధర్నాకు కదిలిన చేర్యాల నాయకులు



**చేర్యాల, జూలై 15 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచనలతో మేరకు మంగళవారం హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగిన బీసీల మహాధర్నకు చేర్యాల బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ ధర్నాకు వెళ్లే ముందు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమానికి వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. ధర్నాకు తరలివెళ్లిన వారిలో శివగారి అంజయ్య, కమల్ల అనిల్, ఒగ్గు శ్రీశైలం, రాచకొండ శ్రీనివాస్, పాక బాలయ్య, కాసుల శ్రీనివాస్, మాచర్ల బాబు, పచిమడ్ల మానస, పచ్చిమడ్ల సతీష్, చింతల పర్శారాములు, కూరపాటి మదు, బండి సుదర్శన్, బీసీ నాయకులు తరలి వెళ్లారు.

# అర్ధరాత్రి మొబైల్ షాప్‌లో చోరీ

**రేవల్లి, జూలై 15 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండల కేంద్రంలో అర్ధరాత్రి మొబైల్ షాప్ లో గుర్తుతెలియని వ్యక్తులు షట్టర్ పగలగొట్టి చోరీకి పాల్పడిన ఘటన గోపాల్ పేట మండల కేంద్రంలో జరిగింది. మండల కేంద్రానికి చెందిన వల్లెపు శివకుమార్ తండ్రి వెంకటయ్య, వయసు 28 సంవత్సరాలు, వృత్తి మొబైల్ వ్యాపారము, బస్టాండ్ సమీపంలో శ్రీలక్ష్మి మొబైల్ షాప్ వ్యాపారం చేస్తున్నాడు. ప్రతిరోజు లాగే నిన్న రాత్రి 8 గంటల ప్రాంతంలో తన షాప్ తాళం వేసి ఇంటికి వెళ్ళిపోయాడు. మంగళవారం ఉదయం 5:50 నిమిషాల ప్రాంతంలో రాహుల్ అనే వ్యక్తి షాప్ యొక్క షట్టర్ పగలగొట్టి తెరవబడి ఉండటానికి గమనించి యజమాని శివకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా, వెంటనే శివ కుమార్ వెళ్లి చూసుకోగానే గుర్తుతెలియని వ్యక్తులు తన షాప్ యొక్క సెంటర్ పగలగొట్టి షాప్ లో ఉన్నటువంటి నాలుగు పాత ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు, ఆరు చార్జర్లను ఎత్తుకెళ్లినట్లు గుర్తించి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు గోపాల్ పేట్ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# కబ్జాకు గురవుతూ అభివృద్ధికి నోచుకోని పర్రెబావి కుంట

**సిద్దిపేట బ్యూరో, జూలై 15 (జనంసాక్షి) :** వ్యవస్థలో ఎవరి చేతిలోడబ్బు, అధికారం, పలుకుబడి ఉంటుందో వారిదే సాగుతుంది అన్నట్టు ఉంది చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో పర్రెబావి కుంట బాధిత రైతుల పరిస్థితి.. కుంటను నమ్ముకుని దాదాపు 30 కుటుంబాల రైతులు వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందేవారు కానీ నేడు ఆ కుంట శికం సర్వే నెం. 796 లోని 21.34 ఎకరాల భూమిలో కొంతమంది గ్రామస్తులు ఈ కుంట శిఖాన్ని పూర్తిగా 1990 సంవత్సరంతో నాటి సంబంధిత అధికారుల అండదండలతో ఆక్రమించి పట్టాలు చేయించుకున్నారు. 21.34 (ఇరవై ఒక్క ఎకరం ముప్పై నాలుగు గుంటలు) భూమి వారి స్వాధీనంలోకి తీసుకున్నారు. అనంతరం కుంట కట్టను తెగగొట్టి (గండికొట్టి) యథేచ్ఛగా కుంట శిఖరాన్ని అనుభవిస్తున్నారు. దాదాపు 30 కుటుంబాలు ఈ భూఆక్రమదారుల నుండి కుంటను పరిరక్షించాలని సంవత్సరాల తరబడి ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టుకున్నా ఎవరు పట్టించుకోలేదు. చివరకు ప్రజా వాణిలో అర్జీ పెట్టుకోగా, సంబంధిత జిల్లా అధికారులు స్పందించి కుంటను కాపాడాలని, ఆ కట్ట గండిని పూడ్చాలని నిధులను మంజూరు చేశారు. కాని సదరు ఆక్రమణదారులు తమ పలుకుబడి, ధనబలంతో కుంటమర మత్తులు జరగకుండా అడ్డుకుంటున్నారు. సోమవారం జిల్లా కలక్టరేట్



కార్యాలయంలోని ప్రజావాణిలో కలెక్టర్ హైమవతి కి బాధిత రైతులు వెళ్లి కుంటను కబ్జా నుండి కాపాడి మరమ్మతులు చేపట్టాలని వేడుకున్నట్లు తెలిపారు. ఇలా ఏళ్ల తరబడి తిరుగుతున్నా ఆర్థిక, రాజకీయ, నాయకుల అండదండలతో ఉన్న వారిపై పేదవారు ఇంక ఎన్ని రోజులు పోరాడాలో తక్షణమే అధికారులు స్పందించి రాజకీయాలకు అతీతంగా పేదలకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు చింతల కిష్టయ్య, పెడుతల నర్సిరెడ్డి, ఈరి లింగం, పెడుతాల రవి, చింతల మల్లేశం, చింతల పోచయ్య, పెడుతల ఎల్లం, మీస శ్రీశైలం, చింతల వెంకటేష్, బైకని యాదయ్య, బైకని ఐలయ్య, చింతల బాబు, చింతల శంకర్, గుంటిలింగం, చింతల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్థవంతంగా ఉపయోగించాలి

- రాష్ట్ర అకాడమీ మానిటరింగ్ అధికారి వెంకటస్వామి




**శివ్వంపేట, జూలై 15 (జనంసాక్షి) :** జిల్లావ్యాప్తంగా ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పీఎం శ్రీ అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్థవంతంగా ఉపయోగించాలని రాష్ట్ర అకాడమీ మానిటరింగ్ అధికారి వెంకటస్వామి పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా మండల కేంద్రమైన శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పీఎం శ్రీ రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర అకాడమిక్ మానిటరింగ్ అధికారి వెంకట స్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పిఎం శ్రీ ఉన్నత పాఠశాలలో 10 లక్షల విలువైన రోబోటిక్స్ అలాగే సాంకేతిక పరికరాలను అందజేయడమైనదని వాటిని సమర్థవంతంగా వినియోగించి, విద్యార్థులను శాస్త్ర సాంకేతిక రంగాల వైపు ఆకర్షితులను చేయాలన్నారు. అదేవిధంగా అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ద్వారా నిర్వహించే కార్యక్రమాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలనీ ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాధికారి బుచ్చానాయక్,ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# ఉత్తమ సొసైటీగా ఎంపికైన శివ్వంపేట సొసైటీ

- ప్రోత్సాహంగా చెక్కు అందజేత

**శివ్వంపేట, జూలై 15 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ ప్రోగ్రాంలో శివంపేట



ప్రాథమిక సహకార సంఘం ఉత్తమ సొసైటీగా ఎంపిక అయిన సందర్భంగా 3,16,000 వేల రూపాయల చెక్కును మంగళవారం తెలంగాణ రాష్ట్ర టెస్ట్ క్యాప్ చైర్మన్ రవీందర్ రావు శివంపేట ప్యాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డికీ ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, తెలంగాణ రాష్ట్ర టెస్ట్ క్యాంపు చైర్మన్ రవీందర్ రావులకు వెంకట్ రాంరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, హత్నూర ప్యాక్స్ చైర్మన్ దుర్గారెడ్డి, సోమక్కపేట్ ప్యాక్స్ చైర్మన్ ధర్మారెడ్డి, తూప్రాన్ ప్యాక్స్ చైర్మన్ బాలకృష్ణరెడ్డి, స్థానిక పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రత్యేక ఎడ్యుకేషన్ హబ్‌గా అందోల్

- పలు పాఠశాలలు కళాశాలలు పరిశీలించిన మంత్రి
- అందోల్ జోగిపేట జాతీయ రహదారి విస్తరణ పనులు పరిశీలన
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 15 (జనం సాక్షి) :** అందోల్ నియోజకవర్గం ను ఎడ్యుకేషన్ హబ్, హెల్త్ కేర్ హబ్‌గా మార్చనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భముగా పలు ప్రభుత్వ విద్యాసంస్థలు, నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ప్రత్యేక ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చనున్నట్లు తెలిపారు. అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రాజెక్టులు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. ఆందోల్ నియోజకవర్గంలోని కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ) పాఠశాలను మంత్రి సందర్శించారు. ఈ పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఆధునిక డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ బ్లాక్, విద్యార్థుల కోసం అందిస్తున్న భోజన మెనూ మొదలైన వసతులను సమీక్షించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన మౌలిక వసతులతో ముందున్నాయన్నారు. విద్యార్థులు క్వాలిటీ విద్యనూ, పోషకాహారాన్నీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాక, నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను అందించేందుకు చర్యలు చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. ప్రతి పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్



ఫెసిలిటీలు, కంప్యూటర్ విద్య, సైంటిఫిక్ ల్యాబ్స్ వంటివి అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి వివరించారు. అనంతరం ఆందోల్ పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇతర వసతుల మంత్రి స్వయంగా పరిశీలించారు. సామాజిక అవసరాలను తీర్చేలా నర్సింగ్ విద్యార్థులకు అత్యాధునిక వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. వేగంగా నిర్మాణం పూర్తి చేసి, త్వరలోనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీని కూడా మంత్రి సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ల్యాబ్‌లు, తరగతి గదుల నిర్వహణ లను పరిశీలించి, మెరుగుదలపై సూచనలు ఇచ్చారు. మహిళా విద్యను ప్రోత్సహించేందుకు ఈ పాలిటెక్నిక్ కాలేజీ కీలక పాత్ర పోషించనుందని మంత్రి వివరించారు. పర్యటనలో భాగంగా నాందేడ్ జాతీయ రహదారి నుండి జోగిపేట-ఆందోల్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారి పనులు పరిశీలించారు. అందోల్ ఫ్లైఓవర్ నుండి జోగిపేట పట్టణానికి చేరుకునే ప్రధాన మార్గంగా అభివృద్ధి చేస్తున్న ఈ రహదారి ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక వసతులు అందించనుందన్నారు. రోడ్డు విస్తరణతో ఆర్థిక కార్యకలాపాలు వేగంగా జరుగుతాయి. ప్రజల రాకపోకలకు సౌలభ్యం కలుగుతుంది. అందుకే ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భూభారతి ద్వారా రైతు సమస్య పరిష్కారం

**సంగారెడ్డి, జూలై 15 (జనం సాక్షి) :** గత కొన్ని సంవత్సరాలుగా ధరణితో పరిష్కారం కానీ రైతు భూ సమస్య భూభారతి ద్వారా పరిష్కారమైనట్టు మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్



అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్ గ్రామానికి చెందిన కల్లపల్లి మడప్ప గత ఆరు సంవత్సరాల నుండి ధరణి తప్పిదం వల్ల రైతు భూమి వేరే రైతుపేరు పై నమోదు కావడంతో రైతు అధికారుల చుట్టూ ఆరు సంవత్సరాలు తిరిగిన పరిష్కారం కాలేదు అన్నారు. భూభారతి వచ్చిన నెల రోజుల్లోనే రైతు సమస్య పరిష్కారం అయిందని ఆయన తెలిపారు. రైతు సమస్య త్వరగా పరిష్కరించినందుకు మునిపల్లి తహసిల్దార్‌కు శాలువాతో సన్మానించడం జరిగిందని తెలిపారు. ధరణి ద్వారా ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైతు భూమి సమస్య పరిష్కారం కావడంతో రైతు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సన్ సిటీ సంగన్న ,మల్లికార్జున శెట్టి, రెవెన్యూ అధికారి జైపాల్, శేఖర్, రాజు, ఈశ్వర్ రెడ్డి, వీరన్న, రామ్ రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయించాలి



**మానవపాడు, జూలై 15 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాస్ ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం పై సమావేశం నిర్వహించి అన్ని ప్రోగ్రాం పై ప్రక్షాళన చేస్తూ.. గర్భిణీ స్త్రీలను ఎర్లీ రిజిస్ట్రేషన్.. రక్తహీనతకు గురి కాకుండా ఐరన్ మాత్రలు ఇవ్వడం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు కావాలని, టీబి అనుమానిత వారికి స్ఫూటం తీసుకొని పరీక్షలు చేయించాలని టీబీ నిర్ధారణ అయినవారికి మందులు ఇవ్వాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని వైద్య అధికారి డాక్టర్ హేమ మానస తెలిపారు. ఫ్రైడే డ్రైడేను పాటించాలని అన్ని ప్రోగ్రామ్నో 100% నివేదికలు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా తగు సూచనలు చేసిన వైద్యాధికారి డాక్టర్ హేమ మానస.. ఈ కార్యక్రమంలో హెలెన్, ఆబెదుల్లా, అక్కమ్మ, సంధ్య, అనుష, పర్యవేక్షకులు చంద్రన్న, ఫార్మసిస్టు తిరుమల రావు, డేటా ఎంట్రీ ఆపరేటర్ సోని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు,

# ఎన్జీవోస్ కాలనీ సమస్యలు పరిష్కరించాలంటూ కమిషనర్ కు వినతి

**నర్సాపూర్, జూలై 15 (జనం సాక్షి) :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు ఎన్జీవోస్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ మంగళవారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా కాలనీవాసులు ఆనంద్ కుమార్ హైమద్‌లు మాట్లాడుతూ ఎన్జీవోస్ కాలనీలో త్రాగునీరు మురికి కాల్వలు రోడ్లు సరిగా లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అదేవిధంగా కాలనీలో కుక్కలు కోతుల బెడద ఎక్కువగా ఉండడం వల్ల చిన్నారులు



పెద్దలు కాలనీలో తిరగాలంటేనే భయపడుతున్నారని ఈ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ శాఖ వారు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు విన్నవించగా అందుకు స్పందించిన కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# బిజిలిపూర్ దళితుల దాడిపై డిడి విచారణ



**శివ్వంపేట, జూలై 15 (జనంసాక్షి) :** శివ్వంపేట మండలం బిజిలిపూర్ గ్రామంలో దళితుల పై జరిగిన దాడి జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఈడీ, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి మంగళవారం విచారణ చేపట్టారు. డిబిఎఫ్ అధ్వర్యంలో బాధితులు నవిన్ సోమవారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ ఘటనపై తక్షణమే విచారణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ అదేశాల మేరకు డిడి విజయలక్ష్మి విచారణ జరిపారు. ముందుగా కిరాణం షాపు యాజమాని ని దాడి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం దళిత వాడకు వెళ్ళి బాధితులైన ఆశయ్య, శ్యామల, నవిన్, ప్రవీణ్, ప్రభుల నుండి దాడి వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిడి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ నెల 30న గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# నలుగురికి ఉపాధి కల్పించే దిశగా యువత ముందడుగు వేయాలి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**టేక్మాల్, జూలై 15 (జనం సాక్షి) :** టేక్మాల్ యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించుకుని మరో నలుగురికి ఉపాధి కల్పించే దిశగా యువత ముందడుగు వేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సూచించారు. టేక్మాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ మజాహర్ నెలకొల్పిన ఫోటో ఫన్ డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రెస్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరరాజనర్సింహ, త్రిష్మమ్మ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల వైపు



చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని, వాటి ద్వారా మరో నలుగురికి ఉపాధి అవకాశాలను కల్పించవచ్చన్నారు. చిన్న వయసు నుంచే మజాహర్ ఫోటో గ్రఫీలో రాణిస్తూ, తనతోపాటు మరికొంత మందికి ఉపాధిని కల్పించడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా రాజకీయాల్లో సైతం చురుకుగా ఉంటూ ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పరితపించే వ్యక్తిగా మజర్ చిన్న వయసులోనే జిల్లా స్థాయిలో పదవులను పొందడమే కాకుండా పది మందికి ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభోత్సవానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లెక్సీ ప్రింటింగ్ నిర్వాహకులు షేక్ బాబా, ఆసీఫ్, మాజీ జడ్పీటీసీ సరోజ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యుడు యూసూఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలపై చర్యలు తీసుకోవాలి

## నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల




**నిర్మల్ బ్యూరో, జులై 15 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై జిల్లా ఎస్పీ జానకి షర్మిల పోలీసు అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులకు తగు సూచనలు చేశారు.ముఖ్యంగా మిస్సింగ్ కేసులు, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 కింద ఉన్న కేసుల పురోగతిపై సమగ్రంగా ఆరా తీసారు. అంతే కాకుండా ప్రజలు ట్రాఫిక్ సమస్యల వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.ముఖ్యంగా గంజాయి వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ప్రతి కేసుపై సమగ్ర విచారణ జరిపి, విచారణను వేగవంతం చేసి కోర్టుల్లో సమర్థవంతంగా సమర్పించాలి అని స్పష్టం చేశారు. విచారణలో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమీక్ష సమావేశంలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు జిల్లాలోని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్ఓలు హాజరయ్యారు.

# నూతన కలెక్టరేట్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయండి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, జులై 15(జనం సాక్షి):** నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల నిర్మాణా పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం వరంగల్ లోని పాత ఆజంజాహి మీల్స్ గ్రౌండ్లో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయాలను సందర్శించి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న కలెక్టరేట్ కార్యాలయాల సముదాయాలలో మూడు అంతస్తుల నిర్మాణాలను, కలెక్టర్ క్వార్టర్స్, అడిషనల్ కలెక్టర్ క్వార్టర్స్ మొదటి, రెండవ అంతస్తులలో డిజైన్ ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు స్ట్రక్చరల్ పనులు పూర్తయినందున ఫినిషింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, అవసరమైన సిబ్బందిని వనరులను వియోగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్లు, కాంపౌండ్ వాల్, పైప్ లైన్ తదితర నిర్మాణ పనులను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా రోడ్ల భవన అధికారి రాజేందర్, డి ఈ శ్రీధర్ నిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

## అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్



**ఖానాపూర్ జూలై 15 (జనం సాక్షి) :** ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలో వన మహోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటిన సందర్భంగా ఆయన మాట్లాడారు. స్టేడియం ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అన్న విషయాన్ని చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యలో రాణించాలంటే భవిష్యత్తుపై ఎక్కు పెట్టాలని సూచించారు. స్టేడియం ప్రాంగణమంతా చెత్తాచెదరంతో నిండిపోయి ఉండడంతో సంబంధిత శాఖ అధికారులను శుభ్రపరచాలని ఆదేశించారు. స్టేడియం మరుగున ఉంచకూడదని వినియోగం లోకి తేవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన గాలి తీసుకోవాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించడం తమ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, మునిసిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అదుపులోకి స్క్రాప్ దొంగలు



**శ్రీరాంపూర్ (జనం సాక్షి):** ఏరియాలోని ఆర్కే 5 గనిలో స్క్రాప్,రాగి తీగలు అపహరించడానికి సోమవారం రెండవ షిఫ్ట్ లో దొంగలు విశ్వ ప్రయత్నం చేశారు. గనిలోని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వెంటనే అప్రమత్తమై జమ్మేదార్, ఏసిటిసి,ఎంటిఎఫ్ సిబ్బందికి సమాచారం అందించగా వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న సెక్యూరిటీ సిబ్బందిపై దొంగలు రాళ్ల వర్షం కురిపించారు. రాళ్ల దాడిలో ఇద్దరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు గాయాల పాలయ్యారు. సెక్యూరిటీ సిబ్బంది చాకచక్యంగా గని చుట్టూ నాలుగు వైపులా ఉండి దొంగలను గని బయటకు పరిగెత్తించగ అక్కడే ఉన్న సెక్యూరిటీ సిబ్బంది ముగ్గురు దొంగలను పట్టుకున్నారు.మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.దొరికిన ముగ్గురు దొంగలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న ఏరియా జిఎంఎం.శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి సెక్యూరిటీ సిబ్బందిని అభినందించారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా వైద్యాధికారి సుడిగాలి పర్యటన



**మహబూబాబాద్ బ్యూరో, జూలై 15(జనం సాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతంలోని కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దుబ్బగూడం, కామారం,మర్రిగూడెం, కోమట్ల గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క రికార్డులను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్లో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించే కార్యక్రమాలను క్షేత్రస్థాయి సిబ్బంది కల్పించాలని వారికి అవసరమైన సలహాలు సూచనలను ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే ప్రజలకు కీటక జనిత వ్యాధుల పైన అవగాహన కల్పించి ఒకవేళ ఎవరికైనా మలేరియా, డెంగ్యూ, పాజిటివ్ నిర్ధారణ అయితే వారికి పూర్తిస్థాయి చికిత్స అందించలని ఆయన తెలిపారు. అంతేకాకుండా అసంక్రమణ వ్యాధుల పైన 30 సంవత్సరములు దాటిన వారందరికీ రక్తపోటు,షుగర్ వ్యాధుల పైన స్క్రీనింగ్ చేసి ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే వారికి క్రమం తప్పకుండా మందులను అందించాలని ఆయన పేర్కొన్నారు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి లు గ్రామాలలో క్యాంపులను ఏర్పాటు చేసి ఆర్డిటి పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. అనంతరం కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిన్నటి దినము ప్రసవించిన బాలింత రాలు యొక్క ప్రసవానంతరం తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సూపర్వైజర్ రత్నకుమారి స్థానిక ఎమ్మెల్యే హెచ్. పి. లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు వద్దు.. నగదు ఇవ్వండి

## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్



**గణపురం, జూలై 15(జనం సాక్షి ):** ప్రభుత్వం మత్స్యకారులకు లబ్ధిచేకూరె విధానంలో ఒక గొప్ప ప్రతిష్టత్మక నిర్ణయం తీసుకోని ఉచిత చేప పిల్లల పథకం ముందుకు పోతుంటే దానిని కొందరు కాంట్రాకర్లు నాసి రకం నాణ్యతలో నిబంధనలు పాటించకుండా చేప పిల్లల సరఫరా చేస్తున్నారని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు. ఈ విషయంపై గత సంవత్సరం అసెంబ్లీ వేదికగా చాలా విమర్శలు వచ్చాయని, అందుకని ఈ సారి ప్రభుత్వం మా మత్స్యకారుల పట్ల చొరవ చూపి ఉచిత చేప పిల్లల బదులు నేరుగా మా సహకార సంఘాలకు నగదు బదిలీ చేస్తే మంచి నాణ్యతతో కూడిన చేప పిల్లలను తెచ్చి పోసుకుంటామని అన్నారు. మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇప్పించగలరని మత్స్యకారుల కుటుంబాల తరపున కోరారు.



# సక్రమంగా బ్యాంకు రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందిన ములుగు జిల్లా

## స్వయం సహాయక సంఘాల మహిళలు

## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

**ములుగు ప్రతినిధి, జులై 15(జనంసాక్షి) :** ములుగు జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు సక్రమ చెల్లింపుల ద్వారా పొందిన వడ్డీ రాయితీ వివరములు ఆర్థిక సంవత్సరం 2023 -2024 నకు గాను పొందిన రూ 3.26 కోట్ల రూపాయలు 4409 సంఘాలకు వడ్డీ రాయితీ పొందడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్, 2024 నుండి జనవరి, 2025 వరకు రూ 8.97 కోట్ల రూపాయలు 5, 233 సంఘాలకు వడ్డీ రాయితీ పొందడం జరిగిందని, ఫిబ్రవరి, మార్చి, 2025 వరకు రూ 1.91 కోట్ల రూపాయలు 5308 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి సంబరాలలో బాగంగా 10.88 కోట్ల రూపాయలు వడ్డీ రాయితీ అందచేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా స్థాయి కామిక్ రైటింగ్ పోటీలో ద్వితీయ బహుమతి పొందిన ద్రాక్షాయని

**చెన్నారావుపేట, జూలై 15(జనం సాక్షి):** రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన కామిక్ రైటింగ్ పోటీలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి చిలపాక ద్రాక్షాయని ద్వితీయ బహుమతి సాధించింది. విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తల పై నిర్వహించిన ఈ పోటీలలో గైడ్ టీచర్ గా బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గజవెల్లి సుందర్ వ్యవహరించారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ, రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, నాగేశ్వరరావుల చేతుల మీదుగా ద్వితీయ బహుమతి, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా లక్ష్మణ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి పొందిన ద్రాక్షాయని, గైడ్ టీచర్ సుందర్, సహకరించిన బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు శశిధర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.



# బోనాల పండగకు విస్తృత ఏర్పాటు చేయండి



**వరంగల్ ఎంజీఎం, జూలై 15(జనంసాక్షి):** నగర వ్యాప్తంగా జరగనున్న శ్రావణ మాస పోచమ్మ బోనాల పండుగకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్, విభాగ అధికారులతో త్వరలో జరుగనున్న శ్రావణ మాస పోచమ్మ బోనాల నేపద్యం లో చేయాల్సిన ఏర్పాట్ల పై జరిగిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శ్రావణ మాసంలో పోచమ్మ బోనాల నేపథ్యంలో అమ్మ వారిని దర్శించుకునేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నగరంలోని అన్ని ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్ల తో పాటు అంతర్గత రహదారులకు డస్టింగ్ వేయాలన్నారు.ఈ సందర్భంగా మేయర్ బల్దియాలోని 66 డివిజన్లలో పలు పథకాల క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులపై డివిజన్లవారిగా. ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి సకాలంలో పూర్తి చేయాలని, టెండర్ ప్రక్రియలోబన్న పనులను త్వరగా మొదలుపెట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎస్ ఈ మహేందర్, ఈ ఈ లు శ్రీనివాస్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత తో పాటు డిఈలు ఏఈలు పాల్గొన్నారు.

# చీటింగ్ చేసిన వ్యక్తికి రెండేండ్ల జైలుశిక్ష

**శాయంపేట, జూలై 15 (జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన డోలే రామారావు అను వ్యక్తి శాయంపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలను చిట్టీలు వేస్తున్నానని నమ్మించి మోసం చేయగా అప్పటి శాయంపేట ఎస్సై వీరభద్ర రావు 2022 సంవత్సరంలో డోలే రామారావుపై చీటింగ్ కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీట్ ఫైల్ చేసినారు. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ హన్మకొండ మేజిస్ట్రేట్ పట్టాభి రామారావు సాక్షాలను విచారించిన అనంతరం సదరు ముద్దాయి అయిన రామారావు కి 2సం, కఠిన కారాగారా శిక్ష, 5000/- రుసుము విధించనైనది తెలిపారు.

# మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు, డీసీఎంల లొంగుబాటు



**కోటపల్లి జూలై 15 (జనం సాక్షి) :** కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం అంబర్ కిశోర్ ఝా ఎదుట మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు, డీసీఎంల లొంగిపోయారు. నాలుగు దశాబ్దాలపాటు సిపిఐ మావోయిస్టు లో పనిచేసి లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నాయకులు ఆత్రం లచ్చన్న, ఎస్ సీఎం, చౌదరి అంకుభాయి, డీసీఎం అజ్ఞాతం లో ఉన్న అదిలాబాద్ మరియు కరీంనగర్ జిల్లా మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తామన్నారు. నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇరువురు సీనియర్ అజ్ఞాత నాయకులు రామగుండం కమిషనరేటు పోలీసుల ఎదుట లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహాకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎదుట కమిషనరేటు కార్యాలయంలో లొంగిపోయారు.

### లొంగిపోయిన మావోయిస్టుల వివరాలు :

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పారపల్లి గ్రామానికి చెందిన సీపీఐ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, నార్త్ బస్తర్ డీవీసీ చత్తీస్‌ఘడ్ ఆత్రం లచ్చన్న ఇతను 1983 సంవత్సరంలో సిపిఐ ( ఎమ్మెల్ ) పి డబుల్ లో దళ సభ్యుని చేరి చెన్నూర్ దళం లో పనిచేశాడు. 1988 సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ గా పదోన్నతి పొంది సిర్పూర్ దళానికి డిప్యూటీ కమాండర్ గా పనిచేశాడు. 1989 సంవత్సరంలో చౌదరి అంకుభాయి ఏ అనితక్క ని వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పార్టీ అతడిని 1995 వ సంవత్సరంలో టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ చేసి పట్టణ ప్రాంతానికి పార్టీ పని నిమిత్తం పంపించారు. 2002 సంవత్సరంలో డీసీఎం గా పదోన్నతి పొంది తిరిగి డీకే ఎస్ జెడ్ సి లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యాడు. 2007 సంవత్సరంలో పార్టీ అతడిని నార్త్ బస్తర్ డివిసి టెక్నికల్ డిపార్ట్మెంట్ కి ఇంచార్జ్ గా నియమించింది. 2023 సంవత్సరంలో ఇతనికి డీకే ఎస్ జెడ్ సీఎం గా పదోన్నతి లభించింది. లొంగిపోయేంతవరకు లచ్చన్న అక్కడే పనిచేస్తున్నాడు. ఆత్రం లచ్చన్న పై తెలంగాణ లోని వివిధ జిల్లాలలో 35 కేసులు నమోదచేబడ్డాయి.

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజూర్ మండలం ఆగరగుడా గ్రామానికి చెందిన చౌదరి అంకుభాయి 1988 వ సంవత్సరంలో తన అన్న చౌదరి చిన్నన్న ప్రోత్సాహంతో సిపిఐ (ఎమ్మెల్) పిడబ్ల్యూ లో దళ సభ్యురాలిగా చేరి సిర్పూర్ దళం లో పనిచేసింది. అలా సిర్పూర్ దళంలో పనిచేస్తుండగా సిర్పూర్ దళం డిప్యూటీ కమాండర్ గా పనిచేస్తున్న ఆత్రం లచ్చన్నని వివాహం చేసుకుంది. 1995 వరకు సిర్పూర్ దళంలోనే పనిచేసి 1995 లో తన భర్తతో పాటు పట్టణ ప్రాంతానికి బదిలీ అయింది. 2002 సంవత్సరంలో ఏ సీఎం గా పదోన్నతి పొంది తిరిగి డీకే ఎస్ జెడ్ సి లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ కి తన భర్త తోపాటుగా బదిలీ అయ్యింది. 2007 సంవత్సరంలో అనితక్క నార్త్ బస్తర్ డివిసి టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యింది. లొంగిపోయేంతవరకు నార్త్ బస్తర్ డివిసి లోని టెక్నికల్ డిపార్ట్మెంట్ లో డీసీఎం పనిచేస్తుంది. చౌదరి అంకుభాయి పై కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా లో 14 కేసులు నమోదచేబడ్డాయి.

మిగితా మావోయిస్టులు లొంగిపోండి

రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ తరుపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన స్రవంతి లోకి రావాలిసినదిగా సీపీ అంబర్ కిషోర్ ఝా కోరారు. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తుందని, స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నీవిధాల తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని హామీ ఇచ్చారు. కొంతమంది వ్యక్తులు ప్రజా సంఘాల ముసుగులో శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నారు. అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుంది. వారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. యువత మరియు ప్రజలు ఇటువంటి వారికి దూరంగా ఉండాలని, ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారు దూరంగా ఉంటున్నారు. మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయిందని, చదువుతున్న వారు ఎవరు మావోయిస్టు పార్టీలోకి వెళ్ళడం లేదని, నేటి ప్రపంచంలో మావోయిజం కాలం చెల్లిన సిద్ధాంతంగా మిగిలిపోందని, హింసను ప్రేరేపించే సిద్ధాంతాన్ని ప్రజలు తిరస్కరించారు. ప్రపంచంలోని అనేక దేశాలలో ఈ మావోయిజం కనుమరుగైపోయిందని, ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి జనజీవన స్రవంతిలో కలవాలని తెలిపారు. ఈ పత్రిక సమావేశంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, కోటపల్లి ఎస్సై రాజేందర్, నీల్వాయి ఎస్సై శ్యాం పటేల్, సిబ్బంది పాల్గొన్నారు

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
16 జూలై 2025

# తగ్గిన వానలు.. పెరిగిన ట్యాంకర్లు

- **హైదరాబాద్‌లో ఇంకుడుగుంతలు తప్పనిసరి**
- **అధికారులకు ఎండీ అశోక్ రెడ్డి సూచన**

**హైదరాబాద్, జూలై 15 (జనంసాక్షి) :** గత కొన్నిరోజులుగా ట్యాంకర్స్ బుకింగ్స్ పెరగడంతో ట్యాంకర్ బుకింగ్ డెలవరీ మీద దృష్టి సారించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సకాలంలో వర్షాలు పడకపోవడం, ఈ ఏడాది జూలై 3వ వారమైన సమృద్ధిగా వర్షాలు లేకపోవడం వల్ల చాలా ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. దాంతో ట్యాంకర్ బుకింగ్ లు గత ఏడాదికంటే 36 శాతం పెరిగిందని, అలాగే డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని, దానికనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.




### ట్యాంకర్ డిమాండ్

జలమండలి పరిధిలో దాదాపు 1135 ట్యాంకర్లు ఉన్నాయి. వీటిద్వారా రెండు షిఫ్టులలో ప్రజలకు నీరు సరఫరా జరుగుతుంది. నగరంలో ప్రధానంగా 6 డివిజన్లలో (6,15,9,18,22,10 డివిజన్లు) రోజూ బుకింగ్ అయ్యే ట్యాంకర్లలో అధిక శాతం ఇక్కడినుండే వస్తున్నాయి. ఫిల్లింగ్ స్టేషన్ లు 88 ఉండగా.. మొత్తం 140 ఫిల్లింగ్ పాయింట్స్ ఉన్నాయి. గత ఏడాది జూలై 1 నుంచి 14 నాటికి 63,724 ట్యాంకర్ల డిమాండ్ ఉండగా, ఈ సంవత్సరం జూలై 14 నాటికి 86,520 ట్యాంకర్లను వినియోగదారులు బుకింగ్ చేసుకున్నారు. ఇది గత ఏడాదికంటే 36 శాతం అధికం.

### ఇంకుడుగుంత తప్పనిసరి

జలమండలి పరిధిలో దాదాపు 14 లక్షల కనెక్షన్లు ఉండగా.. కేవలం 42 వేల గృహాలే ట్యాంకర్ బుక్ చేసుకుంటున్నారు. అందులో 500 మంది.. వేసవి 75 రోజుల్లో 31 వేల ట్యాంకర్లు బుక్ చేసుకున్నారు. 42 వేల మంది 90 శాతం ట్యాంకర్లను అంటే.. 2.84 లక్షల ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. జలమండలి వారి గృహాల్లో సర్వే చేసి.. వారికి ఇంకుడు గుంతలు లేనట్లు గుర్తించారు. దాంతో వారందరికీ ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా నోటీసులు జారీచేసి, 90 రోజుల ప్రత్యేక ప్రణాళికలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేలాగా అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. అలాగే, ఇప్పటివరకు 16 వేల మందికి ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా నోటీసులు జారీ చేశారు.

## ఏఐతో ప్రముఖుల నకిలీ వీడియోల సృష్టి



**సూర్యాపేట ప్రతినిధి, జూలై 15 (జనంసాక్షి) :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రముఖుల నకిలీ వీడియోలు సృష్టిస్తున్నారని జిల్లా ఎస్పీ కె.నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ డబ్బు.. పెట్టుబడి రెట్టింపు లాభం అంటూ సైబర్ మోసగాళ్ల కొత్త ఎత్తుగడలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ మోసగాళ్ళు కనిపించరని, ఆశ చూప డబ్బు దొచేస్తారని తెలిపారు. డబ్బు కష్టార్జితమని, అపరిచితుల పాలు చేయవద్దన్నారు. అపరిచితులు ఫోన్ చేసి బహుమతులు వచ్చాయంటే నమ్మవద్దన్నారు. తక్కువ డబ్బు పెట్టుబడితో రెట్టింపు లాభాలు వస్తాయనేది నమ్మవద్దన్నారు. అత్యాశకు పోవద్దని, డబ్బును పోగొట్టుకోవద్దని కోరారు.

## పార్టీ పదవులు జెండా మోసిన వారికే ఇవ్వాలి



**మొయినాబాద్, జూలై 15 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీలో కొన్ని సంవత్సరాల నుంచి పార్టీ కోసం జెండా మోసి పని చేసిన వారికే మండల, మున్సిపల్ పార్టీ అధ్యక్షుల పదవులను సీనియర్లకే ఇవ్వాలని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైకని కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా వచ్చిన వారికి పార్టీలో పదవులను ఇస్తే ఈ విషయాన్ని పీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జీ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేసేందుకు పెద్ద ఎత్తున నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు. అధిష్టానం పిలువు మేరకు జిల్లా నాయకులు మండల, మున్సిపల్ అధ్యక్ష పదవులను సీనియర్లకు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే విధంగా నియమించాలని ఆయన పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు తక్షణమే షెడ్యూల్ 9లో చేర్చాలి

**సూర్యాపేట ప్రతినిధి, జూలై 15 (జనంసాక్షి) :** తెలంగాణ అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 2019లో అగ్రవర్ణాల పేదల కోసం అంటూ 103వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి పార్లమెంట్ లో బిల్లు తెచ్చి రిజర్వేషన్ అమలు చేస్తున్న విధంగానే 2025లో కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు 50 శాతం విద్యా ఉద్యోగ చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద బీసీలకు దళితులకు పక్కా ఇళ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బూర వెంకటేశ్వర్లు, చామల అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిడుగురా కనకయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకటరమణాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నిగడాల వీరయ్య, కొండ అన్నపూర్ణ, మండవ నాగమణి, కొమర్రాజు వెంకట్, సిరాపురపు శ్రీనివాస్, దేశగాని హేమలత, దేశగాని సైదులు, పరికె భరత్, సైదమ్మ, వెంకాయమ్మ, సాదే నాగేశ్వరరావు, అంతయ్య, రామినేని శ్రీరాములు, చిన్న సైదులు, నాగభూషణం, పరికే శీను, సత్యం, సూరయ్య పాల్గొన్నారు



# అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు లక్ష్యం

- **సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**దేవరకొండ, జూలై 15 (జనం సాక్షి) :** రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతుందని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. దేశంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నా రని, అసమానతలు లేని సమాజం నిర్మించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా 23వ,జిల్లా మహాసభ పట్టణంలోని (సాయి రమ్య ఫంక్షన్ హాల్)లో నిర్వహించారు. మహాసభ కు ముందు సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే, పల్లా వెంకట రెడ్డి సిపిఐ పతకాని ఎగురవేశారు. మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని, ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఈ మహాసభకు పల్లా దేవేందర్ రెడ్డి, టి వెంకటేశ్వర్లు, బొల్లె మంజుల,అధ్యక్ష వర్గం వహించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,సినియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి,ఉజ్జిని రత్నాకర్ రావు,ఉజ్జిని యాదగిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్,ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,ఆర్ అంజ చారి,బొడ్డుపల్లి వెంకటరమణ, బంటు వెంకటేశ్వర్లు,బొల్గురి నర్సింహా, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, వల్లమల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.




# రాతోని చెరువులో అడుగంటిన నీరు

- **ఆందోళనలో ఆయకట్టు రైతులు**
- **కాలం ముఖం చాటేయడంతో ఆందోళనలో రైతాంగం..**
- **ఉన్న నీరును పోగొట్టుకొని ఇప్పుడు బాధపడాల్సి వస్తుంది..**
- **ఐబి అధికారుల నిర్వాకం మూలంగానే సాగు నీటి కష్టాలు..**

**పెనుబల్లి, జూలై 15 (జనం సాక్షి) :** పెనుబల్లి మండలం పెనుబల్లి రాతోని చెరువులో నీటి మట్టం పూర్తి స్థాయిలో తగ్గి అడుగంటి పోవడం తొ ఆయకట్టు రైతులు ఆందోళన చెందు తున్నారు,ఇ ఏడాది జూన్, జులై నెలల్లో వర్షాలుపడక పోవడంతో రాతోని చెరువుకు చుక్క నీరు రాకపోవడంతో చెరువులోని నీటి మట్టం పూర్తి స్థాయిలో తగ్గిపోయింది, నారుమళ్లకు నీ రుపెట్టే సమయానికి రాతోని రెండవ తూముకు చెరువు నీరు అందక తూము పారుదల ఆగి పోయింది,దింతో నారుమళ్ళకు నీరుఅందకతూము కింద రైతులు ఆందోళన చెందు తున్నారు, రాతోని చెరువులో మే నెలలో సుమారు ఐదు నుండి ఏడు అడుగుల నీటి మట్టం ఉన్నప్పటికీ చెరువు మొదటి తూము లాకు పూర్తి స్థాయిలో ఎత్తి ఉండటం వలన నీరు మొత్తం వృధాగా బైటకు వెళ్లి పోయి ఇప్పుడు చెరువు ఎండి పోవడానికి కారణమైంది, అదే సమయంలో రైతులు నిండు ఎండాకాలం మే నెలలో తూములు ఎత్తి నీటిని బైటకు ఎందుకు వెళ్లగొడుతున్నారని, ఐబి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సంబంధిత అధికారులు వారికి ఏమీ తెలియనట్లు వ్యవహరించడం వలన మే నెలలో చెరువులో నిండుగా ఉండాల్సిన సాగు నీరు సుమారు నెలరోజుల పాటు ఎత్తిన తూముల గుండా నీరు వృధాగా పోయాయి, తూములు ఎత్తి ఉండటం వలన అడపాదడపా కురిసిన వర్షాలకు చెరువుకు వచ్చిన నీరు కూడా బయటికి వెళ్లిపోవడంతో ఇప్పుడు కనీసం నారు మళ్లను బ్రతికించుకునేందుకు కూడా గచ్చంతరం లేకుండా పోయింది, కాలం మొఖం చాటేయడంతోపాటు సంబంధిత ఐబి అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేడు రాతోనే చెరువులో పూర్తిస్థాయిలో నీటిమట్టం పడిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికైనా కాలం కలిసి రాకపోతే, సాగర్ నీళ్ళే రైతులకు బరోసా, ముందు చూపు లేకుండా మండే ఎండలు కాసే మే నెలలో పశువులకు, ఇటు చెరువులో నీరు లేకుండా ఐబి అధికారుల నిర్లక్ష్యం,అశ్రద్ధ మూలంగా రాథోని చెరువులో నీరువృధాగా పోయి చెరువు అడుగంటి పోయింది.



# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక**

**గుర్రంపోడు, జూలై 15 (జనంసాక్షి) :** జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్, పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో గణితం పై ప్రశ్నలను అడిగి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అందించే భోజనం పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. భోజనం,పారిశుధ్య లోపం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భోజనం,పారిశుధ్యం ఈ రెండు అంశాలపై పూర్తి శ్రద్ధ నిబద్ధతతో పనిచేయాలని, వంట గదులు, డైనింగ్ తో పాటు, పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం భవిత కేంద్రాలకు సరఫరా చేసిన ఆట వస్తువులు ,ఇతర సామాగ్రిని పరిశీలించి సంబంధిత స్టాక్ రిజిస్టర్ లో కేంద్రం ఇన్చార్జిగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి పై వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. భూ భారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, గుర్రంపోడు మండల ప్రత్యేక అధికారి , జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి ,డీఈఓ బిక్షపతి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ యాదగిరి,డి ఈ పరమేష్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేక అధికారి విజయశ్రీ, ఇతర అధికారులు ఉన్నారు.



# రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే అధికారం

- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచందర్ రావు**

**కోదాడ, జూలై 15 (జనం సాక్షి) :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచందర్ రావు అన్నారు. 2014 నుంచి భారతదేశ ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ విద్య, వైద్య, రక్షణ, ఆర్థిక సాంకేతిక రంగాలలో రికార్డు స్థాయిలో అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని స్పష్టం చేశారు. కోదాడ శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతం మమకారంతో బాధ్యత చేపట్టిన తొలి పర్యటన ఇదేనని పేర్కొన్నారు. ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణం జరిగిందన్నారు.. ఇక రైల్వే వ్యవస్థరోల్ మోడల్ గా రూపాంతరం చెందిందని 4 వందేమాతరం రైళ్లు నడుస్తున్నాయన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని అయితే ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామన్నారు. 56 దేశాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత మన దేశానికి దక్కుతుందన్నారు.. ప్రపంచ దేశాలలో మన దేశ ప్రతిష్ట పతాక స్థాయిలో ఉందని నాలుగుముస్లిం దేశాలలో మన ప్రధాని మోడీ అత్యున్నత పురస్కారం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.. కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడముతో ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన ఘనత మన దేశానికి దక్కుతుంది అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో విమానాలు సబ్ మెరైన్లు, ఆయుధ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవటమే కాక ఇతర దేశాలకు సరఫరా చేసే స్థాయికి మన దేశం ఎదిగిందంటే అందుకు బిజెపి ప్రభుత్వమే కారణమన్నారు.. ప్రపంచంలో నాలుగవ ఆర్థిక పరిపుష్టి గల దేశంగా ఎదిగింది అన్నారు. బిజెపి నేతృత్వంలో.. 2047 కల్లా భారతదేశ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు... విద్యార్థి దశ నుంచి ఇప్పటివరకు తమ పార్టీ ఏ బాధ్యత అప్పగించినప్పటికీ నిబద్ధతగా పనిచేశానని.. నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటమే నాయకత్వ లక్షణం అన్నారు. దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం వివాదాలు సృష్టించటం. దాడులు చేయటం కాదని రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని.. పార్టీ తమకుఅదే నేర్పిందన్నారు.. ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ శత్రువుల కారని వ్యక్తిగత దూషణ సరికాదన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటుతామన్నారు.. ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం పరిరవిల్లుతుందని.. ఈ అంశంపై ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు.. సమాజంలో జరుగుతున్న అంశాలలో సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంతో ఏది వాస్తవమో తెలుసుకునే పరిస్థితి లేదని.. సామాజిక మాధ్యమాలు స్వీయ నియంత్రణ పాటించి వాస్తవాలను ప్రజలకు స్పష్టీకరించాలని హితవు పలికారు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పాండురంగారావు తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచంద్రరావును పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు,బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు,చల్లా శ్రీలత రెడ్డి, మల్లెబోయిన అంజి యాదవ్,అక్కిరాజు యశ్వంత్, వెంకటరామయ్య, జుట్టు కొండ సత్యనారాయణ సులోచన, కనగాల నారాయణ,నాగాచారి,డాక్టర్ రంగాచారి, డాక్టర్ రాఘవరావు, బొలిశెట్టి కృష్ణయ్య,కిట్టు న్యాయవాది, ఎస్ ఆర్ కె మూర్తి ,మేకల వెంకట్రావు, నీల సత్యనారాయణ. పందిరి నాగిరెడ్డి ఏం సైదేశ్వర రావు.చెన్నకేశవరావు బిజెపి నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ



**బెజ్జంకి, జూలై 15 (జనం సాక్షి) :** మండలంలోని వీరాపూర్,బెజ్జంకి అంగన్వాడి,కస్తూరిబా గాంధీ విద్యాలయం,ప్రభుత్వ ఆసుపత్రి కేంద్రాలను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్,భారతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు,పిల్లలకు ఎలాంటి ఆహారం అందించాలని అవగాహన లేదు అని గుర్తించారు. పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు అందించే గుడ్లు సరైన పరిమాణం లేకుండా సుమారు 30 నుంచి 40 శాతం గుడ్లు చాలా చిన్నవిగా ఉండటం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్,భారతి అసహనాన్ని వ్యక్తం చేసారు. అనంతరం ఓరుగంటి ఆనంద్ సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి గుడ్లను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ పట్ల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ పేరును బ్లాక్ లిస్టులో పెట్టి తిరిగి మంచి గుడ్లను సప్లై చేసేవిధంగా చర్యలు తీసుకొని కమీషన్ కార్యాలయానికి నివేదికను అందించాలని ఆదేశించారు. అనంతరం ఆహార భద్రతా చట్టం మీద అవగాహన కల్పించారు. చిన్న పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసి గర్భిణీ స్త్రీలకు,డెలివరీ అయిన స్త్రీలకు,చిన్నపిల్లల కు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు అని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ చంద్ర శేఖర్,మండల విద్యాధికారి మహతి లక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# వరుస నష్టాలకు బ్రేక్

## రూ.3,859.81 కోట్లు

### మొత్తం రుణం చెల్లించిన రాంకీ ఇన్‌ఫ్రా



**జనంసాక్షి:**రుణదాతలతో పునర్నిర్మాణ నిష్క్రమణ ఒప్పందాన్ని (రీస్ట్రక్చరింగ్ ఎగ్జిట్ అగ్రిమెంట్) అమలు చేసిన అతి కొద్ది భారతీయ కంపెనీల్లో రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఒకటిగా నిలిచిందని సంస్థ తెలిపింది.దాంతో తమ కార్పొరేట్ ప్రయాణంలో అతి ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నట్లు చెప్పింది. జూన్ 12, 2015న టర్మ్ లోన్‌లు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు రెండూ కలిపి మొత్తంగా రూ.3,859.81 కోట్ల రుణాన్ని పునర్వ్యవస్థీకరణ ఒప్పందం (ఆర్ఏ) అమలులో భాగంగా పూర్తి చెల్లించాలని నిర్ణయించింది. దాంతో రీస్ట్రక్చర్ చేసిన టర్మ్ లోన్‌లను జూన్ 2019 నాటికి పూర్తిగా తిరిగి చెల్లించింది.అనంతరం జులై 11, 2025న రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దాని రుణదాతలకు అధికారికంగా ఆర్ఈఏను పూర్తిగా అమలు చేసినట్లు ప్రకటించింది. ఫలితంగా అన్ని వర్కింగ్ క్యాపిటల్ సదుపాయాలను ఇప్పుడు రుణదాతలు రెగ్యులర్, స్టాండర్డ్‌గా వర్గీకరించారు. ఇది కంపెనీ స్థిరమైన, మెరుగైన ఆర్థిక నిర్వహణను ప్రతిబింబిస్తుందని సంస్థ పేర్కొంది. ఎటువంటి టర్మ్‌లోన్లు పెండింగ్ లేకపోవడం, పునర్నిర్మాణ చట్రం నుంచి విజయవంతంగా నిష్క్రమించడంతో రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రెడిట్ రేటింగ్‌లు, అంతర్గత బ్యాంక్ అసెస్‌మెంట్‌లను మెరుగుపరచుకుందని తెలిపింది. తద్వారా దాని మొత్తం ఆర్థిక ప్రొఫైల్‌ను బలోపేతం చేసుకుంది.రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ వై.ఆర్. నాగరాజా మాట్లాడుతూ..'ఆర్ఈఏను అమలు చేయడం కంపెనీ అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది సంస్థ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది. వేగంగా విస్తరిస్తున్న పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాల మార్కెట్‌లో వ్యూహాత్మక లక్ష్యాలను కొనసాగించేందుకు తోడ్పాటు అందిస్తుంది' అన్నారు.

### నాలుగో రోజు లాభాల్లో ముగిసిన సూచీలు

**జనంసాక్షి:**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠానికి చేరడం వంటి కారణాలు పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి.దీంతో నాలుగు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఆటో ఇండెక్స్ ఒకటిన్నర శాతం మేర లాభపడగా.. ఫార్మా, హెల్త్ కేర్ సూచీలు ఒక శాతం మేర పెరిగాయి.సెన్సెక్స్ ఉదయం



82,233.16 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,253.46) స్వల్ప నష్టాల్లో ప్రారంభమయ్యాయి. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల బాట పట్టిన సూచీ.. ఇంట్రాడేలో 82,743.62 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 317.45 పాయింట్ల లాభంతో 82,570.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 113.50 పాయింట్ల లాభంతో 25,195.80 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు రాణించాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.99 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,374 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



### పీఎస్‌యూ టెల్కోలకు లైన్ క్లియర్

**జనంసాక్షి:**పీఎస్‌యూ టెలికం దిగ్గజాలు బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్, ఐటీఐలకు మద్దతుగా అత్యున్నత కమిటీ మార్గదర్శకాలకు తెరతీసింది. దీంతో వేలం లేకుండానే ఇతర ప్రభుత్వ రంగ కంపెనీలకు మిగులు భూమి, భవనాలను బదిలీ చేసేందుకు వీలు చిక్కనుంది.గత నెలలో సమావేశమైన సెక్రటరీల కమిటీ ఈ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది.టెలికం పీఎస్‌యూ సంస్థల ఆస్తులను సొంతం చేసుకోవాలనుకునే ఇతర ప్రభుత్వ రంగ కంపెనీలు సంబంధిత అనుమతులతోపాటు ఆసక్తి వ్యక్తీకరణ బిడ్‌ను దాఖలు చేయవలసి ఉంటుంది. అంతేకాకుండా క్లెయిమ్‌ను రిజిస్టర్ చేసుకునేందుకు ఆస్తుల సంకేత విలువలో 2 శాతం సొమ్మును డిపాజిట్ చేయవలసి ఉంటుంది. ఆయా ఆస్తుల మానిటైజేషన్‌కు సంబంధిత వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్ వెలువడిన 90 రోజుల్లోగా వీటిని పూర్తి చేయవలసి ఉంటుంది.కేంద్ర ప్రభుత్వ సంస్థలకు తొలి ప్రాధాన్యతా హక్కును వినియోగించుకునే వీలుంటుంది.

### ఓలా ఎలక్ట్రిక్, టాటా టెక్నాలజీస్ త్రైమాసిక ఫలితాలు

**జనంసాక్షి:**ద్విచక్ర ఈవీల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) తొలి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. త్రైమాసికవారీగా ఏప్రిల్-జూన్(క్యూ1)లో మొత్తం ఆదాయం 36 శాతం ఎగసి రూ.828 కోట్లను తాకింది. గతేడాది(2024-25) చివరి త్రైమాసికం(జనవరి-మార్చి)లో కేవలం రూ. 611 కోట్ల టర్నోవర్ నమోదైంది. ఈ కాలంలో 33 శాతం వృద్ధితో 68,192 వాహనాలను డెలివరీ చేసింది. గత క్యూ4లో 51,375 యూనిట్లను డెలివరీ చేసింది. ఆటో బిజినెస్ జూన్‌లో సానుకూల నిర్వహణ లాభం(ఇబిటా)స్థాయికి చేరినట్లు కంపెనీ తెలియజేసింది. ఇందుకు బలపడిన స్థూల మార్జిన్లు దోహదపడినట్లు వెల్లడించింది.ప్రాజెక్ట్ లక్ష్యనిర్వహణ సామర్థ్యాలను భారీగా మెరుగుపరచినట్లు పేర్కొంది. దీంతో నెలవారీ ఆటో నిర్వహణ వ్యయాలు రూ. 178 కోట్ల నుంచి రూ. 105 కోట్లకు తగ్గినట్లు వివరించింది. కన్సాలిడేటెడ్ నిర్వహణ వ్యయాలు ప్రస్తుతం నెలకు రూ. 150 కోట్లు చొప్పున నమోదవుతున్నట్లు తెలియజేసింది. ఈ ఏడాది 3,25,000-3,75,000 వాహనాలు విక్రయించగలమని అంచనా వేసింది. తద్వారా రూ. 4,200-4,700 కోట్ల ఆదాయం సాధించనున్నట్లు అభిప్రాయపడింది. రెండో త్రైమాసికం(జులై-సెప్టెంబర్) నుంచి సానుకూల ఇబిటాను కొనసాగించే వీలున్నట్లు తెలియజేసింది. కొత్తగా విడుదల చేసిన జెన్ 3 స్కూటర్లు క్యూ1 విక్రయాలలో 80 శాతం వాటా ఆక్రమించినట్లు వెల్లడించింది. రోడ్‌స్టెర్ ఎక్స్ మోటార్‌సైకిళ్లు దేశవ్యాప్తంగా 200 స్టోర్లలో అందుబాటులోకిరాగా.. రానున్న పండుగల సీజన్‌లో అమ్మకాలు పుంజుకోనున్నట్లు ఆశిస్తోంది.

**క్యూ1లో రూ. 170 కోట్లు**

సాఫ్ట్‌వేర్ సేవల కంపెనీ టాటా టెక్నాలజీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) తొలి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన ఏప్రిల్-జూన్(క్యూ1)లో నికర లాభం 5 శాతం పుంజుకుని రూ.170 కోట్లను అధిగమించింది. గతేడాది(2024-25) ఇదే కాలంలో రూ.162 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం స్వల్పంగా నీరసించి రూ.1,244 కోట్లకు పరిమితమైంది. గత క్యూ1లో రూ.1,269 కోట్ల టర్నోవర్ నమోదైంది. అయితే మొత్తం వ్యయాలు రూ. 1,072 కోట్ల నుంచి రూ. 1,080 కోట్లకు నామమాత్రంగా పెరిగాయి. క్యూ1ను అప్రమత్తంగా ప్రారంభించినప్పటికీ క్లయింట్లు కంపెనీపట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నట్లు సీఈవో, ఎండీ వారెన్ హారిస్ పేర్కొన్నారు. వెరసి దీర్ఘకాలిక కట్టుబాట్లయిన ప్రొడక్ట్ ఇన్నోవేషన్, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్‌ను కొనసాగించనున్నట్లు తెలియజేశారు. దీంతో ఆరు వ్యూహాత్మక డీల్స్ కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.10 | ₹ 5.12 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 91,450 (22 క్యారెట్లు) | ₹ 99,770 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,25,000

### విశాఖలో జియో నెం.1

#### మెరుగైన నెట్‌వర్క్‌గా సేవలు

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న టెలికాం ఆపరేటర్‌గా రిలయన్స్ జియో నిలిచింది. కీలకమైన వాయిస్, డేటా పనితీరులో ఇతర టెల్కోలను వెనక్కి నెట్టింది.నగరంలో ఇటీవల ట్రాయ్ నిర్వహించిన ఇండిపెండెంట్ డ్రైవ్ టెస్ట్ (ఐడీటీ)లో జియో తన బలమైన మొబైల్ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని నిరూపించుకుంది.



మిలియన్ల మంది వినియోగదారులకు అత్యుత్తమ డిజిటల్ సేవలను అందించడంలో తన ప్రత్యేకతను మరోసారి చాటుకుంది.ట్రాయ్ నివేదిక ప్రకారం రిలయన్స్ జియో తన 4జీ నెట్‌వర్క్‌లో 204.91 ఎంబీపీఎస్ సగటు డౌన్‌లోడ్ వేగాన్ని నమోదు చేసింది. ఇది నగరంలోని అన్ని ఆపరేటర్లలో అత్యధికం. ఈ అసాధారణ పనితీరు వల్ల జియో కస్టమర్‌లు గరిష్ట వినియోగ సమయాల్లో కూడా వేగవంతమైన వీడియో స్ట్రీమింగ్, ఆన్‌లైన్ గేమింగ్, వేగవంతమైన యాప్ డౌన్‌లోడ్‌లు, అంతరాయం లేని బ్రౌజింగ్‌ను ఆస్వాదించేలా చేస్తుంది.మరోవైపు వాయిస్ సేవల్లోనూ జియో పనితీరు అంతే బలంగా ఉంది. జియో సేవలు అధిక కాల్ సెటప్ సక్సెస్ రేటు, తక్కువ కాల్ సెటప్ సమయం, జీరో కాల్ డ్రాప్ రేటుతోపాటు మెరుగైన వాయిస్ స్పష్టత అందిస్తున్నాయని ట్రాయ్ నివేదిక సూచిస్తోంది. విశాఖపట్నం అంతటా విస్తృత ప్రాంతాన్ని కవర్ చేసిన ఈ డ్రైవ్ టెస్ట్ ఫలితాలు జియోను అత్యుత్తమ ఆపరేటర్‌గా నిలబెట్టాయి. హెచ్‌డీ కంటెంట్‌ను స్ట్రీమింగ్ చేసినా, హెచ్‌డీ-నాణ్యత వాయిస్ కాల్‌లు చేసినా లేదా రియల్ టైమ్ అప్లికేషన్‌లను యాక్సెస్ చేసినా ఎలాంటి అవాంతరాలు లేవని తేలింది.

### విదేశీ విస్తరణలో హీరో మోటోకార్ప్

ద్విచక్ర వాహనాల తయారీ దిగ్గజం హీరో మోటోకార్ప్ అంతర్జాతీయంగా కార్యకలాపాలను మరింతగా విస్తరించడంపై దృష్టి పెడుతోంది. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ద్వితీయార్థంలో జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, బ్రిటన్ మార్కెట్లలోకి అడుగు పెట్టే ప్రణాళికల్లో ఉంది.2024-25 వార్షిక నివేదికలో షేర్‌హోల్డర్లను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో కంపెనీ చైర్మన్ పవన్ ముంజాల్ ఈ విషయాలు తెలిపారు.హీరో ఫర్ స్టార్టప్స్ తదితర సొంత వేదికల ద్వారా కొత్త తరం ఎంట్రప్రెన్యూర్లను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. కొత్త ఉత్పత్తులు, సేవలపై పరిశోధనలు సాగించేందుకు, వాటిని అభివృద్ధి చేసేందుకు అవసరమైన తోడ్పాటు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దక్షిణాసియా నుంచి లాటిన్ అమెరికా వరకు అంతర్జాతీయ మార్కెట్లలో 2024-25లో 43 శాతం వార్షిక వృద్ధి సాధించినట్లు ముంజాల్ వివరించారు. రిటైల్‌లో వ్యూహాత్మక విస్తరణతో ఎలక్ట్రిక్ స్కూటర్ విడా అమ్మకాలు 200 శాతం పెరిగాయని చెప్పారు.

# సైబర్ మోసాలకు చెక్..

### నేరగాళ్లకు బలికాకుండా ఉండేందుకు 5 జాగ్రత్తలు

**జనంసాక్షి:**దేశవ్యాప్తంగా కోట్లాది మందికి రోజువారీ లావాదేవీలను డిజిటల్ చెల్లింపులు సులభతరం చేశాయి. వాడకం పెరిగే కొద్దీ, డిజిటల్ చెల్లింపుల భద్రత పట్ల వినియోగదారుల్లో అవగాహన కూడా పెరగాల్సి ఉంది.సురక్షితమైన చెల్లింపు విధానాలను పాటించడం పెద్ద కష్టమేమీ కాదు. ఇవి వినియోగదారులకు డిజిటల్ భద్రతను అందిస్తాయి. డిజిటల్ చెల్లింపులను సురక్షితంగా జరిపేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 5 జాగ్రత్తలను సూచిస్తోంది. లావాదేవీ ముందే సరిచూసుకోవడం..ఏదైనా డిజిటల్ పేమెంట్ చేసేటప్పుడు స్క్రీన్‌పైన కనిపించే పేరును తప్పకుండా తనిఖీ చేయాలి. మీరు ఎవరికైతే డబ్బు పంపిస్తున్నారో వారి పేరే స్క్రీన్ మీద ఉందో లేదో నిర్ధారించుకోవాలి. దీనికి పెద్దగా సమయం కూడా పట్టదు. తొందరపడి పొరపాట్లు చేయకుండా జాగ్రత్త పడాలి.



**ఆథరైజ్డ్ యాప్‌లు, వెబ్‌సైట్లే వాడేలా..**
ఎప్పుడూ అధికారిక యాప్‌లు లేదా వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే చెల్లింపులు జరపాలి. తెలియని వారు, లేదా మరేదైనా వెబ్‌సైట్‌లో సూచించిన విధంగా లింకుల ద్వారా యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ చేసి లావాదేవీలు చేయవద్దు.

**గోప్యంగా ఓటీపీ:**యూపీఐ పిన్ లేదా మెయిల్, ఫోన్‌కు వచ్చే ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్), లేదా బ్యాంక్ వివరాలు అత్యంత గోప్యమైనవని గమనించాలి. ఈ వివరాలు బ్యాంకువారు కూడా అడగరని గుర్తించాలి. బ్యాంక్ నుండి కాల్ చేస్తున్నాం, లేదా పోలీసులం, లేదంటే ప్రభుత్వ కార్యాలయానికి చెందినవారం అని ఎవరైనా ఆయా వివరాలు అడిగితే స్కామర్లని వెంటనే తెలుసుకుని ఫిర్యాదు చేయాల్సి.

**హడావిడి పేమెంట్లు వద్దు..:**వెంటనే పేమెంట్ చేయాలని లేదా మీ వివరాలను అత్యవసరంగా ఇవ్వాలని ఎవరైనా మిమ్మల్ని తొందరపెడితే కంగారుపడకండి. కాస్త సమయం తీసుకోండి. ఒకటికి రెండుసార్లు సరిచూసుకోండి. అవసరమైతే వారికి తిరిగి కాల్ చేస్తానని చెప్పండి. మీకు కావాల్సినంత సమయం తీసుకోవడంలో ఎటువంటి తప్పు లేదు.

**పేమెంట్ అలర్ట్‌లను ఆన్ చేసుకోవడం..**
మీరు చేసే చెల్లింపులకు సంబంధించిన ఎస్ఎంఎస్, యాప్ నోటిఫికేషన్‌లను ఎప్పుడూ ఆన్ చేసి ఉంచండి. ప్రతి అలర్ట్‌ను జాగ్రత్తగా . ఏదైనా తేడాగా అనిపిస్తే వెంటనే మీ బ్యాంక్ లేదా పేమెంట్ యాప్‌ను సంప్రదించండి.

### మొన్న రూ.800 కోట్లు.. ఇప్పుడు రూ.1600 కోట్లు




**జనంసాక్షి:**ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటలిజెన్స్(ఏజీఐ)ను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్(ఎంఎస్ఎల్)లో పని చేసేందుకు మెటా కళ్లు చెదిరిపోయే ప్యాకేజీలను ప్రకటిస్తోంది.యాపిల్, ఓపెన్‌ఏఐ, గూగుల్ డీప్‌మైండ్, ఆంత్రోపిక్..వంటి ప్రముఖ సంస్థలకు చెందిన ప్రపంచంలోని టాప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకులను ఆకర్షించడమే లక్ష్యంగా రూ.800 కోట్ల నుంచి రూ.1,600 కోట్ల పరిహార ప్యాకేజీలను అందిస్తోంది.ఇటీవల మెటాలో చేరిన యాపిల్‌కు చెందిన రుమింగ్ పాంగ్‌కు రూ.1,600 కోట్లు (సుమారు 200 మిలియన్ డాలర్లు) పరిహార ప్యాకేజీని ఆఫర్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. మెటా మాజీ ఓపెన్‌ఏఐ పరిశోధకుడు త్రపిత్ బన్సాల్‌కు రూ.800 కోట్లు (100 మిలియన్ డాలర్లు) ఆఫర్ చేసినట్లు తెలిసింది. కంపెనీ 'ఓ-సిరీస్' మోడళ్లను సృష్టించడంలో బన్సాల్ ప్రముఖ పాత్ర పోషించారు. మెటా ఈ ప్యాకేజీలను ధ్రువీకరించనప్పటికీ వేతనం, పరిహార బోనస్‌లు, స్టాక్ గ్రాంట్లు కలిపి కొన్ని కంపెనీల సీఈఓలు సంపాదించే వేతనంతో సమానంగా, అంతకుమించి ఉన్నాయని తెలుస్తుంది.గూగుల్, ఎక్స్, మెటా, ఓపెన్‌ఏఐ.. వంటి ప్రధాన కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా జనరేటివ్ ఏఐ మోడళ్లను సృష్టిస్తున్నాయి. ఈ సంస్థల మధ్య పోటీ తీవ్రతరం అవుతుంది. దాంతో తోటివారికంటే ఓ అడుగు ముందుండాలనే భావనతో కంపెనీ ఏఐ నైపుణ్యాలున్నవారికి భారీ ప్యాకేజీలు ప్రకటిస్తున్నాయి. కృత్రిమ మేధస్సుపై ఆధిపత్యం చెలాయించే రేసులో భాగంగా మెటా కీలక ప్రచారం ప్రారంభించినట్లు ఇటీవల కొన్ని సంస్థలు తెలుపుతున్నాయి. ఈ విభాగంలో అగ్రశ్రేణి ఏఐ ప్రతిభావంతులను ఆకర్షించేందుకు భారీ ప్యాకేజీ ప్రకటిస్తున్నట్లు తెలుస్తుంది. మెరుగైన ఏఐ నైపుణ్యాలున్న ఎక్స్‌పర్ట్‌లకు ఎంత ప్యాకేజీ చెల్లించేందుకైనా వెనుకాడడం లేదని సమాచారం.

### ట్రంప్ సర్కార్‌కు భారీ ఊరట..

#### ఆ దేశ విద్యాశాఖను రద్దుచేసే ప్రక్రియను కొనసాగింపుకు గ్రీన్ సిగ్నల్

#### ఆ 1,400 మంది తొలగింపునకు లైన్ క్లియర్

తీవ్ర ఉత్కంఠ నడుమ.. అమెరికా సుప్రీం కోర్టులో ట్రంప్ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. ఆ దేశ విద్యాశాఖను రద్దు చేసే ప్రక్రియను కొనసాగించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.దీంతో ఆ శాఖకు సంబంధించిన 1,400 మంది ఉద్యోగులను తొలగించే ప్రక్రియను ముమ్మరం చేయనున్నారు.ఎన్నికల ప్రచారం నుంచే విద్యాశాఖను మూసివేయాలని ట్రంప్ భావిస్తూ వస్తున్నారు. మార్చి 11వ తేదీన విద్యాశాఖలో సగానికి పైగా ఉద్యోగుల భారం తగ్గించుకోనున్నట్లు కార్యదర్శి లిండా మెక్ మహెూన్ ప్రకటించారు. దీనికి కొనసాగింపుగా.. 21వ తేదీన విద్యాశాఖ మూసివేత ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు.నాలుగు దశాబ్దాలుగా భారీగా ఖర్చు చేస్తున్నా అమెరికాలో విద్యా ప్రమాణాలు మెరుగుపడటం లేదని, ఇంకా యూరప్ దేశాలు.. చైనా కంటే వెనుకబడే ఉన్నామని, కాబట్టే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిం దని వెల్లడించారాయన. అయితే.. విద్యార్థులకు ఫీజుల రాయి తీలు, కొన్ని ముఖ్యమైన పథకాలు మాత్రం కొనసాగిస్తామని అన్నారాయన.మార్చి-మే మధ్యలో.. మొత్తం 1,400 మంది ఉద్యోగులను విధుల్లోంచి తొలగించారు. ఇది మొత్తం ఉద్యోగుల్లో సగానికి సగం. మిగతా సగాన్ని పెయిడ్ లీవ్‌లో ఉంచి.. ఇతర విభాగాల్లోకి సర్దుబాట చేయడం ముమ్మరం చేశారు. ఈలోపు ట్రంప్ ప్రభుత్వ నిర్ణయంపై డెమొక్రట్స్‌తో పాటు మసాచుసెట్స్ పబ్లిక్? స్కూల్ సిస్టమ్స్ యూనియన్స్ పిటిషన్లు వేశాయి.అయితే మే 22వ తేదీన బోస్టన్ ఫెడరల్ కోర్టు ఉద్యోగుల తొలగింపును నిలిపివేయాలని ఆదేశించింది. తొలగించిన వాళ్లను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాల్సిందేనని జడ్జి యోంగ్ జోన్ ఆదేశించారు. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ యూఎస్ సర్క్యూట్ కోర్టు(బోస్టన్)ను ట్రంప్ ప్రభుత్వం ఆశ్రయించింది

### జిన్‌పింగ్‌తో జైశంకర్ భేటీ..


మధ్య సంబంధాలు దెబ్బతిన్న తర్వాత జైశంకర్ మంగళవారం తొలిసారి చైనాలో పర్యటించారు. జిన్‌పింగ్‌తో సమావేశానికి సంబంధించిన ఒక ఫొటోను జైశంకర్ 'ఎక్స్'లో పంచుకుంటూ, భారత్- చైనా ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిపై జిన్‌పింగ్‌తో మాట్లాడానని, దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియజేశారని తెలిపారు. జిన్‌పింగ్‌ను జైశంకర్ కలిసినప్పుడు ఆయనతోపాటు ఎస్‌సీఓ సభ్య దేశాల ప్రతినిధులు కూడా ఉన్నారు. 2020లో ఎల్ఏసీ వెంబడి గాల్వాన్ లోయలో తలెత్తిన ఘర్షణల కారణంగా సరిహద్దు ఉద్రిక్తతలు తలెత్తాయి. జైశంకర్ బీజింగ్‌లో చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌ను కలుసుకున్నారు. భారత్- చైనాల మధ్య చర్చలు జరగాలని కోరారు. గత సంవత్సరం అక్టోబర్ నుంచి భారత్- చైనాల మధ్య సంబంధాలు గణనీయంగా మెరుగుపడుతూ వస్తున్నాయి.

# ఆర్కిటిక్‌పై మాదంటే మాదే..

#### గుత్తాధిపత్యం చలాయిస్తున్న అమెరికా,రష్యా, చైనా, బ్రిటన్

#### పర్యావరణానికి ముప్పుగా వాతావరణ మార్పులు

భూమి ఎగువ భాగమైన ఉత్తర ధ్రువంలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. అర్కిటిక్‌పై నియంత్రణ కోసం గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రష్యా ఆర్కిటిక్‌లోని తన సైనిక స్థావరాలను ఆధునీకరిస్తోంది. ఇంకోవైపు చైనా ఐస్ బ్రేకర్లు అక్కడ సరికొత్త మార్గాలు తెరుస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత శీతల ప్రాంతమైన అర్కిటిక్ కోసం పెద్ద దేశాల మధ్య ముదురుతున్న ఈపోటీ ప్రపంచ భద్రతకే పెను ముప్పుగా మారుతోంది.ఆర్కిటిక్‌పై పట్టు కోసం అగ్రరాజ్యాల మధ్య ఈ పోటీ ఎందుకో అర్థం కావాలంటే ఆ ప్రాంతాన్ని భూగోళం పై నుంచి చూసి అర్థం చేసుకోవాలి. ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభంలో గ్రీన్‌ల్యాండ్‌కు ఉత్తరాన ఉన్న మారుమూల ప్రాంతంలో థూలే అనే ప్రదేశంలో అమెరికా ఒక




ముఖ్యమైన స్థావరాన్ని ఏర్పాటు చేసింది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినా ఆ ప్రదేశ ప్రాముఖ్యత తగ్గలేదు. గ్రీన్‌లాండ్ ఇప్పటికీ డెన్మార్క్‌లో భాగంగా ఆధీనంలోనే ఉంది. దాన్ని తన నియంత్రణలోకి తెచ్చుకోవాలని అమెరికా ఎప్పటినుంచో యోచిస్తోంది. ట్రంప్ రెండోసారి గద్దెనెక్కాక ఈ ప్రయత్నాలు మరింత వేగవంతం చేశారు. అమెరికా రక్షణకోసం గోల్డెన్ డోమ్ వ్యవస్థను ఇటీవలే అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించారు. ఇలాంటి వ్యవస్థకు ముందస్తు హెచ్చరిక సైట్లు చాలా ముఖ్యమైనవి. అలా రక్షణ, దాడి రెండింటికీ పనిచేసే స్థావరంగా గ్రీన్‌లాండ్‌ను అమెరికా చూస్తోంది. ఇది చాలాకాలంగా రష్యాకు ఆందోళన కలిగిస్తోంది. అమెరికా ఏదైనా ముందడుగు వేస్తే అత్యంత ప్రభావితమయ్యేది రష్యానే. రష్యా భూభాగంలో ఐదో వంతు ఆర్కిటిక్‌లో ఉంది. ఇక ఆ దేశ తీరప్రాంతంలో సగానికి పైగా ఆర్కిటిక్ వెంబడే ఉంది. అందుకే అర్కిటిక్‌లో రష్యా కొన్నేళ్లుగా ఇబ్బడిముబ్బడిగా పెట్టుబడులు పెడుతోంది.నాగూర్‌స్కోయ్ వంటి ట్కతన వైమానిక స్థావరాలను యుద్ధ ప్రాతిపదికన ఆధునీకరిస్తోంది. ప్రచ్ఛన్న యుద్ధకాలం నుంచే నిర్వహిస్తున్న ఆ స్థావరాలను భారీ విమానాలను కూడా ఆపరేట్ చేయగలిగేలా తీర్చిదిద్దుతోంది. రష్యా అణు జలాంతర్గామి దళంలో ఎక్కువ భాగం కోలా ద్వీపకల్పంలో ఉంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యర్థిపై దాడికి వీలుగా వాటిని ఆర్కిటిక్‌లో మంచు కింద నిలిపి ఉంచుతుంది.ఇటు అమెరికా, అటు రష్యా చేస్తున్న ఈ ప్రయత్నాలు నాటో కూటమిలోని యూరప్ దేశాలను భయపెడుతున్నాయి. దాంతో ఈ ఉద్రిక్తతలను తగ్గించడంపై నార్వే దృష్టి పెటింది. ఆర్కిటిక్‌లో మరో కీలక ప్రాంతం స్వాల్బార్డ్ దీవులు. వాటిని నార్వే నియంత్రిస్తుంది. అయినా రష్యాతో సహా అనేక దేశాలు అక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్ మధ్య ఖాళీ ప్రదేశం కూడా కీలకమే. అట్లాంటిక్‌ను చేరుకోవడానికి రష్యన్ ఉత్తరాది నౌకాదళం ఈ జలాలను దాటాల్సి ఉంటుంది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ యు-బోట్లను ఎదుర్కోవడానికి గ్రీన్‌లాండ్‌లో అమెరికా సైనిక స్థావరాన్ని స్థాపించడానికి ఈ జల సంధే కారణం.

**రేసులోకి బ్రిటన్**

ఇటీవలి కాలంలో బ్రిటన్ కూడా ఆర్కిటిక్‌పై దృష్టి పెట్టింది. విదేశాంగ మంత్రి డేవిడ్ లామీ మే చివరలో ఆర్కిటిక్‌ను సందర్శించారు. అక్కడ శత్రు కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడానికి ఐస్‌లాండ్‌తో కలిసి ఉమ్మడి పథకాన్ని ప్రకటించారు. రష్యన్ జలాంతర్గాములు, పడవలను ఆచూకీ కనిపెట్టడమే లక్ష్యంగా దీన్ని రూపొందించారు. కానీ జలాంతర్గాములు, సముద్ర గస్తీ, వైమానిక ముందస్తు హెచ్చరిక విమానాలు బ్రిటన్ లేని నేపథ్యంలో ఈ యత్నాలేవీ ఫలించేలా లేవు.

ఇక ఆర్కిటిక్‌కు చాలా దూరంలో ఉన్న చైనా, తనను తాను ఆ ప్రాంతానికి అతి సమీప దేశంగా చెప్పుకుంటోంది. ఇటీవలి కాలంలో అక్కడ దూకుడు పెంచింది. అక్కడ మంచు విపరీతంగా కరగడం వల్ల ఉత్తరాది అంతటా కొత్త వాణిజ్య మార్గం ఏర్పడుతుండటం చైనాకు బాగా కలిసొస్తోంది. సూయజ్ కాల్వతో పోలిస్తే ఈ మార్గం దానికి బాగా అనుకూలం. అక్కడ విద్యుత్తు ప్రాజెక్ట్ ఏర్పాటుకూ చైనా ప్రయత్నిస్తోంది. అక్కడ ఐస్‌బ్రేకర్ల సముదాయాన్ని వేగంగా విస్తరిస్తోంది. మైనింగ్ సంస్థలు, విద్యా పరిశోధనల మాటున ఆర్కిటిక్‌లో చైనా గూఢచారులు బిజీగా గడుపుతున్నారు. ఇవన్నీ అమెరికా, రష్యాల్లో ఆందోళన పెంచుతున్నాయి.

**డేంజర్ బెల్స్**

ఇలా ఆర్కిటిక్‌పై పట్టు కోసం ఏ దేశానికి ఆ దేశం చేస్తున్న ప్రయత్నాలు అక్కడ విపరీతమైన వాతావరణ మార్పులకు కారణమవుతున్నాయి. 2040 నాటికి వేసవిలో ఈ ప్రాంతంలో మంచు ఆనవాలే ఉండకపోవచ్చని ఒక అధ్యయనం ఇప్పటికే హెచ్చరించింది. ఇలా మంచు కరగడం వల్ల ఖనిజాలు, చేపలు, ఇతర సముద్ర సంపద కోసం పోటీ పెరుగుతుంది. మరోవైపు షిప్పింగ్‌కు దారులు పెరుగుతాయి. ఈ ఆర్థిక పోటీ పెద్ద దేశాల మధ్య మరిన్ని తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీయవచ్చు. రష్యా ఆర్థిక ఉత్పత్తిలో దాదాపు పదోవంతు ఆర్కిటిక్ సహజ వనరుల నుంచే వస్తుంది. అక్కడ మంచు విపరీతంగా కరుగుతుండటం రష్యా భద్రతను డోలాయమానంలో పడేస్తోంది.

# కరీంనగర్ నగర పాలక సంస్థలో అవినీతి

- స్మార్ట్ సిటీ పనుల పేరుతో దోపిడీ
- ఎల్ఆర్ఎస్ నిధుల దుర్వినియోగం
- అధికారుల అవినీతిపై చర్యలు తీసుకోవాలని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 15, (జనంసాక్షి):** కరీంనగర్ నగరపాలక సంస్థలో అవినీతి అధికారులను ప్రజలే ఊరికిచ్చి తరిమికొట్టాలని మాజీ మేయర్, మాజీ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగరపాలక సంస్థలో అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేశారు. కరీంనగర్ పట్టణంలో మూడు జంక్షన్ల నిర్మాణంలో స్టాండర్డ్ షెడ్యూల్డ్ రేట్ల ప్రకారం పనులు జరగలేదని, కొటేషన్ ఆధారంగా టెండర్లు నిర్వహించారని ఆరోపించారు. కాపువాడ జంక్షన్ ఫౌంటెన్ వైరింగ్ కోసం 17.5 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందని, బంగారు తీగలతో కూడా 10 లక్షలు అవ్వదని ఎద్దేవా చేశారు. స్మార్ట్ సిటీ పనుల పేరుతో అధికారులు ప్రజల రక్తాన్ని చీకి, రాక్షసుల్లా దోచుకున్నారని మండిపడ్డారు. లంచగొండి అధికారులపై ఎన్ని కేసులు పెట్టినా పట్టించుకోవడం లేదని, ప్రజలే వీరిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో సమస్యలు తారాస్థాయికి చేరాయని, కూపీ లాగితే డొంక కదులుతుందని, పెద్ద కుంభకోణం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ ప్రజలు అభివృద్ధి కోరుకుంటారే తప్ప అవినీతిని కాదని గుర్తు చేశారు. స్మార్ట్ సిటీ పనుల పేరిట వందల కోట్ల కుంభకోణం జరుగుతోందని, ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు చిన్న తప్పిదం చేస్తే కఠిన చర్యలు తీసుకునే అధికారులు, సాక్ష్యాలతో ఫిర్యాదులు చేసినా క్రిమినల్ కేసులు పెట్టడం లేదని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లను ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారని, జీఓ నెంబర్ 190 ప్రకారం 30% ఆదాయం సొంత డివిజన్ అభివృద్ధికి, 70% జంట డివిజన్లకు కేటాయించాలని ఉన్నప్పటికీ, ఈ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా అడిగితే ఎల్ఆర్ఎస్ లేదని, టెండర్ల వివరాలు చెప్పడం లేదని, నిధుల వివరణ అడిగితే లెక్కలు చెప్పడం లేదని మండిపడ్డారు. ప్రజల నుంచి వసూలు చేసిన ఎల్ఆర్ఎస్ నిధులను అభివృద్ధికి ఖర్చు చేయకుండా దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వర్షాకాలంలో మొక్కలు నాటడం, ఇంకుడు గుంతలు నిర్మించడం చేసేవారమని, కానీ ఇప్పుడు ఒక్క మొక్క కూడా నాటలేదని, అభివృద్ధి కార్యక్రమాలు గాలికి వదిలేశారని వాపోయారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లు అవినీతి అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ కోరారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, జులై 15, (జనంసాక్షి):** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రామగుండం మున్సిపల్ కార్యాలయం ముందు గల డివైడర్‌లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, ఆర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్ మొక్కలు నాటారు. సింగరేణి రామగుండం-1 ఏరియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి అడుగూ పచ్చదనం చేసేలా అందరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఆర్జీ-1 ఏరియా ఆధ్వర్యంలో 8.05 కిలోమీటర్ల పరిధిలో రామగుండం నగర సుందరీకరణ కోసం డివైడర్ల వెంట 8 నుండి 10 సంవత్సరాల వయస్సు గల 19,000 మొక్కలను 79 లక్షల రూపాయల ఖర్చుతో పూణే నుండి తీసుకొచ్చి నాటి, వాటిని సంరక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మొక్కలు అన్ని కాలాల్లో పూలతో ఆహ్లాదకరంగా ఉంటాయని, రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు వెంట బరి క్రేన్ సహాయంతో నాటుతున్నట్లు పేర్కొన్నారు. రామగుండం మున్సిపల్ కార్యాలయం నుండి 5 ఇంక్లైన్ చౌరస్తా వరకు, శ్రీనగర్ కాలనీ నుండి గంగానగర్ వరకు నగర సుందరీక రణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఏడాది 4 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు, ఇది అధిక ఉష్ణోగ్రతలను తగ్గించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు.
అదే విధంగా, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, ఆర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్ గోదావరి నది పరీవాహక ప్రాంతంలో సమ్మక్క, సారలమ్మ జాతర జరిగే ప్రాంతంలో అమ్మవారి దేవాలయాన్ని సందర్శించారు. సింగరేణి నిధులతో సుమారు 3.50 కోట్ల రూపాయలతో గోదావరి పుష్కర ఘాట్లు, సుందరమైన పార్క్, స్మృతి వనం స్మశానవాటిక అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని ఆహ్లాదకర వాతావరణంతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. సింగరేణి ఆర్జీ-1 ఏరియా సహకారంతో భక్తులకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం, స్నాన ఘాట్లు, ఆలయ పరిసరాల లైటింగ్, ఎత్తు పెంచడం వంటి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.
సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్ యాజమాన్యాల సహకారంతో ఈ పనులు నిర్వహిస్తున్నారని, భక్తులకు కనీస అవసరా లు కల్పించేందుకు తాత్కాలిక మౌలిక వసతులు సిద్ధం చేసి, కేటాయించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ నాయకు లు స్వామి, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, దీటి బాలరాజు, పొలసాని శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, తిప్పరపు శ్రీనివాస్, పాతిపెల్లి ఎల్లయ్య, సింగరేణి అధికారులు ఎస్ఓ టు జీఎం ఆంజనేయ ప్రసాద్, డీజీఎం ఫారెస్ట్ కరుణ, ఏరియా వర్క్‌షాప్ జితేందర్ సింగ్, డీజీఎం సివిల్ వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సమ్మక్క సారక్క జాతర ఆలయ కమిటీ సభ్యులు పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, జెక్కబోయిన కనకయ్య, మోహన్ రెడ్డి, బంగారు చిన్న రాజన్న, వెంకన్న, సాయిలు, జనగామ సాయిలు, ఆర్కుటి రాయమల్లు, రామచందర్, సుందర్ రాజు, ముదారి నగేష్, భూమయ్య, ఉదరి కనకయ్య, వెంకన్న, ఆశలు, ఈశ్వర్, ఎర్ర మల్లయ్య, పర్వతాలు, భూమయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి






### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జులై 15, (జనంసాక్షి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. మంగళవారం సిరిసిల్లలోని జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి విద్యార్థులకు బండి సంజయ్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గీతే, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు విద్య, వైద్య రంగాల్లో రాజకీయాలకతీతంగా సహాయం అందించేందుకు మోడీ గిఫ్ట్ పేరిట 10వ తరగతి బాలబాలికలకు ఉచిత సైకిళ్లు అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు సైకిల్ రూపంలో మొదటి ఆస్తి అందించడం సంతోషంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. నాణ్యమైన సైకిళ్లు అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు సకాలంలో తరగతులకు హాజరు కావాలన్నారు. రాబోయే సంవత్సరాల్లోనూ మోడీ గిఫ్ట్ కింద సైకిళ్లు అందిస్తామని, ఎల్కేజీ నుంచి 6వ తరగతి విద్యార్థులకు మోడీ కిట్స్ పేరిట బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర సామగ్రి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. చిన్నతనంలో గంటకు 15, 40 పైసల కిరాయితో సైకిల్ నడిపిన అనుభవాన్ని గుర్తు చేసుకొని, విద్యార్థులు సైకిళ్లను ఉపయోగించి ఉన్నత చదువులు చదవాలన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఇబ్బందులను అధిగమించి రాజ్యాంగ రచన చేసినట్లు విద్యార్థులు కూడా కృషితో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేసి గొప్ప స్థాయికి చేరారని, విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఉదయం సమయంలో చదవాలన్నారు. 2014కు ముందు విద్యకు 68,000 కోట్లు కేటాయిస్తే, మోడీ ప్రభుత్వం 1,25,000 కోట్లు ఖర్చు చేస్తోందని, ఏకలవ్య, నవోదయ, సైనిక్ స్కూళ్లు క్రమశిక్షణకు మారుపేరన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, సైకిళ్లను జాగ్రత్తగా నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, 20 రోజుల తర్వాత సర్వీసింగ్ చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ఇబ్బందులు తొలగించేందుకు సైకిళ్లు అందిస్తున్నామని, చిన్నతనంలో సర్వశిక్షా అభియాన్‌లో పడిన ఇబ్బందులు విద్యార్థులకు ఉండకూడదని, మంచి ఫలితాలతో ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఎస్ఆర్ ట్రస్ట్ తరపున 10వ తరగతి తర్వాత కెరియర్ ఆప్షన్స్ తెలుసుకునేందుకు పుస్తకాలు అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్లలో 4,000 సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని, ఈ విద్యా సంవత్సరం 10,000 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, రానున్న రోజుల్లో పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, వర్షాకాలంలో రోడ్లు జారుడుగా ఉంటాయని, విద్యార్థులు జాగ్రత్తగా సైకిళ్లు నడపాలన్నారు. అనంతరం కళాశాల మైదానం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి, కొంత దూరం సైకిల్ సవారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఇన్చార్జి డీఈఓ వినోద్ కుమార్, స్థానిక నాయకులు, విద్యార్థులు, ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల సభను విజయవంతం చేయండి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
- హాజరవుతున్న మంత్రులు సీతక్క తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు



**సుల్తానాబాద్,జూలై 15(జనంసాక్షి) :** బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో జరిగే,తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి సంబ రాల సభను విజయవంతం చేయాలని జిల్లాగ్రంథాల సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంతటి అన్నయ్య గౌడ్, మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే ఇందిరా మహిళ శక్తి సంబరాల సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు హాజరవు తారని, కాంగ్రెస్ పార్టీ,జిల్లా ప్రజా ప్రతినిధులు, మండలనాయకులు, కార్యకర్తలు మహిళ సోదరిమణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి సీతక్క



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 15 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల లో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొని చెట్లు నాటిన జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనంతో ముస్తాబుచేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. ప్రకృతి పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ సారి మరింత విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యత సాధించాలనే సంకల్పంతో ముందడుగు వేసింది. అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రజేష్ చంద్ర, జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిత, బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బోనాల పండుగలో పాల్గొన్న పోచారం దంపతులు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 15 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ఆరే కటిక సంఘం ఆధ్వర్యంలో ఆషాఢమాస బోనాల పండుగ ఉత్సవాలలో సతీ సమేతంగా పాల్గొని స్వయంగా బోనం ఎత్తుకుని ఊరేగింపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - శ్రీమతి పోచారం పుష్ప, మరియు రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొన్నారు. ఈ బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆరే కటిక సంఘం సభ్యులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలి



**సుల్తానాబాద్, జూలై 15, (జనంసాక్షి):** సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ పట్టణంలో పర్యటించి, నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్, షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్ పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి రెండు నెలల్లో ఈ భవనాలను ప్రారంభించాలని, వృద్ధులకు, పిల్లలకు అనుకూలమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. షాపింగ్ కాంప్లెక్స్ పనులను కూడా రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ లేకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద మున్సిపాలిటీకి కేటాయించిన లక్ష్యం మేరకు గుంతల తవ్వకం పూర్తి చేసి మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, ఈఈ పంచాయతీరాజ్ గిరిష్ బాబు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలి :**
పెద్దపల్లి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వినతిపత్రం అందజేస్తూ, తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. జేఏసీ నాయకులు, జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ, పేద వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, అనగారిన వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, వారికి సరైన విద్య అందాలంటే ప్రతి స్కూలుకు ఐదు బస్సులు కేటాయించి, విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్లి, బడి ముగిసిన తర్వాత ఇంటి వద్ద వదిలిపెట్టాలని డిమాండ్ చేశారు. మౌలిక వసతులు కల్పిస్తేనే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు రావడానికి సుముఖత వహిస్తారని, ప్రభుత్వం వెంటనే ఈ వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ధయాకర్ బాబు, ఆషాడం ముఖేష్, లక్ష్మణ్, కనకం గణేష్, మాతంగి రేవంత్, రాహుల్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**ముత్తారం జులై 15 (జనంసాక్షి) :**



టిబి వ్యాధితో బాధపడుతూ.. కొంత కాలంగా ఇబ్బంది పడుతున్న యువకుడు తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన బియ్యని రవీందర్(45) వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తు న్నాడు. టిబి వ్యాధిని తగ్గించేందుకు వైద్యులను సంప్రదించినా తగ్గలేదు దానితోపాటు వయసు వచ్చిన కుమారడు పని చేయకపోవడంతో. దీంతో మనస్థాపనికి గురై రవి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా,చికిత్స కోసం కరీంనగర్ లోని కీయా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించిన ట్లుగా వైద్యులు నిర్ధరించారు.ఈ ఘటనపై భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# అధికారం ఉందని ప్రజలను వేధిస్తే కర్రు కాల్చి వాతపెడతారు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జులై 15, (జనంసాక్షి):** వేములవాడలో కూల్చివేతల పనులను మంగళవారం క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మి నరసింహారావు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, అధికారం ఉందని ప్రజలను వేధిస్తే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. వేములవాడలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు పరిపాలన సాగిస్తోందని, ప్రధాన రహదారి విస్తరణలో అధికారుల వ్యవహారం దీనికి నిదర్శనమని ఆరోపించారు. రహదారి విస్తరణలో నిర్వాసితులైన వారు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి సమయం కావాలని కోరినా, ఒక్క రోజు గడువు కూడా ఇవ్వలేదన్నారు. పరిహారం ఇవ్వకుండా, కనీస సమయం ఇవ్వకుండా గత నెల 16న రహదారిలో దుకాణాలు, నివాసాలను కూల్చివేశారని, గంట సమయం కూడా ఇవ్వని అధికారులు నెల రోజులైనా శిథిలాలు తొలగించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రజల గురించి మర్చిపోయారని, రహదారి వెంట శిథిలాలు, మట్టిదిబ్బలు ప్రజలను, రాజన్న సన్నిధికి వచ్చే భక్తులను ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. నడవడానికి కూడా వీలులేకుండా కక్షసాధింపు చర్యలు సాగుతున్నాయని ఆరోపించారు. మూల వాగుపై రెండో వంతెన నిర్మాణంలో భాగంగా ఇరువైపుల భూసేకరణ చేసి, సుమారు 30 మందిని నిర్వాసితులుగా గుర్తించారని, అభివృద్ధి పనులు జరగాల్సిందే కానీ, నిర్వాసితులకు పరిహారం, సమయం ఇవ్వకుండా అర్ధ రాత్రి జెసిబిలతో కూల్చివేయడం ప్రజాస్వామ్యమా లేక రాజరిక పరిపాలనా అని ప్రశ్నించారు. నోటీసులు, పరిహారం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ప్రతిపక్షంగా నిలబడి ప్రశ్నిస్తామన్నారు. తిప్పాపూర్‌లో గజానికి 8,500 రూపాయల పరిహారం ఇస్తామని నోటీసులు ఇచ్చినా, ఇది సరిపోతుందా అని ఎమ్మెల్యేను నిలదీశారు. రహదారి, రాజన్న ఆలయ విస్తరణ పేరుతో జీవనోపాధి కోల్పోతున్న వారిపై విధ్వంసం సాగుతోందని, ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నా చేయని పనులు తాము చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే చెబుతున్నారని, కానీ మూలవాగు వంతెన నిర్మాణం నెలలు గడుస్తున్నా ముందుకు సాగడం లేదని, ఆగమేఘాలపై కూల్చివేతలు ఎందుకో వారికే తెలియాలన్నారు. ఒక రోజు గుడి మూసేస్తామని, మరో రోజు తమకు తెలియదని చెప్పే అధికారులు, రాత్రికి రాత్రి జెసిబిలతో ప్రజలపైకి వస్తుంటే ఇది ఎమ్మెల్యేకు తెలియకుండా జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రభుత్వం కోర్టుకు భారీ భవనం కడుతున్నామని నివేదిక ఇచ్చినా, ఈ విషయం నిర్వాసితులకు ఎమ్మెల్యే ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నిర్వాసితుల, బాధితుల పక్షాన ప్రతిపక్షంగా ప్రశ్నిస్తామని, కక్షసాధింపు కాకుండా ప్రజాపాలన చేయాలని చల్మెడ లక్ష్మి నరసింహారావు డిమాండ్ చేశారు.

# మనస్థాపానికి గురై విద్యార్థిని ఆత్మహత్య

**పరిగి జులై 15 (జనం సాక్షి)**

కస్తూర్బా పాఠశాల నుంచి టిసి ఇచ్చి పంపించడం, ఓ యువకుడు కలవడం రెండు విషయాలలో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న బాలిక..వికారాబాద్ జిల్లా పరిగి మండలం యాబాజి గూడ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నవీంద్ర (16) అనే బాలిక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గ్రామానికి చెందిన తిమ్మగల్ల నవీన్ కుమార్ అనే యువకుడు తమ బాలికను వేదించేవాడని... గతంలో పాలమాకుల కస్తుర్భా పాఠశాలలో చదువుతుండగా అక్కడికి కూడా వెళ్ళేవాడని బాలిక కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. యువకుడు పదే పదే బాలిక కోసం పాఠశాలకు వస్తూ ఉండడంతో ఇతర విద్యార్థులపై ప్రభావం పడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ టిసి ఇచ్చి పంపారని....అప్పటి నుండి బాలిక ఎవరితో సరిగ్గా మాట్లడటం లేదని తెలిపారు.ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పక్కన ఉన్న షెడ్లో బాలిక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలిక మృతి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

# నగర శివారు ప్రాంతాలు అంటే నిర్లక్ష్యం ఎందుకు?

### కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్ నగర్, జులై 15 (జనం సాక్షి) :** పవిత్రమైన బోనాల పండుగను పురస్కరించుకొని, కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల లో మాత్రమే ఏర్పాట్లు చేసి, నగర శివారులో ఉన్న అమ్మవారి ఆలయాలను, ఆలయ పరిసర ప్రాంతాల వద్ద పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్ కుమార్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని వారి కార్యాలయం లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "నగర శివారు ప్రాంతాలు అంటే నిర్లక్ష్యం ఎందుకు"? శివారు ప్రాంతాలలోని భక్తులకు కూడా సమగ్రంగా పండుగ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శివారు ప్రాంతాల లోని అమ్మవారి ఆలయాల వద్ద విద్యుత్, భద్రత, శుభ్రత, ఇతర మౌలిక వసతుల కల్పన చేయాలని వారు అన్నారు. అధిక సంఖ్య లో అమ్మవారి దేవాలయాల వద్దకు మహిళలు బోనాలు సమర్పించేందుకు వచ్చే మట్టి రోడ్లను ఫార్మేషన్,గుంతలు ఉన్న రోడ్ల వద్ద ప్యాచ్ వర్క్‌లు వెంటనే చెయ్యాలి, నగర శివారుల నుంచి అధికంగా టాక్సులు వసూలు చేస్తుండటంతో నగరం మొత్తం సమానంగా బోనాల పండుగ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.
గత ప్రభుత్వం వ్యవహరించిన తీరు లోనే కొత్త ప్రభుత్వం కూడా నగర శివారు ప్రాంతాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని వారు గుర్తు చేశారు. కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్ లోనే బోనాల పండుగలు ఉన్నట్టుగా వ్యవహరిస్తూ నగర శివారులో ఉన్న ప్రాంతాల ను కూడా పట్టించుకోవాలని వారు అన్నారు. భక్తుల హక్కులను, వారి సౌకర్యా లను కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

# 27 పరుగులకే వెస్టిండీస్ ఆలౌట్



## 9 పరుగులిచ్చి 6 వికెట్లు తీసిన మిచెల్ స్టార్క్

ఆస్ట్రేలియా, వెస్టిండీస్ మధ్య జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్ జమైకాలోని సబినా పార్క్ వేదికగా జూలై 12–14, 2025 రోజుల్లో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 176 రన్స్ తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 3–0 తేడాతో క్లైవసం చేసుకుని ఫ్రాంక్ వోరెల్ ట్రోఫీని స్వీప్ చేసింది. రెండవ ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ కేవలం 27 రన్స్‌కే ఆలౌటైంది, ఇది టెస్ట్ క్రికెట్ చరిత్రలో రెండవ అత్యల్ప స్కోర్‌గా నిలిచింది. 1955లో న్యూజిలాండ్ 26 రన్స్‌కు ఆలౌటైనప్పటి తర్వాత ఇది ఒక జట్టు అత్యల్ప స్కోరుగా నమోదైంది.

ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ అద్భుతమైన ప్రదర్శనను అందించాడు. తన 100వ టెస్ట్‌లో 9 రన్స్ ఇచ్చి 6 వికెట్లు తీసి, కెరీర్ బెస్ట్ ఫిగర్స్‌ను సాధించాడు. అతను 15 బంతుల్లోనే అయిదు వికెట్లు తీసి, టెస్ట్ చరిత్రలో అత్యంత వేగంగా అయిదు వికెట్ల హాట్‌రిక్ సాధించిన రికార్డును సృష్టించాడు. ఈ ప్రదర్శనలో అతను తన 400వ టెస్ట్ వికెట్‌ను కూడా పూర్తి చేసుకున్నాడు. మరో ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ రెండవ ఇన్నింగ్స్‌లో హ్యాట్రిక్ తీసి, టెస్ట్ క్రికెట్‌లో హ్యాట్రిక్ సాధించిన 10వ ఆస్ట్రేలియన్ బౌలర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియా 14.3 ఓవర్లలోనే వెస్టిండీస్‌ను ఆలౌట్ చేసింది.

ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా బలమైన ఆధిపత్యాన్ని కనబరిచింది. మొదటి టెస్ట్‌లో బార్బడోస్‌లో 159 రన్స్ తేడాతో, రెండవ టెస్ట్‌లో గ్రెనడాలో 133 రన్స్ తేడాతో విజయాలు సాధించింది. ఈ మ్యాచ్‌లో స్టార్క్ హ్యాట్రిక్ మిస్ అయినా, బోలాండ్ ఆ రికార్డును సాధించడం గమనార్హం. ఇక, జూలై 21 నుంచి మొదలయ్యే అయిదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో రెండు జట్లు మళ్లీ తలపడనున్నాయి.

# చరిత్రపుటల్లో ఒక మ్యాచ్

## లార్డ్స్‌లో టెస్ట్ క్రికెట్ రాణించింది!



చరిత్రపుటల్లో నిలిచిపోయే ఈ మ్యాచ్ లార్డ్స్ వేదికగా జరిగిన భారత్–ఇంగ్లండ్ మూడవ టెస్ట్‌లో టెస్టు క్రికెట్‌కు నిజమైన వైభవాన్ని చాటింది. పొట్టి క్రికెట్ ఆధిపత్యం చెలరేగుతున్న ఈ కాలంలో, ఐసీసీ యొక్క ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ రెడ్ బాల్ క్రికెట్‌కు కొత్త ఉత్సాహాన్ని నింపింది. టెస్టు మేస్ కోసం పోటీపడే జట్ల మధ్య హోరాహోరీ పోరు ఈ ఫార్మాట్‌ను ఆకర్షణీయంగా మార్చింది. లార్డ్స్ వంటి ప్రతిష్ఠాత్మక మైదానంలో జరిగిన ఈ మ్యాచ్, అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా భారత–ఇంగ్లండ్ మధ్య 'నువ్వానేనా' రేకెత్తించిన యుద్ధంగా మారింది. చివరిలో ఆతిథ్య జట్టు ఇంగ్లండ్ అదృష్టం ప్రభావించినప్పటికీ, ఐదో రోజు ఆట ఈ మ్యాచ్‌ను అమరం చేసింది.

ఐదో రోజు హైలెట్‌గా నిలిచిన రవీంద్ర జడేజా పోరాటం అందరి హృదయాలను కదిలించింది. వికెట్లు కుప్పకూలుతున్న ఆల్‌రౌండర్ జడేజా అలుపెరగని యోధుడిలా బ్యాట్‌ను సాగరించాడు. అతని సంఘటనాత్మక ప్రదర్శన స్టేడియంలోని వీక్షకులను, కామెంటేటర్లను, టీవీ ముందున్న వారిని అతుక్కుపోయేలా చేసింది. ఆయన ధైర్యం, సహనం కడకు కన్నీళ్లను రేకెత్తించేలా చేసింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 22 రన్స్ తేడాతో గెలిచినా, మాజీ ఆటగాళ్లు అసలు విజేత టెస్టు క్రికెట్ అని పేర్కొనడం గమనార్హం. నిజంగా, ఈ మ్యాచ్ టెస్టు క్రికెట్‌కు ఒక గౌరవ గీతం. టెస్టు క్రికెట్ ఐదు రోజుల ఆట మాత్రమే కాదుబీ ప్రతి సెషన్‌లో ఉత్కంఠను రేపుతూ అభిమానులకు అసలైన క్రికెట్ మజాను అందిస్తుంది. లార్డ్స్‌లో అదే జరిగింది. ఎడ్జ్‌బాస్టన్‌లో సంచలన విజయంతో సిరీస్‌ను సమం చేసిన భారత జట్టు, రెట్టించిన ఉత్సాహంతో లార్డ్స్‌కు చేరుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా (5–74) అద్భుత బౌలింగ్‌తో ఇంగ్లండ్‌ను 371కు పరిమితం చేసింది, ఎంతమాత్రం జో రూట్ సెంచరీ అదృష్టం తీసుకొచ్చినా. రెండవ ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ శతకంతో (127), పంత్ (74), జడేజా (72) అర్ధ శతకాలతో భారతం భారీ స్కోర్‌కు దిగజారింది. అయినా, మూడో రోజు పంత్ రనౌట్ తర్వాత టెయిలెండర్లు ఇంగ్లండ్ పేసర్ల ముందు బలహీనపడడంతో భారతం కుప్పకూలింది, స్కోర్‌ను సమం చేసి ఆడింది. ఈ మ్యాచ్ టెస్టు క్రికెట్‌కు ఒక అమర కథను అందించింది.



# సైబర్ మోసాల కట్టడికి ఎస్‌బీఐ డ్రైవ్

## తెలంగాణ వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు

**హైదరాబాద్, జూలై 15 (జనంసాక్షి) :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) వారాంతంలో తెలంగాణ అంతటా భారీ సైబర్ మోసాల అవగాహన డ్రైవ్‌ను నిర్వహించింది. ఇది భారతదేశంలోని అతిపెద్ద బ్యాంక్ చేసిన అతిపెద్ద చొరవలలో ఒకటి. పార్కులు, మెట్రో స్టేషన్లు, ఇండోర్ స్టేడియంలు, సూపర్ మార్కెట్లు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, పెన్షనర్ల సంఘాలు వంటి 40కి పైగా ప్రజా ప్రదేశాలలో ఈ ప్రచారం జరిగింది. సైబర్ మోసాల ముప్పు, వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని రక్షించడం ఈ డ్రైవ్ ప్రాముఖ్యత. వెయ్యిమందికిపైగా ఎస్‌బీఐ సిబ్బంది చురుగ్గా పాల్గొనగా.. వివిధ వర్గాల నుంచి పెద్దఎత్తున స్పందన వచ్చింది. నేటి డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌లో దాని సకాలంలో ఔచిత్యానికి విస్తృతంగా ప్రశంసలు అందుకుంది. కరపత్రాల పంపిణీ, ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కొనసాగింది. జనరల్ మేనేజర్ సతీష్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ బిపిన్ కె సింగ్, ప్రాంతీయ మేనేజర్లు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు, బ్రాంచ్ మేనేజర్లు ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించినట్టు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఎంసిసిఎస్ఆర్) జి రామకృష్ణ తెలిపారు.



# రాణించినా.. ఇంగ్లండ్

## భారత ఏ జట్టుకు షాకిచ్చిన ఫార్వర్డ్స్

భారత హాకీ 'ఏ' జట్టు యూరప్ పర్యటనలో ఆరంభంలో అద్భుతమైన గెలుపులతో ముందుకు సాగింది, కానీ మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో 2–3తో ఓటమి పాలైంది. ఇది వారి వరుసగా రెండవ ఓటమి. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత ఫార్వర్డ్ ఆటగాళ్లు మణిందర్ సింగ్ మరియు ఉత్తమ్ సింగ్ తమ చెరో గోల్‌లతో జట్టుకు ఆశలు నింపారు. అయినప్పటికీ, ఆఖరి నిమిషాల్లో ఇంగ్లండ్ ఆటగాళ్ల దూకుడు మరియు నిర్ణయాత్మక గోల్ భారత జట్టును షాక్‌కు గురి చేసింది. యువ భారత జట్టు ఈ ఓటమితో ఒక గుణాత్మక పరీక్షను ఎదుర్కొంది.

కోచ్ శివేంద్ర సింగ్ ఈ ఓటమి గురించి మాట్లాడుతూ, "యూరప్ పర్యటన ఆరంభంలో మేం మూడు అద్భుత విజయాలు సాధించాం. కానీ, ఇప్పుడు వరుసగా రెండు ఓటములు ఎదురయ్యాయి. టోర్నీ జరుగుతున్న కొద్దీ మాకు కఠినమైన ప్రత్యర్థులు ఎదురవుతారనే విషయం మాకు తెలుసు. ఇకపై ఒక్కో మ్యాచ్ గెలవడంపై దృష్టి పెడతాం," అని తెలిపారు. ఆయన మాటల ప్రకారం, జట్టు తదుపరి మూడు మ్యాచ్‌లపై దృష్టి సారిస్తోంది. గురువారం జరిగే బెల్జియం మ్యాచ్ మరియు జూలై 18న నెదర్లాండ్స్‌తో జరిగే మ్యాచ్‌లు భారత జట్టు కోసం కీలకమైనవి. ఈ బలమైన జట్లతో ఢీకొనేందుకు జట్టు సిద్ధంగా ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఓటమి జట్టును ఒక క్లిష్ట పరిస్థితిలోకి తీసుకెళ్లినప్పటికీ, ఫార్వర్డ్ ఆటగాళ్ల ప్రదర్శన ఆశాజనకంగా ఉంది. మణిందర్ మరియు ఉత్తమ్ సింగ్‌ల పోరాటం జట్టు యొక్క సంభావ్యతను చాటుతోంది. అయినా, ఆఖరి నిమిషాల్లో ప్రత్యర్థి జట్టు ఆడిన దూకుడు మరియు రక్షణలో బలహీనతలు ఈ ఓటమికి కారణమయ్యాయి. జట్టు ఈ అంశాలను సవరించుకుంటే, వచ్చే మ్యాచ్‌ల్లో విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. యూరప్ పర్యటనలో భారత హాకీ 'ఏ' జట్టు తన సత్తా చాటుకునే అవకాశం ఇప్పుడు మరింత పెరిగింది.

# క్రికెటర్ యశ్ దయాల్‌ను అరెస్టు చేయకండి

## స్టే ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు



క్రికెటర్ యశ్ దయాల్‌కు అలహాబాద్ హైకోర్టు గురువారం (జూలై 15, 2025) భారీ ఊరట లభించింది. అతని అరెస్టుపై స్టే ఇచ్చిన హైకోర్టు, తదుపరి విచారణ వరకు ఎటువంటి చర్యలు తీసుకోకూడదని స్పష్టం చేసింది. ఓ మహిళను లైంగికంగా వేధించిన ఆరోపణల మేరకు ఆర్సీబీ తరపున ఐపీఎల్‌లో ఆడుతున్న 27 ఏళ్ల యశ్ దయాల్‌పై జూలై 6న ఘజియా బాద్ జిల్లా ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 69 కింద ఈ కేసు రిజిస్టర్ అయ్యింది, ఇది మోసపూరితంగా లైంగిక వేధింపులను కవర్ చేస్తుంది. ఫిర్యాదు ప్రకారం, యశ్ దయాల్ మరియు ఆ మహిళ అయిదేళ్ల క్రితం కలిసి, పెళ్లి హామీ ఇచ్చి శృంగార బంధాల్లో ఉన్నారు. అయినప్పటికీ, దయాల్ పెళ్లి ఆలస్యం చేస్తూ వచ్చాడని, తర్వాత ఆమెకు ఆయన మరో మహిళతో సంబంధాలు ఉన్నట్లు తెలిసిందని ఆమె ఆరోపించింది. ఈ ఫిర్యాదు జూన్ 21న ముఖ్యమంత్రి ఆన్‌లైన్ గ్రీవియన్స్ పోర్టల్ ద్వారా సమర్పించబడింది. ఈ నేపథ్యంలో, దయాల్ తన అరెస్టుపై స్టే మరియు ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు.

జస్టిస్ సిద్ధార్థ వర్మ, జస్టిస్ అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించి, అతని అరెస్టుపై తాత్కాలిక ఆంక్ష విధించింది. కోర్టు, రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యక్షుడు ఒక కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని, ఫిర్యాదిదారుడు కూడా తన వాదనను సమర్పించాలని ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని దయాల్ తరపు న్యాయవాది గౌరవ్ త్రిపాఠి ధృవీకరించారు.

# బెంగళూరులో టీమిండియా వామప్ మ్యాచ్‌లు

## పాకిస్థాన్ కొలంబోలో ఆడనున్నది

మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 సన్నద్ధతలో భాగంగా భారత జట్టు రెండు వామప్ మ్యాచ్‌లు ఆడనుంది. పుష్కర కాలం తర్వాత ఉపఖండంలో జరుగనున్న ఈ మెగా టోర్నీలో పటిష్టమైన ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లతో టీమిండియా తలపడనుంది. చిన్నస్వామి స్టేడియంలో సెప్టెంబర్ 25న ఇంగ్లండ్‌ను, 27న కివీస్‌ను హర్మన్ ప్రీత్ కౌర్ సేన ఢీకొననుంది. ఈ రోజు మంగళవారం అంతర్జాతీయ క్రికెట్ మండలి వరల్డ్ కప్ వామప్ మ్యాచ్‌ల వేదికలను, తేదీలను ప్రకటించింది. ఆనవాయితీ ప్రకారం ప్రపంచ కప్ సంసిద్ధతగా భావించే ఈ మ్యాచ్‌లను బెంగళూరు, శ్రీలంకలోని కొలంబో మైదానంలో జరపాలని ఐసీసీ నిర్ణయించింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు కొలంబోలో ఆడుతాయని తెలిపింది. పన్నెండేళ్ల తర్వాత మహిళల వన్డే వరల్డ్ కప్ పోటీలకు ఉపఖండం ఆతిథ్యమిస్తోంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించే ఈ టోర్నీ సెప్టెంబర్ 30న ప్రారంభమై, నవంబర్ 12న జరిగే ఫైనల్‌తో టైటిల్ విజేత తేలనుంది. హైబ్రిడ్ మోడల్‌లో జరిగే ఈ టోర్నీని ఐదు వేదికలపై నిర్వహిస్తారు. భారత్‌లో బెంగళూరు, గువాహటి, విశాఖపట్నం, ఇండోర్ స్టేడియాల్లో, శ్రీలంకలో కొలంబోలో మ్యాచ్‌లు జరుగనున్నాయి. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగే ఈ ఈవెంట్‌లో రెండు గ్రూపుల్లో టాప్–4 జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. అగ్రస్థానంలోని జట్టు నాలుగో స్థానంలోని జట్టుతో, రెండో స్థానంలోని జట్టు మూడో స్థానంలోని జట్టుతో తలపడనుంది. బెంగళూరులోని వరల్డ్ కప్ ఆరంభ పోరులో భారత జట్టు సెప్టెంబర్ 30న శ్రీలంకతో తలపడనుంది.



వామప్ మ్యాచ్‌ల షెడ్యూల్‌లో, సెప్టెంబర్ 25న బెంగళూరులో భారత్–ఇంగ్లండ్ (బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ 1), దక్షిణాఫ్రికా–న్యూజిలాండ్ (చిన్నస్వామి స్టేడియం) మ్యాచ్‌లు జరుగనున్నాయి. కొలంబోలో శ్రీలంక–పాకిస్థాన్ (కొలంబో క్రికెట్ క్లబ్), బంగ్లాదేశ్–శ్రీలంక 'ఏ' (ప్రేమదాస స్టేడియం) మ్యాచ్‌లు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 27న బెంగళూరులో ఆస్ట్రేలియా–ఇంగ్లండ్ (బీసీసీఐ సెంటర్), భారత్–న్యూజిలాండ్ (చిన్నస్వామి), కొలంబోలో శ్రీలంక–బంగ్లాదేశ్ (కొలంబో క్రికెట్ క్లబ్) మ్యాచ్‌లు ఉన్నాయి. సెప్టెంబర్ 28న బెంగళూరులో దక్షిణాఫ్రికా–భారత్ (బీసీసీఐ సెంటర్), కొలంబోలో పాకిస్థాన్–శ్రీలంక 'ఏ' (కొలంబో క్రికెట్ క్లబ్) మ్యాచ్‌లు జరుగనున్నాయి.


### మళ్లీ టాప్-10లో లేడీ సెహ్వాగ్..

భారత ఓపెనర్ షఫాలీ వర్మ తన అద్భుతమైన ఫామ్‌తో బౌలర్లను వణికించుతూ ఐసీసీ మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో మళ్లీ టాప్–10లోకి దూసుకొచ్చింది. ఇంగ్లండ్‌తో జరిగిన పొట్టి సిరీస్‌లో పరుగుల వరద పారించిన ఈ లేడీ సెహ్వాగ్ తొమ్మిదో స్థానం సాధించింది. తొలి సిరీస్‌లోనే అద్భుతంగా రాణించిన తెలుగమ్మాయి శ్రీ చరణి టాప్ టెన్‌లో నిలిచి ఆరో స్థానం దక్కించుకుని విశేషం సృష్టించింది. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలిచిన ఈ స్పిన్ కెరటం తన ప్రదర్శనతో ఆకట్టుకుంది. భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన మూడో స్థానంలో కొనసాగుతుండగా, మిడిల్‌ఆర్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ రెండు స్థానాలు కోల్పోయి 14వ ర్యాంక్‌కు చేరుకుంది.

ఇంగ్లండ్‌పై చరిత్రాత్మక విజయంలో కీలక పాత్ర పోషించిన రాధా యాదవ్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఐదో స్థానంలో నిలిచింది. పేసర్ అరుంధతీ రెడ్డి నాలుగు స్థానాలు మెరుగుపరచుకొని 36వ స్థానాన్ని సాధించింది. అయితే, ఆల్‌రౌండర్ దీప్తి శర్మకు షాక్ తగిలింది, టాప్–2 నుండి మూడో స్థానానికి పడిపోయింది. ఈ ర్యాంకింగ్స్ మార్పులు భారత మహిళా జట్టు యొక్క సంభావ్యతను మరియు సిరీస్‌లోని మంచి ప్రదర్శనను ప్రతిబింబిస్తున్నాయి.

# టీమిండియాకు కింగ్ చార్లెస్-3 ఆతిథ్యం

టీమిండియా మెన్స్, వుమెన్స్ జట్లు ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్నాయి. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని మెన్స్ టీమ్ ఐదు టెస్టుల సిరీస్‌ను ఆడుతున్నది. హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని వుమెన్స్ టీమ్ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతున్నది. ఇంతకుముందు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇంగ్లాండ్‌ను 3–2 తేడాతో ఓడించింది. రెండుజట్లకు కింగ్ చార్లెస్ ఆతిథ్యం ఇచ్చారు. లండన్‌లోని సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌లో మంగళవారం రెండుజట్లు కింగ్ చార్లెస్–3ని కలిశాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ కింగ్ చార్లెస్‌ను కలిసి మాట్లాడడం బాగుందన్నారు. మహ్మద్ సిరాజ్ అవుట్ అయిన విధానంపై కింగ్ ఛార్లెస్ స్పందించారని చెప్పాడు. లార్డ్స్ టెస్టులో చివరి బ్యాట్స్‌మెన్ అవుట్ అయిన తీరు దురదృష్టకరమని అన్నారని కెప్టెన్ పేర్కొన్నాడు. మ్యాచ్‌లో ఫలితం ఎలాగైనా ఉండవచ్చని ఆయనతో అన్నామని.. రాబోయే రెండు మ్యాచుల్లో మాకు అదృష్టం కలిసివస్తుందని ఆశిస్తున్నాం' అని అన్నట్లుగా గిల్ పేర్కొన్నాడు. లార్డ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్ గురించి గిల్ మాట్లాడుతూ రెండు జట్లు ఆడిన విధానం బాగుందని.. చాలా ఉత్సాహాన్ని చూపించారని తెలిపాడు. తాము అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చామని చెప్పాడు. తాము అదృష్టవంతులమని.. ఎక్కడికి వెళ్లినా అభిమానుల నుంచి మంచి మద్దతు లభిస్తుందని చెప్పుకొచ్చాడు.



# శీత్లా భవాని ఉత్సవాలకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

- శీత్లా భవాని అమ్మవారి ఆలయానికి బోర్, కాంపౌండ్ వాల్ నిర్మిస్తానని హామీ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 15 (జనంసాక్షి) :** కరీంనగర్ లోని పద్మానగర్ బైపాస్ చౌరస్తా కట్టరాంపూర్ సమీపంలోని బంజారాల ఆరాధ్య దైవం శీత్లా భవానీ అమ్మవారి ఆలయానికి ప్రహార గోడ నిర్మించడంతోపాటు బోర్ వేయిస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం రోజు మధ్యాహ్నం గిరిజనుల తొలి పండుగైన శీత్లా భవానీ ఉత్సవాలకు బండి సంజయ్ హాజరయ్యారు. గిరిజనులతో కలిసి శీత్లా భవానీ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... వర్షాకాలంలో భయంకరమైన అంటు వ్యాధులు రాకుండా చూడాలని, సమాజం బాగుండాలని, పశు పక్ష్యాదులు బాగుండాలని, పంటలు బాగా పండాలని మొక్కుతూ ఏడుగురు అమ్మవార్లకు మొక్కులు చెల్లించే పండుగే శీత్లా భవానీ ఉత్సవమని తెలిపారు. ఏ స్వార్థం లేకుండా సమాజం బాగుండాలని కోరుకుంటూ శీత్లా భవానీ అమ్మవారికి మొక్కుతూ పండుగ చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. వెయ్యేళ్ల నుండి ఈ పండుగను జరుపుకుంటున్న గిరిజనులు ప్రతి ఏటా అందరూ ఒకే చోట చేరి కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు.

# రెండు ప్రాణాలు తీసిన భార్యాభర్తల పంచాయితీ

- సుల్తానాబాద్, సుగ్లాంపల్లిలో బయటపడ్డ ఫ్యాక్షనిజం
- రెండు గ్రూపులు దాడి చేసుకోవడంతో ఇద్దరు మృతి
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు.. సుగ్లాంపల్లి వద్ద ఘోరం
- సంఘటనస్థలాన్ని పరిశీలించిన డిసిపి కరుణాకర్, ఏసిపి గజ్జి కృష్ణ







**సుల్తానాబాద్, జూలై 15 (జనంసాక్షి)**

భార్య భర్తల పంచాయతీలో ఇరువర్గాల మధ్య వివాదం పెరిగి ఒకరినొకరు పరస్పరం కత్తులు, రాడ్లు, కర్రలు, హ్యాండ్ పంచ్లతో దాడులు చేసుకోవడంతో ఇద్దరు మృతిచెందిన ఘటన సుల్తానాబాద్‌లో కలకలం రేపింది. మృతుల బంధువుల వివరాల ప్రకారం.. పెద్దపల్లికి చెందిన మోటం లక్ష్మి, 20 ఏళ్ల కింద ఓదెల మండల కేంద్రానికి చెందిన మోటం మారయ్యను వివాహం చేసుకు ంది. లక్ష్మికి ఇద్దరు కుమార్తెలు రమ్య, మోటం అపర్ణలు ఉన్నారు. వీరిద్దరి భార్యాభర్తల పంచాయతీ గత 5 నెలల నుండి పెండింగ్‌లో ఉండగా.. మారయ్య భార్య లక్ష్మి కాపురానికి రాలేకపోయింది. దీంతో పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌లో మారయ్య ఫిర్యాదు చేయగా.. ఇరువర్గాల పెద్దలతో మాట్లాడుకుని తీర్మానం చేసుకుంటామని చెప్పారు. ఈ మేరకు మంగళవా రం సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి శివారు హర్యాలీ కిసాన్ బజార్‌కు ఎదురుగా ఉన్న ప్లాట్‌లలో పంచాయితీ సాగుతుండగా.. ఒక్కసారిగా వివాదం పెద్దదయ్యింది. పెద్దపల్లి శాంతినగర్‌కు చెందిన పస్తం జంపయ్య వర్గీయులు, పస్తం అమృతమ్మ, పస్తం లక్ష్మణ్, పాచర్ల పొడి నాగరాజు, పాచర్ల పొడి స్వరూప, ముందస్తు పక్కావ్యూహంతో బొలెరోలో దాచిన కత్తులు, రాడ్లు, పంచులతో మారయ్య వర్గంపై విచక్షణరహితంగా దాడి చేశారు. మోటం మల్లేష్ (27), తండ్రిమోటం సారయ్య(55)తో పాటు ఐదుగురు కొడుకులపై దాడి జరిగింది. మారయ్య వెంటవచ్చిన పెద్ద మనుషులు రేవెల్లి యాకయ్య, వీరస్వామి, యాదగిరి, సంతులకూ స్వలంగా గాయాలయ్యాయి. పస్తం జంపయ్య అనుచరులు, భూపాలపల్లి జిల్లా గణపురం గ్రామానికి చెందిన షేర్ల రవి, పస్తం సారయ్యతో పాటు సారయ్య తమ్ముడు, పెద్దపల్లికి చెందిన అల్తాఫ్, వారి తమ్ముళ్లు ఇద్దరితోపాటు పస్తం సాయమ్మ, పస్తం లక్ష్మి, పష్టం శ్రీనిధి, శేర్ల లక్ష్మి , పాచర్ల పొడి లక్ష్మి దాదాపు 50 మంది దాడిలో పాల్గొన్నారు. రాఘవపూర్‌కు చెందిన గాండ్లగణేష్ (45) పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన మోటం మల్లేష్ (27)ను సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా ఆసుపత్రిలో మృతిచెందాడు. మోటం మదనయ్యకు చాతిలో పంచ్ చాకుతో పొడవగా.. సారయ్య తలకు బలమైన గాయాలై కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మోటం మారయ్యకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. ఇరువర్గాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుబ్బారెడ్డి తెలిపారు. మాఫియాను తలపించే విధంగా దాడులు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఆస్పత్రి వద్ద బంధువుల రోదనలు మిన్నంటాయి. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో ఉన్న మోటం మల్లేష్ మృతదేహాన్ని డిసిపి కరుణాకర్, ఏసిపి గజ్జి కృష్ణ పరిశీలించారు. సీఐ సుబ్బారెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు శ్రావణ్ కుమార్, సిహెచ్ సనత్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మీనారాయణ రమేష్ తదితరులు ఉన్నారు.





# తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం కృషి

**మంథని, జూలై 15, (జనంసాక్షి):** తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జీనోమ్ వ్యాలీలో ఐఖోర్ బయోలాజిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ విస్తరణలో భాగంగా 1.75 లక్షల చదరపు అడుగుల్లో నిర్మించబోతున్న కొత్త ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ లక్ష్య సాధనలో ఐఖోర్ రూపంలో మరో అడుగు ముందుకు పడిందని, కొత్తగా 800 మందికి ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. ఇటీవలి కాలంలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం 23 శాతం వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) సాధించగా, జాతీయ సగటు కేవలం 14 శాతం మాత్రమేనని అన్నారు. తెలంగాణ జీఎస్డీపీలో లైఫ్ సైన్సెస్ రంగం వాటా 2.5 శాతం నుంచి 3 శాతం వరకు ఉందని, ఇది జాతీయ సగటు కంటే దాదాపు రెట్టింపని పేర్కొన్నారు. 'సీబీఆర్ఈ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025' నివేదిక ప్రకారం, బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, కేంబ్రిడ్జ్, టోక్యో వంటి నగరాల సరసన హైదరాబాద్ అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్‌గా చేరినట్లు తెలిపారు. భారత్ నుంచి ఈ జాబితాలో తొలిసారి చోటు దక్కించుకున్న నగరంగా హైదరాబాద్ నిలిచిందని, ఇది తెలంగాణకు గర్వకారణమని, ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. 2024లో హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ సంస్థలు 2.4 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను అద్దెకు తీసుకున్నాయని, 2023లో ఇది 1.8 మిలియన్, 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు మాత్రమేనని పేర్కొన్నారు. లైఫ్ సైన్సెస్ రంగ వృద్ధికి ఊతమిచ్చే ఎకోసిస్టమ్ నిర్మాణంలో తెలంగాణ ప్రపంచానికి దిక్సూచిగా మారిందని తెలిపారు. హైదరాబాద్–నాగ్‌పూర్, హైదరాబాద్–బెంగళూరు కారిడార్లలో ప్రత్యేకంగా ఫార్మా విలేజ్‌లను అభివృద్ధి చేయబోతున్నామని, నెక్స్ట్ జనరేషన్ బయో–మాన్యుఫ్యాక్చరింగ్, సెల్ అండ్ జీన్ థెరపీ, ఏఐ ఆధారిత రోగ నిర్ధారణ, ఔషధాల ఉత్పత్తి, అరుదైన వ్యాధులపై పరిశోధన, గ్రీన్ కెమిస్ట్రీ, బయో–కాంట్రాక్ట్ రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ (సీఆర్ఏఎంఎస్) వంటి అంశాల్లో తెలంగాణను ప్రపంచ లైఫ్ సైన్సెస్ పటంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంపై దృష్టి సారించామని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని, ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



# ఫ్యూచర్ సిటీ గేమ్ చేంజర్

### మూసి పునర్జీవనం, ఆర్ఆర్ఆర్ పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకు అందదు


### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు చిన్న సమస్య వచ్చినా స్పందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పారిశ్రామికవేత్తలు కోరినట్టు పెండిరగ్లో ఉన్న పవర్ బిల్లులను సింగిల్ ట్కైం సెటిల్మెంట్ చేసేందుకు ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు హైదరాబాద్ నగరం అత్యంత అనుకూలమైనదని ఇక్కడి వాతావరణం, పెద్ద ఎత్తున ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల ద్వారా వచ్చే నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు ఎంతమంది పెట్టుబడిదారులకైనా అక్కున చేర్చుకుంటుందని, అవకాశాలు కల్పిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. సంపద సృష్టికర్తలైన పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుంది, సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దులుగా భావించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రపంచవ్యాప్తంగా పర్యటించి రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా జరుగుతుందని, త్వరలో పరిశ్రమలకు గ్రీన్ పవర్ సరఫరా చేసే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగి పరిశ్రమలకు ఒక మార్గదర్శిగా నిలిచిందని తెలిపారు. హైదరాబాద్ ఒక వర్తక నగరంగా ఉన్న కాలం నుంచి అంతర్జాతీయ నగరంగా ఎదిగే వరకు ప్రతి దశలోనూ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ముందు నడిచిందని తెలిపారు. కొత్త ఆవిష్కరణలు, ప్రతిభ, కష్టపడే తత్వంతో కొత్త సంపద రూపొందించేందుకు హైదరాబాద్ ఒక గని లాంటిదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. చాంబర్ ఆఫ్ కామర్స్ లాంటి వేదికల ద్వారానే పరిశ్రమలు పుడతాయి, సాంకేతికత జన్మిస్తుంది, పరిష్కారాలు రూపొందుతాయి ఇవి కేవలం తెలంగాణ రాష్ట్రం కోసం కాదు ఈ దేశం ఈ ప్రపంచానికి ఉపయోగపడతాయని అన్నారు. హైదరాబాద్ వంటి ఆవిష్కరణ కేంద్రాల ద్వారా సంపదను సృష్టించి ఆ సంపదను న్యాయంగా సమానంగా సమ సమాజ నిర్మాణానికి వినియోగించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సంపద ఈ ప్రభుత్వ లక్ష్యం కాదు అది ఒక సాధన మాత్రమే, మన రాష్ట్ర ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలు నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వా లక్ష్యం అని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి నగరాల శాసన నిలబెట్టే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు, టెక్నాలజీ కారిడార్లు, స్థిరమైన అభివృద్ధి, నగర నవీకరణ వంటి రంగాల్లో భారీ పెట్టుబడులతో రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఇది కేవలం హైదరాబాద్ కి పరిమితం కాదు హైదరాబాద్ లో సృష్టించబడిన సంపద రాష్ట్రం అంతట వ్యాపించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన యువతను సిద్ధం చేసేందుకు స్కిల్ యూనివర్సిటీ, గ్రామాల వరకు డిజిటల్ సాక్షరతను తీసుకు వెళ్లేందుకు అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లు, మహిళా సాధికరత లక్ష్యంగా ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి సంపదను పంచుదాం అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కాంగ్రెస్ సీనియర్ లీడర్ మైనంపల్లి హనుమంతరావు, ఎఫ్టీసీసీఐ అధ్యక్షుడు సురేష్ కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్, వైస్ ప్రెసిడెంట్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లతో దిక్కుతోచని బిఆర్ఎస్

### స్థానిక ఎన్నికల్లో వారికి భంగపాటు తప్పదు

### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ షబ్బీర్ అలీ



**కామారెడ్డి, జూలై15 (జనంసాక్షి) :** బిసి రిజర్వేషన్లు, రైతులకు రుణమాఫీ, రైతుభరోసాతో బిఆర్ఎస్కు దిక్కుతోచడం లేదని అందుకే కావాలనే ఇతర అంశాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ మండిపడ్డారు. బిసిలపై మాట్లాడే హక్కు బిఆర్ఎస్కు లేదన్నారు. కవిత చేస్తున్న డ్రామాలు ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. ఇకపోతే ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని అన్నారు. గతంలో ప్రభుత్వ పథకాల పేరుతో 9ఏళ్లల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారీగా సంపాదించారని షబ్బీర్ ఆరోపించారు. ఉద్యోగాల భర్తీ, కరెంట్, జీతాలు తదితర విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ చేస్తోందని అన్నారు,. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. మిషన్ భగీరథ పెద్ద ఫ్రాడ్ అని తేలిందని అన్నారు. ధరణి ఒక దుర్మార్గమైన సాఫ్ట్వేర్ అని కూడా తేలిపోయిందని మండిపడ్డారు. ఏ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదన్నారు. పైపులు, ట్యాంకులు ఉన్నాయి గానీ నీళ్ళు రావడం లేదన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని స్పష్టం చేశారు. కరెంట్ కోసం బీఆర్ఎస్ చేసింది ఏంటి అని ప్రశ్నించారు. అప్పులుచేసి మింగారని అన్నారు. ఇవన్నీ రేపటి స్థానిక ఎన్నికల్లో చెప్పి ప్రజలతోనే నిలదీస్తామని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి ప్లాంట్ల పేరుతో నిధులు దిర్వినియోగం చేశారని అన్నారు. అయినా బీఆర్ఎస్ నేతలకు అవగాహన రావడం లేదని విమర్శించారు. ఉచిత విద్యుత్పై బీఆర్ఎస్ చేసింది ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్, హరీష్ పని అయిపోయిందన్నారు. ఎత్తిపోయిన బీఆర్ఎస్ గురించి ఏం మాట్లాడుతాం అంటూ వ్యాఖ్యలు చేశారు. లక్షల కోట్ల రూపాయలు దండుకోవడం తప్ప కేసీఆర్ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదు అనేది కాంగ్రెస్ పాలసీ అని అన్నారు. అందుకే ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అందరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర అస్థి. గనులన్ని సింగరేణికి ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ అండతో ప్రైవేట్ సంస్థలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. ధరణి వల్ల లక్షల మంది తమ భూములపై హక్కులు కోల్పోయారన్నారు. ధరణి వల్ల ప్రజలకు చాలా నష్టం కలిగిందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ద్వారా ప్రజల సంపద ప్రజలకు పంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజల అవసరాలే తమ అజెండా అన్నారు. గతంలో సంపద, వనరులు, స్వేచ్ఛ పాలకులకే పరిమితమయ్యాయని అన్నారు. తాము ఏం చేశామో ప్రజలకు తెలుసన్నారు. తొమ్మిది ఏండ్లలో ఏదో అద్భుతం జరిగినట్టు కేటిఆర్ భ్రమ కల్పిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువత కాంగ్రెస్కు పట్టం కట్టారని అన్నారు. ధరణితో తమ భూములు తమకు కాకుండా చేసారని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని చెప్పుకొచ్చారు. తెలంగాణలో స్వేచ్ఛనే లేకుండ పోయిందన్నారు. భయం భయంగా బతకాల్సిన పరిస్థితి తెలంగాణలో ఉండేదన్నారు. ఇచ్చిన హామీల అమలుకు సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇవే స్థానిక ఎన్నికల్లో మరోమారు బిఆర్ఎస్, బిజెపిలను దెబ్బకొట్టేలా చేస్తామని అన్నారు.

# నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

### జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్

### బనకచర్లపై ఏపీ ప్రభుత్వం పట్టు

### తెలంగాణ లేఖతో సమస్య జటిలం

**న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై15 (జనంసాక్షి) :** ఎన్డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాలసీఎంల కార్యాలయాలు, సీఎస్లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు- రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు- ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు- తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, -ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది.

ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించు కొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి-బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

# పంచాయతీ ఎన్నికలపై బీఆర్ఎస్ నజర్


### మాజీమంత్రి శ్రీనివాస్గౌడ్ సమాలోచనలు



**మహబూబ్నగర్, జూలై15 (జనంసాక్షి) :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పంచాయితీ ఎన్నికలు బిఆర్ఎస్ నేతలకు సవాల్ కానున్నాయి. ముఖ్యంగా మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ తదితరులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బిసి కేడర్లో ఉత్సాహం నింపుతున్నారు. ప్రస్తుతం 1,686 పంచాయతీలు, 800 ఎంపీటీసీ, 77 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. గతంలో వనపర్తి జిల్లాలో 255 పంచాయతీలు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 268కి చేరింది. ఏదుల నూతన మండలం ఏర్పాటు కావడంతో నాగర్కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని కొన్ని గ్రామాలను ఏదుల మండలంలో విలీనం చేశారు. అలాగే ఏదుల జడ్పీటీసీ స్థానం కూడా కొత్త మండల ఏర్పాటుతో పెరిగింది. జోగుళాంబ గద్వాల జిల్లాలో కూడా కొత్తగా ఎర్రవల్లి జడ్పీటీసీ స్థానం పెరిగింది. నారాయణపేట జిల్లాలో కొత్తపల్లి, గుండుమాల్ జడ్పీటీసీ స్థానాలు కొత్తగా అయ్యాయి. కొత్త మండలాలు, పంచాయతీలకు అనుగుణంగా ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. కొన్ని కొత్తగా మునిసిపాలిటీలుగా ఏర్పడగా.. వాటి పరిధిలోకి కొన్ని పంచాయతీలను విలీనం చేయనున్నారు. వాటికి మునిసిపాలిటీలతో పాటే ఎన్నికలు జరగనున్నాయి. ఇవన్నీ లెక్కలు వేసుకుని బిఆర్ఎస్ నేతలు కదులుతున్నారు. ఈ ఎన్నికలను సవాల్గా తీసుకుని సాగనున్నారు. ఇప్టపికే గ్రామాల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.

# సహకార సంఘాలు దృడ సంకల్పంతో పని చేయాలి

### ఎఫ్పిఓల శిక్షణ అవగాహన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**వరంగల్ ఎంజీఎం, జూలై 15(జనంసాక్షి):** సహకార సంఘాలు దృడ సంకల్పంతో పని చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎఫ్పిఓల శిక్షణ అవగాహన కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ సెక్టార్ స్కీమ్ క్రింద, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్సిడిసి) తెలంగాణ రాష్ట్రంలో 2023-24 సంవత్సరానికి గాను 311 పిఎసిఎస్లను ఎఫ్పిఓలుగా ఆమోదిస్తూ, తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్, హైదరాబాద్ను క్లస్టర్ బేస్డ్ బిజినెస్ ఆర్గనైజేషన్ సిబిబిఓగా నియమించింది.మంగళవారం జాతీయ సహకార అభివృద్ధి సంస్థ మరియు తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ హైదరాబాద్ సంయుక్తంగా రాజేంద్రనగర్లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తెలంగాణలోని 32 జిల్లాల్లోని 311 పిఎసిఎస్ లకు ఎస్ పి ఓ నిర్వహణ వ్యయ గ్రాంట్ యొక్క మొదటి విడత పంపిణీ కోసం రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, సహకార సంఘాలు దృఢ సంకల్పంతో పనిచేయాలని మరియు ఆదర్శంగా మారాలని అన్నారు. ప్రాథమిక సహకార సంఘాలు వాటి వృద్ధికి మరియు అదనపు ఆదాయాన్ని సంపాదించడానికి ఆచరణీయమైన వ్యాపార అవకాశాలను గుర్తించి వాటిని అనుసరించాలని ఆయన కోరారు. వ్యవసాయ సహకార రంగానికి సంబంధించిన సవాళ్లు మరియు సమస్యలను పరిష్కరించడానికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు. సి ఎస్ ఎస్-10000 ఎఫ్ పి ఓ పథకం కింద తెలంగాణలోని ప్రాథమిక స్థాయి సహకార సంఘాలకు మద్దతు ఇచ్చినందుకు అభినందించారు. మరియు ఎస్ పి ఓ నిర్వహణ ఖర్చు గ్రాంట్ యొక్క మొదటి విడతను అందుకున్న అన్ని ఎంపిక చేసిన సంఘాలను కూడా అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సమాజ శ్రేయస్సు కోసం పథకాలను అవలంబిస్తోందని మరియు ఇటీవల రైతులకు రుణ మాఫీ కోసం దాదాపు రూ.70000 కోట్ల రూపాయలను పంపిణీ చేసిందని ఆయన గుర్తు చేశారు. తరువాత, రాష్ట్రం నుండి ఎంపిక చేసిన పిఎసిఎస్ అధ్యక్షులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ శ్రీ మానాల మోహన్ రెడ్డిబీ తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ అధ్యక్షుడు మార్నేని రవీందర్ రావు. రాష్ట్రంలో సహకార రంగం అభివృద్ధిలో ఎన్సిడిసి మరియు టి జి సి యు ఎల్ పోషించిన పాత్రను వారు ప్రశంసించారు. అలాగే పిఎసిఎస్ వైవిధ్యభరితంగా ఉండాలని మరియు ప్రాసెసింగ్ మరియు విలువ జోడింపు సంబంధిత కార్యకలాపాలలో నిమగ్నమవ్వాలని నొక్కి చెప్పారు, ఇది వరి సేకరణ కార్యకలాపాలపై మాత్రమే వారి అతి ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. రాష్ట్రంలోని మొత్తం 9 డిసిసిబి అధ్యక్షులు ఈ కార్యక్రమంలో ప్రముఖులుగా పాల్గొన్నారు మరియు రాష్ట్రంలోని పిఎసిఎస్, సహకార రంగానికి డిసిసిబి ఎలా సహాయపడతాయో వారు వివరించారు.దేశంలోని సహకార రంగంలో పరివర్తనాత్మక మార్పులు తీసుకురావడానికి ఎన్సిడిసి, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖలు రూపొందించిన వివిధ కార్యక్రమాలు మరియు పథకాల గురించి ఎన్సిడిసి ప్రాంతీయ డైరెక్టర్ శార్దూల్ జాదవ్ వివరించారు. అంతేకాకుండా, భారతదేశంలో అత్యధికంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో సహకార చట్టం కింద ఎన్సిడిసి 342 ఎఫ్పిఓలను ప్రోత్సహిస్తోందని ఆయన హైలైట్ చేశారు. తెలంగాణ సహకార యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కెవిఎన్ అన్నపూర్ణ ఎఫ్పిఓ పథకం, ఈ పథకం కింద పిఎసిఎస్-ఎఫ్పిఓలకు విస్తరించిన ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సహకార శాఖ మద్దతు ఇచ్చింది. హైదరాబాద్లోని సిసి, ఆర్సిఎస్ శాఖ సీనియర్ అధికారులు మరియు 33 జిల్లాల డిసిఓలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో సహాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడిసి ప్రాంతీయ డైరెక్టర్ శార్దూల్ జాదవ్ హాజరై మాట్లాడారు.ఎన్సిడిసి కార్యక్రమాలను పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.

# బోనాలు, మొహర్రంలలో రెచ్చిపోయిన ఆకతాయిలు

### 478 మంది ఆకతాయిలను పట్టుకున్న షీ టీమ్స్

**హైదరాబాద్, జూలై15 (జనంసాక్షి) :** పండుగల సందడి మాటున జేబుదొంగలు ఆకతాయిలు తెగ రెచ్చిపోతుంటారు.. ఇటీవల హైదరాబాద్ లో మొహరం, బోనాల పండుగపూట ఆకతాయిలు రెచ్చిపోయారు. ఉత్సవాల సమయంలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ కొందరు పోకిరీలె షీ టీమ్స్ కి రెడ్ హ్యాండెడ్ దొరికిపోయారు. మొహరం, బోనాల పండుగ సీజన్ లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన 478 మంది ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు- తెలిపారు షీ టీమ్స్ అధికారులు. వీరిలో ఎక్కువ మంది మైనర్లు, వృద్ధులే ఉన్నట్లు అధికారులు తెలిపారు. అదుపులోకి తీసుకున్న 478 మందిలో 386 మంది మేజర్లు, 92 మంది మైనర్లు ఉన్నట్లు- తెలిపారు. వీరిలో 288 మందిని హెచ్చరించి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశామని తెలిపారు. మిగిలినవారిలో ఐదురు మందికి జరిమానా విధించి, ఒకరికి జైలు శిక్ష విధించిందని తెలిపారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు

**హైదరాబాద్, జూలై15 (జనంసాక్షి) :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు- ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు కూడా ప్రభాకర్ను అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వానికి గడువు సైతం విధించింది. అయితే తమ విచారణలో ప్రభాకర్ రావు నోరు విప్పక పోవడంతో.. సుప్రీంకోర్టుకు వెళ్లాలనే భావనలో సిట్ అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభాకర్ రావు వద్ద నుంచి మరిన్ని వివరాలు రాబట్టాలనే కోణంలో సిట్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370